పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 172 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 23-9-2026 పేజీలు 12 వెల 5/-

## భారీ వర్షాలపై సీఎం

# అప్రమత్తత..

## అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు

**- నీటి నిల్వలు తొలగించేందుకు చర్యలు**

**- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 మీడియా టుడే**
హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నగర పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హైడ్రా అధికారులు, పోలీసు కమిషనర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలను వేగవం తం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాన రహదారు లు, కీలక జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలిచిపో కుండా తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో వెంటనే సిబ్బంది, యంత్రాలను మోహరించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు. వర్షపు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ట్రాఫిక్ నిలిచిపోకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌లు ఇరవై నాలుగు గంటలు పనిచేసేలా చూడాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. అవసరమైన చోట అదనపు సిబ్బంది, యంత్రాలను వినియోగించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. వర్షాల ప్రభావంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు నిరంతరాయంగా అందేలా



చర్యలు చేపట్టాలని, వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల




ఢిల్లీ: రాజ్యసభలో ఖాళీ కానున్న 12 స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఖాళీ అయిన మరో స్థానానికి ఉపఎన్నిక నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాజ్యసభ స్థానం రుక్మిణి మల్లిక్ రాజీనామాతో 2026 జులై 16న ఖాళీ అయింది. ఈ స్థానానికీ ఇదే షెడ్యూల్ ప్రకారం ఉపఎన్నిక జరగనుంది. ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 29న విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 చివరి తేదీగా ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 9 వరకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను అక్టోబర్ 19లోపు పూర్తి చేయాలని ఈసీ నిర్ణయించింది. రాజ్యసభ ఎన్నికల్లో బ్యాలెట్‌పై ప్రాధాన్యం గుర్తులను నమోదు చేసేందుకు రిటర్నింగ్ అధికారి అందించే నిర్దిష్ట వైలెట్ రంగు స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలని ఈసీ స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో గుర్తులు వేయకూడదని పేర్కొంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పరిశీలకులను నియమించి, మొత్తం ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు తెలిపింది. నవంబర్ 25తో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి సహా పలువురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. వీరిలో ఉత్తర ప్రదేశ్ నుంచి బీజేపీ నాయకులు అరుణ్ సింగ్, గీతా షాక్య, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్, బీఎస్పీకి చెందిన రామ్జీ గౌతమ్ ఉన్నారు.

## ప్రజా పాలన అంటే ఇదేనా?

### బీఆర్ఎస్

- దాస్యం వినయ్ భాస్కర్‌కు మద్దతు
- పోలీసుల తీరుపై విమర్శలు
- ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి డిమాండ్

14



## రామమందిర విరాళాల వ్యవహారంపై దర్యాప్తు

**- నగదు లెక్కింపులో 105 అనుమానాస్పద ఘటనలు**

**- ఎనిమిది మంది పాత్రపై సిట్ విచారణ**

**- వెండి, విలువైన వస్తువుల్లో తేడాలు లేవని నివేదిక**

**అయోధ్య, సెప్టెంబర్ 22 మీడియా టుడే**
అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాల నిర్వహణ లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం కీలక విషయాలను గుర్తించింది. ఆలయంలోని నగదు లెక్కింపు గది నుంచి డబ్బును అనధికారికంగా తరలించడం లేదా దాచిపెట్టినట్లు భావిస్తున్న 105 ఘటనలను గుర్తించినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. ఈ నివేదికను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీలించింది. నగదు వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతుండగా, విలువైన వెండి వస్తువులు, ఇతర విరాళాల విషయంలో మాత్రం ఎలాంటి వ్యత్యాసాలు గుర్తించలేదని నివేదిక వెల్లడించింది. యాత్రికుల సౌకర్య కేంద్రంలోని నగదు లెక్కింపు గది, సీసీటీవీ దృశ్యాలు, డిజిటల్ ఆధారాలను సిట్ సమగ్రంగా పరిశీలించింది. ఈ పరిశీలనలో నగదు లెక్కింపు ప్రక్రియ సమయంలోనే అనధికారికంగా డబ్బు తరలింపు లేదా దాచివేత జరిగినట్లు అనుమానిస్తున్న 105 సందర్భాలు బయటపడ్డాయి. ఈ ఘటనల్లో నగదు లెక్కింపులో పాల్గొన్న కొందరు వ్యక్తుల సహకారం కూడా ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు సూచిస్తున్నాయని సిట్ తెలిపింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను గుర్తించినట్లు దర్యాప్తు బృందం



వెల్లడించింది. వారి బ్యాంకు ఖాతాల్లో జరిగిన లావాదేవీలు, వివరణ లేని నగదు జమలు, అనుమానాస్పద పెట్టుబడులు, స్థిరాస్తులు, చరాస్తుల వివరాలను అధికారులు సేకరించారు. ప్రతి నిందితుడి పాత్రను విడివిడిగా విశ్లేషిస్తూ, ఎంత మొత్తం దుర్వినియోగానికి గురై ఉండొచ్చన్న అంశాన్ని కూడా నివేదికలో పొందుపరిచినట్లు వెల్లడైంది. అక్రమంగా మళ్లించినట్లు అనుమానిస్తున్న నగదు ఎక్కడికి వెళ్లిందనే దానిపై కూడా సిట్ దృష్టి సారించింది. సంబంధిత వ్యక్తులను గుర్తించడం, వారిని విచారించడం, ఆర్థిక ఆధారాలను సేకరించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయి. బ్యాంకు రికార్డులు, విరాళాల లెక్కలు, ఎలక్ట్రానిక్ డేటా, ఇతర ఆర్థిక పత్రాలను పరస్పరం సరిపోల్చి పరిశీలిస్తున్నారు. మిగతా 14లో...

## ఓయో రూమ్‌లో మహిళ దారుణ హత్య..

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 మీడియా టుడే**
మాదాపూర్‌లోని ఓ ఓయో హోటల్ లో మహిళ తీవ్రగాయాలతో మృతిచెందడం కల కలం రేపుతోంది. ప్రియురాలిని హత్య చేసి ప్రియుడు పరారైనట్లు తెలుస్తోంది. తీవ్రగాయాలతో ఆస్పత్రికి తరలించేలోపే బాధితురాలు మృతిచెం దడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, ఓయోలో దిగిన ఇద్దరు విశాఖ వాసులుగా తెలుస్తోంది. పోలీసుల కథనం ప్రకారం.. విశాఖకు చెందిన శ్రీనివాస రవితేజ, ఓ మహిళ సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్నారు. మాదాపూర్ సిద్ధిక్ నగర్‌లోని ఓ ఓయో హోటల్‌లో ఇద్దరూ దిగారు. అయితే, ఈరోజు తెల్లవారు జామున సుమారు ఒంటి గంటకు కొండాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ మృతిపై మాదాపూర్ పోలీసులకు సమాచారం అందింది.

## కావేరి జల వివాదంపై సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**- థర్డ్ పార్టీ పిటిషన్‌కు నిరాకరణ**

**- రాష్ట్రాలకే వాదించే హక్కు ఉందన్న ధర్మాసనం**

**- కొనసాగుతున్న కర్ణాటక--తమిళనాడు న్యాయపోరాటం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 మీడియా టుడే**
కావేరి నదీ జలాల వివాదంలో మూడో పక్షాలు లేదా ప్రైవేట్ సంస్థలు జోక్యం చేసుకోలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కర్ణాటకకు అదనంగా 70 టీఎంసీల కావేరి జలాలను కేటాయించాలని కోరుతూ ఒక ప్రైవేట్ సొసైటీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. అంతర్రాష్ట్ర జల వివాదాలు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరిష్కరించాల్సిన అంశాలని, ఇలాంటి వ్యవహారాల్లో ప్రైవేట్ సంస్థలకు స్థానం లేదని న్యాయస్థానం పేర్కొంది. కావేరి జలాల పంపిణీపై తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య ఇప్పటికే న్యాయపరమైన పోరాటం కొనసాగుతోందని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఇలాంటి సమయంలో మూడో పక్షాల పిటిషన్లను స్వీకరిస్తూ పోతే వివాదాలు ఎన్నటికీ ముగియవని వ్యాఖ్యానించింది. నదీ జలాల కేటాయిం పుల విషయంలో మాట్లాడే హక్కు ఆయా రాష్ట్ర ప్రభుత్వా లకే ఉంటుందని ధర్మాసనం పునరుద్ఘాటించింది. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న కేసుల నేపథ్యంలో కొత్త వ్యాజ్యాలకు అవకాశం లేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, తమిళనాడుకు నీటి విడుదల అంశంపై కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే సుప్రీంకోర్టులో తన వాదన లను వినిపించింది. ఆగస్టు 31 నాటికి నిర్దేశించిన పరిమాణం కంటే ఎక్కువ నీటిని విడుదల చేసినట్లు కర్ణాటక తెలిపింది. కావేరి జల నిర్వహణ అథారిటీ ఆదేశాలను అమలు చేస్తూ తమిళనాడు వైపు 9,000 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొంది. మిగతా 14లో...



## యూపీఐ పేమెంట్స్‌పై కేంద్రం క్లారిటీ




**ఢిల్లీ, సెప్టెంబర్ 22:**
యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపునకు సంబంధించిన ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టతనిచ్చింది. దీనిపై ఎలాంటి అపోహలు వద్దని వెల్లడించింది. చిరు వ్యాపారులపై ఎలాంటి అదనపు భారం ఉండదన్న కేంద్రం.. రూ.2 వేల వరకు ఉన్న మర్చంట్ పేపెంట్స్‌కూ ఎండీఆర్ పూర్తిగా జీరో అని పేర్కొంది. జీఎస్టీ భారం కూడా ఉండదని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం మెజారిటీ డిజిటల్ చెల్లింపులకు వర్తించదని వెల్లడించింది.

## స్వదేశానికి తిరిగివస్తానన్న షేక్ హసీనా


- 2026 డిసెంబర్ నాటికి పునరాగమనం లక్ష్యం
- రాజకీయ పోరాటం కొనసాగిస్తానని స్పష్టీకరణ
- అవామీ లీగ్ పునర్నిర్మాణంపై దృష్టి



14

## అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 22: మీడియా టుడే**
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్.లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాసేపట్లో ఆయనను కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి హైదరాబాద్ ఎర్రగడ్డలోని లక్ష్మీభాస్కర్ నివాసంతో పాటు మరో 7 ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి, మణికొండ, పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో ఆయనకు ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. అలాగే యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట్‌లో నాలుగు ఓపెన్ ప్లాట్లతో పాటు విశాఖపట్నంలో 800 చదరపు గజాల ఓపెన్ ప్లాట్ గుర్తించామని చెప్పారు. అలాగే బ్యాంకు ఖాతాల్లో రూ.41లక్షలు, పోస్టాఫీసులో రూ.12 లక్షలు డిపాజిట్ల రూపంలో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇక ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో రూ.35 లక్షలు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.29.55 లక్షలు పెట్టుబడులు పెట్టినట్లు కనుగొన్నామని ఏసీబీ



అధికారులు వివరించారు. దీంతో పాటు 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారమని ఏసీబీ అధికారులు తెలిపారు. జాగ్వార్, ఆడీ, టాటా నెక్సాన్ సహా 3 కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా వంటి నాలుగు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు గుర్తించారమని అన్నారు. సుమారు రూ.5 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు ఉన్నాయని కూడా చెప్పారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రకారం లక్ష్మీభాస్కర్ మొత్తం ఆస్తుల విలువ రూ.6.13 కోట్లు ఉంటుందని లెక్కించామని పేర్కొన్నారు. వివాదంలో ఉన్న ఓ ఫ్లాట్ కొనుగోలుకు రూ.1.30 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు తమ సోదాల్లో గుర్తించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# వృద్ధ దంపతుల భూమిపై దౌర్జన్యం!

**30 మంది రౌడీలతో చొరబాటు యత్నం.. గ్రామంలో భయానక వాతావరణం సృష్టిస్తున్న కప్పల శ్రీనివాస్**

**వృద్ధ దంపతుల ప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన - పోలీసు రక్షణ కల్పించాలని డిమాండ్**

**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,సెప్టెంబర్ 22:** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఉట్కూర్ గ్రామంలో భూ వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది, తమ భూమిని ఆక్రమించుకునేందుకు సుమారు 30 మందితో వచ్చి కడీలు పాతే ప్రయత్నం చేశారని 68 ఏళ్ల యంపల్ల శ్రీనివాస్ రెడ్డి, 62 ఏళ్ల యంపల్ల కమలమ్మ అనే వృద్ధ దంపతులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు. ఫిర్యాదు ప్రకారం, కప్పల శ్రీనివాస్ అనే వ్యక్తి భూమి బ్రోకర్‌గా వ్యవహరిస్తూ, మరికొందరిని వెంటబెట్టుకుని తమ భూమిలోకి బలవంతంగా ప్రవేశించి కడీలు పాతేందుకు ప్రయత్నించారని వారు ఆరోపించారు. రెండు కార్లు, ఒక ఆటోలో పెద్ద సంఖ్యలో వ్యక్తులు వచ్చి భూమిలోకి ప్రవేశించడం వల్ల ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నదని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.“ఇది కేవలం భూ వివాదం కాదు.. వృద్ధ దంపతుల ప్రాణాలు, ఆస్తి రక్షణకు సంబంధించిన తీవ్రమైన సమస్య” అని వారు ఆందోళన వ్యక్తం చేశారు.తమ భూమికి సంబంధించిన హక్కులపై ఇప్పటికే నకిరేకల్ కోర్టులో ఒ.ఎ.చీ.శీ.153/2025, ఒ.ఎ.చీ.శీ.166/2025 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్టు పరిధిలో ఉన్న హక్కుల అంశాన్ని పోలీసులు నిర్ణయించాలని తాము కోరడం లేదని వృద్ధ దంపతులు స్పష్టం చేశారు. అయితే కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండగానే తమ ఆధీనంలోని భూమిలోకి గుంపుగా వచ్చి కడీలు పాతడం, బెదిరించడం, బలవంతంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేయడం మాత్రం చట్టవిరుద్ధమని వారు పేర్కొన్నారు.ఇదే భూమికి సంబంధించి ఒ.ఎ.చీ.శీ.135/2025 కూడా పెండింగ్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**“మమ్మల్ని చంపి భూమిని ఆక్రమించుకుంటారేమో” అనే భయం**

పెద్ద సంఖ్యలో వ్యక్తులను వెంటబెట్టుకుని పదేపదే భూమిలోకి వస్తే తమకు, తమ ఆస్తికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని వృద్ధ దంపతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసి ప్రాణహాని కలిగించి భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతుందేమోననే భయం తమను వెంటాడుతోందని వారు పోలీసులకు తెలిపారు.అయితే ప్రాణహాని జరుగుతుందని నిర్ధారితంగా చెప్పే పరిస్థితి లేదని, ఆ భయం తమకు కలుగుతోందనే విషయాన్ని మాత్రమే ఫిర్యాదుదారులు వెల్లడించారు.

**ఒక్క భూమి కోసం గ్రామంలో యుద్ధ వాతావరణమా?**


భూమిలోకి గుంపుగా చొరబడి కడీలు పాతే ప్రయత్నం చేయడం వల్ల గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడిందని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేశారు.కోర్టులో భూ హక్కులపై పోరాటం కొనసాగుతుండగా.. బయట గుంపులు సమీకరించి బలప్రయోగంతో భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరిగితే చట్టపరిపాలనకు అర్థమేంటి? అని వారు ప్రశ్నించారు.వృద్ధ దంపతుల ఆరోపణలపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీసి, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సీనియర్ సిటిజన్స్ చట్టం కింద రక్షణ కోరిన వృద్ధ దంపతులు**

తాము 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్ కావడంతో మైంటెనెన్స్ మరియు **welfare of Parents and Senior Citizens Act**, 2007లోని **Section** 22 ప్రకారం తమ జీవితం, ఆస్తికి రక్షణ కల్పించాలని వారు పోలీసులను కోరారు.తమ భూమిలోకి అక్రమంగా ఎవరూ ప్రవేశించకుండా ప్రత్యేక పోలీసు బీట్, పెట్రోలింగ్, ముందస్తు నిరోధక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**పోలీసుల ముందున్న కీలక ప్రశ్నలు**

(1): 20-09-2026న నిజంగా ఎంతమంది వ్యక్తులు అక్కడికి వచ్చారు?
(2): భూమిలోకి ప్రవేశించి కడీలు పాతే ప్రయత్నం జరిగిందా?


Telangana State Police Department

Reception Centre Acknowledgement

tion : Shaligouraram District : Nalgonda
dgment Number : NLG/SGRM_NLG/200926/00405
me of Submission : 20-09-2026 16:23
Name : Srinivasreddy Yapalla Service Name : Petition
Contact No : 6300145104 Sub Service : Crime Petition

Issue Authority
Name : THANGELLA DEVENDER
Rank : PC

Contact the Below Officers for any Assistance

(3): ఎవరి ప్రోద్బలంతో ఈ ఘటన జరిగింది?
(4): వృద్ధ దంపతులకు బెదిరింపులు చేశారా?
(5): భవిష్యత్తులో శాంతిభద్రతలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందా?
(6): గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై ఏ చర్యలు తీసుకున్నారు?

ఈ ప్రశ్నలపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. భూమి హక్కును కోర్టు నిర్ణయించాలి.. బలప్రయోగంతో కాదు.వృద్ధుల ఆస్తిని చట్టం రక్షించాలి.. గుంపుల బలంతో కాదు.భూ వివాదానికి పరిష్కారం న్యాయస్థానంలో ఉండాలి.. రోడ్డుపై కాదు. వృద్ధ దంపతుల ఫిర్యాదును అత్యంత సీరియస్‌గా పరిగణించి, వారి ప్రాణాలకు మరియు ఆస్తికి ఎటువంటి ముప్పు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, 20-09-2026 ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నారు

# బస్టాండ్ సెంటర్, ఖమ్మం క్రాస్ రోడ్డు సెంటర్లలో బుల్లెట్ రైలు మార్గం సాధన కోసం రెండో రోజు కొనసాగిన సంతకాల సేకరణ

**డాక్టర్లు, వ్యాపారులు, వివిధ సామాజిక సంఘాలు, కార్మికుల మద్దతు**



**కోదాడ, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):** బుల్లెట్ రైలు మరియు రైలు కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో బుల్లెట్ రైలు మార్గాన్ని కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలనే ప్రజల ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొని తమ మద్దతును తెలియజేసి సంతకాలు చేశారు. అదేవిధంగా ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ డీలర్స్, మైనారిటీ సంఘం ప్రతినిధులు, శాలివాహన సంఘం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొని బుల్లెట్ రైలు మార్గం కోదాడ మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, కోదాడ ప్రాంతం మీదుగా బుల్లెట్ రైలు మార్గం ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు విద్య, వైద్యం, వాణిజ్యం, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు మరియు ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరించి, అందరి మద్దతుతో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించి కోదాడ మీదుగా బుల్లెట్ రైలు మార్గం ఏర్పాటు చేయాలనే ప్రజల డిమాండ్‌ను బలంగా వినిపిస్తామని సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో కన్వీనర్ కనగాల నారాయణ, పాలూరి సత్యనారాయణ, అంబటికర్ర శ్రీను, దేవరశెట్టి సత్యనారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, రాయపూడి వెంకట నారాయణ, ఓరుగంటి వెంకటేశ్వర్లు, చింత బాబు మాదిగ, పసుపులేటి రామారావు, జల్లా జనార్దన్, మజాహార్, నాగేంద్ర చారి, మాలోతు సైదా నాయక్, సలిగంటి రామారావు, బి.నాగరాజు, చింతకుంట్ల సతీష్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి , సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చేతబడి పేరుతో వృద్ధ మహిళకు చిత్రహింసలు!

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అమానవీయ ఘటన**

**మూఢనమ్మకాల ముసుగులో వృద్ధ మహిళపై దారుణ వేధింపులు?**

**డిజిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాళ్ల వినోద్ బాబు ఖండించారు**

**అశ్వరావుపేట సెప్టెంబర్ 22 వినోద్ మీడియా టుడే** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం జింకలగూడెంలో చేతబడి పేరుతో వృద్ధ మహిళను చిత్రహింసలు మూఢనమ్మకాలు , ఇంకా సమాజాన్ని వెంటాడుతూనే ఉన్నాయనడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెలుగులోకి వచ్చిన ఘటన నిదర్శనంగా నిలుస్తోంది. చేతబడి చేస్తుందనే అనుమానంతో ఓ వృద్ధ మహిళను స్థానికులు చిత్రహింసలకు గురిచేసినట్లు సోషల్ మీడియాలో సమాచారం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం చేతబడి చేస్తుందనే అనుమానంతో వృద్ధ మహిళపై కొందరు గ్రామస్తులు స్థానికులు అమానవీయంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. వృద్ధురాలిని ప్రశ్నించడం పేరుతో వేధింపులకు గురిచేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన వాస్తవాలను అధికారులు విచారణ ద్వారా వెలుగులోకి తీసుకురావాల్సి ఉంది.మూఢనమ్మకాల పేరుతో మనిషిపై దాడి ఎంతవరకు సమంజసం? చేతబడి, దెయ్యాలు, మంత్రాల పేరుతో వ్యక్తులను అనుమానించడం.. ఆ అనుమానాలతో వారిపై దాడులకు పాల్పడటం సమాజంలో తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారుతోంది. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు ఇలాంటి మూఢనమ్మకాల ఆరోపణలకు గురైతే వారి భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమానం ఉంటే పోలీసులను ఆశ్రయించాల్సింది పోయి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైన పద్ధతి కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**బాధితురాలికి న్యాయం చేయాలి**

ఈ ఘటనలో వృద్ధ మహిళకు ఏం జరిగింది? ఆమెను ఎవరు వేధించారు? ఎందుకు వేధించారు? ఘటన వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.అధికారులు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధితురాలికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. మూఢనమ్మకం పేరుతో ఓ వృద్ధ మహిళను వేధించే హక్కు ఎవరికుంది అనుమానం ఉంటే చట్టాన్ని ఆశ్రయించాల్సింది పోయి చేతుల్లోకి చట్టాన్ని తీసుకోవడం ఎందుకు? ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు. మూఢనమ్మకాల పేరుతో అమాయకులను వేధించే ఘటనలు



పునరావృతం కాకుండా ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఘటనపై అధికారిక విచారణ, బాధితురాలి వాంగ్మూలం, పోలీసుల స్పందన వెలువడిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఈసీఈలో కల్లకుంట సునీలకు పీహెచ్‌డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 22 :** గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) పరిశోధక విద్యార్థిని కల్లకుంట సునీల డాక్టరేట్ కు అర్హత సాధించారు. ‘సెంట్రాలిటీ కొలతలపై దృష్టి సారించి, గ్రాఫ్ థియరీ టెక్నిక్ లను ఉపయోగించి కీలక నోడ్ గుర్తింపు ద్వారా వైర్ లెస్ సెన్సార్ నెట్ వర్కుల ఆప్టిమైజేషన్’పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఈఈసీఈ విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఎ.శ్రీనివాస్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అంతర్ విభాగ పరిశోధన, వైర్ లెస్ సెన్సార్ నెట్ వర్కుల శక్తి సామర్థ్యం, విశ్వసనీయత, స్థితిస్థాపకత, డేటా ప్రసార



సామర్థ్యాలను మెరుగుపరచడానికి గ్రాఫ్ థియరీ, గణాంకాలు, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లను ఏకీకృతం చేస్తుందని వివరించారు. ఈ పరిశోధనకు పర్యావరణ పర్యవేక్షణ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పారిశ్రామిక ఆటో మేషన్, ఆరోగ్య సంరక్షణ, విపత్తు నిర్వహణ, రక్షణ నిఘా వంటి రంగాలలో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయన్నారు. తన డాక్టరేట్ ప్రస్థానంలో, డాక్టర్ సునీల పది పరిశోధనా పత్రాలను ప్రచురించడమే గాక, ఐఐటీ హైదరాబాదు, బిట్స్ పిలానీ, హైదరాబాదు ప్రాంగణాలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులలో తన పరిశోధనను సమర్పించారు. డాక్టర్ సునీల సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం నాయకత్వంతో పాటు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె పరిశోధన, వృత్తిపరమైన ప్రయత్నాలలో నిరంతర విజయం సాధించాలని వారు ఆకాంక్షించినట్టు తెలిపారు.

# గణపయ్యలను దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 22**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య పట్టణంలో వివిధ రూపాలలో కొలువైన గణనాథులను దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా పలు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రతి సంవత్సరము మన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం నిర్వహించుకుంటూ స్వామివారి కృపకు పాత్రులమవుతున్నాము.. ఎంతో శ్రద్ధతో స్వామివారిని పూజించడం వలన మనకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తారని ఈ ఉత్సవాలలో జరిగే అన్నదాన కార్యక్రమం ఎంతోమంది పేదల కడుపు నింపుతుంది.. ప్రతిరోజు స్వామి వారి పేరుపై పేదవారి కడుపు నిండడం ఆనందంగా ఉంది. రాష్ట్రంలో ఎవరు కూడా కడుపు మార్చుకోకుండా ఉండాలంటే సరైన కాలంలో వర్షాలు పడి పంటలు చేతికి రావాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర అభివృద్ధి వైపు ప్రయాణించాలని ఆయన గణనాధుని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఆయన వెంట పిసిసి సెక్రెటరీ ముఖేష్ ఖన్నా, సుశీల్ కుమార్ సింగ్, రాజేష్ ఖన్నా, తిరుపతి, సన్నీ, సంతోష్ తదితరులు ఉన్నారు

## సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతమైన సమాజం

**వలిగొండ సెక్టార్ ICDS సూపర్వైజర్ పారిజాత**


**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 22**



గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే రక్తహీనతను నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ పారిజాత, వలిగొండ అంగన్వాడి టీచర్ బాలవిజయ అన్నారు. పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ -2 కేంద్రంలో మంగళవారం పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, మొలకెత్తిన గింజలు, గుడ్లతో ప్రత్యేక ఆహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఏయే ఆహార పదార్థాల్లో ఎలాంటి విటమిన్లు, పోషకాలు ఉంటాయో వివరించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మంచి పోషక విలువలు ఉండే సమతుల ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని, సమతుల ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి, పిల్లల ఎదుగుదల గురించి, వారి మేధో వికాసం గురించి వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక రోగాలను దూరం పెట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## కుంట్లూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం

**రంగారెడ్డి మీడియాటుడే ప్రతినిధి**



హయత్‌నగర్ మండలం కుంట్లూర్‌లోని ఇష్టకామేశ్వరి టెంపుల్ పరిసర ప్రాంతంలో విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక విగ్రహానికి ఈరోజు ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువత సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు, యువత, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు ఉత్సాహంగా నినాదాలు చేశారు. “ప్రజలందరికీ శ్రీ వినాయక స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నామని” అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## రామాలయంలోవినాయకుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన అధికారులు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 22 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి పట్టణంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాని కిమంగళవారం అధికారులు పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. నెలకొండపల్లి తాసిల్దార్ రాంప్రసాద్. నెలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య. నెలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీ లంవెంకటలక్ష్మి.గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేష్. పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్.అక్కినేనినాగేశ్వరరావు. రాజేందర్. కడియాల నరేష్. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపీకిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మీగడ గోపి నియామకం

**నేలకొండపల్లి సెప్టెంబర్ 22 మీడియా టుడే ప్రతినిధి**



ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా నూతన కమిటీ ప్రమాణ స్వీకారంమంగళవారంజరిగింది కిసాన్ మోర్చా జిల్లాఅధ్యక్షుడు నరకూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మేగడ గోపీని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి నున్నరవికుమార్ సీనియర్ జిల్లా నాయకులు మందడుపు సుబ్బారావు జిల్లా కార్య వర్గ సభ్యుడు కోటి హనుమంతరావు.తదితరులు పాల్గొన్నారు. నాయకులు నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమైన పాదాలే జీవితానికి బలమైన పునాది

**హైదరాబాద్ యశోద ఆసుపత్రి హైటెక్ సిటీ వైద్యుడు ఆదిత్య సోమయాజి**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 22** జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో యశోద ఆసుపత్రి హైటెక్ సిటీ బ్రాంచ్. వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య సోమయాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో యశోద ఆస్పత్రి అనతి కాలంలోనే చాలా పెద్ద ఆసుపత్రిగా అవతరించింది.. హైదరాబాద్ నగరంలో మొదట మలక్పేట, సోమాజిగూడ, సికింద్రాబాద్ లలో బ్రాంచులు ప్రారంభించి వైద్య సేవలను అందిస్తుంది.. అయితే గత నాలుగు సంవత్సరాల క్రితం హైటెక్ సిటీలో కూడా యశోద ఆసుపత్రి కొత్త బ్రాంచ్ ప్రారంభించింది.. ఇందులో ఎన్నో ఆధునిక సాంకేతికతతో కూడిన సదుపాయాలు ఉన్నాయి.. అత్యాధునిక ఇంప్లిమెంట్లు 3ఎ ప్రింటింగ్ సాంకేతికతతో పాటు ఇంకా ఎన్నో ఆధునితన సౌకర్యాలు ఉన్నాయి.. ఆసియాలోనే అతిపెద్ద ఆసుపత్రిగా గుర్తింపు పొందుతుంది. చాలా క్లిష్టమైన ఎన్నో కేసులను పరిష్కరించడం జరిగింది. క్రీడాకారులకు సహజంగా వచ్చే యాంకిల్ జాయింట్ మార్పిడి మరియు ఎముకలు విరిగిన పాద సమస్యలు వచ్చిన పాదాలు తరచుగా మారడం ఎముకలలోపాలకు సరైన చికిత్స ద్వారా ఆధునిక ఫిజియోథెరపీ మరియు పునరావాస చికిత్స, మడమ నొప్పి, పాదరక్షలు సరిగ్గా ధరించకపోవడం వలన వచ్చే పాదం నొప్పులు మరియు మధుమోహ రోగుల నిర్లక్ష్యం వలన వచ్చే సమస్యలు పాదాలు క్రమం తప్పకుండా పరిశీలించుకోకపోవడం వల్ల వచ్చే అనేక రకాల సమస్యలకు ఈ ఆసుపత్రిలో నివారణ సాధ్యమవుతుంది. దాదాపు 400 రోబోటిక్ సర్జరీలు ఆస్పత్రిలో జరిగాయి. చాలా క్లిష్టం అయిన కేసు లు ఎన్నో పరిష్కరించారు.. ప్రస్తుతానికైతే ఆస్పత్రిలో ఉద్యోగుల హెల్త్ ఇన్సూరెన్స్ ఉపాధ్యులకు మాత్రం వర్తిస్తుంది. త్వరలో రెవెన్యూ వారివి కూడా ఆసుపత్రి ఆమోదిస్తుంది అని తెలిపారు.. ఆయన వెంట ఆసుపత్రి బ్రాంచ్ మార్కెటింగ్ మేనేజర్ పాలకుర్తి నవీన్, ధనుంజయ్ తదితరులున్నారు

## వేదమంత్రాలతో గణపతి నిమజ్జన ఊరేగింపు

**సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా వినాయక నిమజ్జన ఊరేగింపు**

**మంథని, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**



మంథని పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ మహా గణపతి దేవాలయంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా వినాయక ఊరేగింపు కార్యక్రమం భక్తులను ఎంతో ఆకర్షించింది. వేద పఠనం, భక్తి పాటలతో కొనసాగిన ఈ కార్యక్రమం వేద పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మశ్రీ ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఊరేగింపులో వేద విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా విరసిల్లుతున్న మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథనిలో చూడముచ్చటగా నవరాత్రి ఉత్సవములు నిర్వహించడం అందరిని ఆకట్టుకుంది. గణపతి నిమర్జనం ఊరేగింపులో మహిళా భక్తులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మహావాది విజయ్ కుమార్, మహావాది శివ, ఆలయ అర్చకులు పల్లి రాము, వేద పాఠశాల విద్యార్థులు కౌండిన్య, చైతన్య, శ్రీనందన్, దేవిశ్రీ ప్రసాద్, సుమేద, శివ అభినవ శర్మ, శ్రీవత్సవ, అశ్విన్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ముఖ్యమంత్రిని కలిసి జూరాలకు నీటిని విడుదల చేయాలనీ కోరానున్న గద్వాల ఎమ్మెల్యే



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 22)**

బెంగళూరులోని సీఎం క్యాంపు కార్యాలయం నందు కర్ణాటక ముఖ్య మంత్రివర్యులు డీకే శివ కుమార్ ని కలిసి గద్వాల జిల్లాకు సంబందించిన సాగునీటి కోసం నీటిని విడుదల చేసే విదంగా కృషి చేయనున్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే లతో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి కీ తెలియజేయడం ఏమనగా దక్షిణ తెలంగాణలోని రైతాంగానికి ప్రస్తుతం అత్యవసరంగా అవసరమైన సాగునీటి సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.ప్రియదర్శిని జూరాల, భీమా, జవహర్ నెట్టెంపాడు మరియు కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా సుమారు 5.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఈ ప్రాంతాల్లో వేలాది రైతు కుటుంబాలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రస్తుతం పంటలు కీలకమైన ఎదుగుదల దశలో ఉన్నందున, సకాలంలో సాగునీరు అందకపోతే పంట దిగుబడులు మరియు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.అందువల్ల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, కృష్ణా నది నుంచి 5,000 క్యూసెక్కుల నీటిని నిరంతరంగా ఒక నెలపాటు విడుదల చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని గౌరవపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ నీటి విడుదల ద్వారా ఆయకట్టు పరిధిలోని పంటలకు అవసరమైన సాగునీరు అందడంతో పాటు రైతు కుటుంబాలకు ఎంతో భరోసా కలుగుతుందని కోరానున్నారు.

## నర్సంపేట ప్రత్యేక మహిళ కారాగారంలో భద్రతా సమీక్ష

**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ప్రత్యేక మహిళా కారాగారాన్ని మంగళవారం నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐ ఎం.శ్రీనివాస్, జైలర్ కే.స్రవంతి ఆధ్వర్యంలో అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా కారాగారంలోని భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను తనిఖీ చేసి, ఏర్పాట్లు సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.

## మహిళా సంఘాలే స్వచ్ఛతకు పట్టుగొమ్మలు

### సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 22:**



గ్రామ పరిశుభ్రతకు, స్వచ్ఛతకు మహిళా సంఘాలే పట్టుగొమ్మలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాలలో భాగంగా మంగళవారంరోజు మండల కేంద్రంలోని జడ్పీ యూపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా సంఘాలతో కలిసి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ.. ఒక గ్రామంబాగుపడాలంటే మహిళలు ముందుండాలన్నారు. మీరు ఇంటిని శుభ్రంగా ఉంచుతున్నారు, ఇప్పుడు గ్రామాన్ని కూడా శుభ్రంగా ఉంచే బాధ్యత మీదేనన్నారు.

ప్రతి ఇంటికి వెళ్లి మూడు విషయాలు చెప్పాలని సూచించారు.

1. ఇంట్లోనే చెత్తను వేరు చేయండి – తడి చెత్తను కంపోస్ట్ చేయండి, పొడి చెత్తను పంచాయతీ వాహనానికి ఇవ్వండి.
2. గుడ్డ సంచిని వాడండి – సరుకుల కోసం బయటకు వెళ్లేటప్పుడు గుడ్డ సంచి తీసుకెళ్లండి.
3. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దు – మన చుట్టూ ఉన్న పరిసరాల్లో, ఇంట్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు.

10 మంది మహిళలు కలిస్తే ఒక వార్డునే శుభ్రం చేయగలరని, మీరే మన స్వచ్ఛతా దూతలని, మీ చేతుల్లోనే స్వచ్ఛ కొడకండ్ల భవిష్యత్తు ఉందని అన్నారు. మహిళలందరి సహకారంతో "స్వచ్ఛ కొడకండ్ల – సుందర కొడకండ్ల" గా మారుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, ఐకెపి సీసీ సిద్ధమల్లయ్య, సిఏ లు కోట శోభ, గుండు ఉమా, హేమలత, కవిత, సైదులు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ భాకీ కార్డు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త మల్గొండ



నారాయణఖేడ్ మండల కేంద్రంలోని కిషన్ నాయక్ తండ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని వంద రోజులు నిర్వహిస్తామన్న హామీ అమలు కాలేనందున 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసినందుకు ఒక్కొక్కరికి బాకీ అయినందున అతి హామీని అమలు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో గణ్య నాయక్ సంతోష్ దేవుసింగ్ రాంజ్య నాయక్ శంకర్ నాయక్ మోతిరం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

## రామంతాపూర్ మధురానగర్ వర్తక సంఘం గణేశ్ మండపం వద్ద అన్నదానం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 22:**

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం రామంతపూర్ మధురానగర్ లో ప్రతి సంవత్సరం జరిపే వినాయక చవితి నవరాత్రులు గణేశ్ ఉత్సవాలు' చాలా వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు భక్తులకు, ప్రజలకు 'అన్న దానం' కార్య క్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వం చారు. ఈ అన్నదాన కార్యక్రమంకు చుట్టు ప్రక్కన ఉన్న కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు వచ్చి చాలా సంతృప్తి తో సంతోషగా భోజనం ఆరగించారు. మధురానగర్, పి.ఎస్. కాలనీ, భరత్ నగర్, రామ్ శంకర్ నగర్, గోఖలేనగర్, శ్రీని వాసపురం, గణేష్ నగర్ తదితర కాలనీల నుండి ప్రజలు,పెద్ద సంఖ్యలో వృద్ధులు, మహిళలు, షాపు యజమానులు, షాపుల్లో పని చేసే గుమస్తా కార్మికులు,రోడ్లు శుభ్రంచేసే మహిళా కార్మికులు ఈ కార్య క్రమానికి హాజరైనారు.రామంతాపూర్ వర్తక సంఘం సభ్యులు ఎస్.కె. బాషా, తారా చౌధరి, మల్యాల బాలయ్య, ఎం.శ్రీమన్నా రాయణ, ఎం.మురళి, వినయ్, సునీల్ రాథోడ్,సంగం వేణు, కల్వచర్లమధు, మురికి శంకర్,మురికి శ్రీనివాస్ కొత్తపల్లిరమేశ్, భవాని శంకర్, జల్ల శ్రీనివాస్,రాసాని బాల స్వామి,శ్రీమతి తారా చంద్ మీనాదేవి,తూటాడి చంద్రకళ, డాగులూరు స్వాతి గార్ల ఆధ్వర్యం లో అన్నదానం చక్కని క్రమశిక్షణ తో నిర్వ హించడం జరిగింది.

# అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువపత్రాలు

### దివ్యాంగుల ధ్రువీకరణకీ ప్రత్యేక వైద్య శిబిరం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 22)**

జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు, ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో మంగళవారం గద్వాలలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద మానసిక సమస్యలున్న దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక మెగా సదరం శిబిరంను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ మానసిక వైకల్యంకు సంబంధించిన కేసులను ప్రత్యేకంగా మానసిక వైద్య నిపుణులు పరీక్షించి, సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. మానసిక వైకల్యానికి సంబంధం లేని ఇతర వైద్య సమస్యలతో వచ్చిన వారిని జనరల్ మెడిసిన్ విభాగానికి రిఫర్ చేసి, సంబంధిత వైద్యులు పరీక్షించి నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. పక్షవాతం, ఇతర శారీరక అనారోగ్యాలు వంటి సమస్యలకు మానసిక వైకల్య ధ్రువీకరణ ఇవ్వడం సాధ్యం కాదని, అటువంటి వారు సంబంధిత వైద్య విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి కేసును సంబంధిత వైద్యులు పూర్తిగా పరిశీలించిన అనంతరం మాత్రమే ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు టోకెన్ నంబర్లు కేటాయించి, సీరియల్ నంబర్ ప్రకారం లోపలికి పంపించి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. శిబిరంలో అందుబాటులో ఉన్న స్లాట్లకు అనుగుణంగా లబ్ధిదారులను క్రమబద్ధీకరిస్తూ, రద్దీ లేకుండా ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశామన్నారు. శిబిరం వద్ద అనవసరమైన రద్దీ లేకుండా, మానసిక వైకల్యానికి సంబంధించిన వారు మాత్రమే సంబంధిత విభాగంలో నమోదు చేసుకునేలా సిబ్బంది అవగాహన



కల్పించాలని సూచించారు. ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న 92 మంది దివ్యాంగుల్లో 58 మంది చిన్నారులు ఉన్నారని ఈనెల 23వ తేదీన కూడా శిబిరం ఉంటుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిపిఎం అరుణ, ఏపిఎం భీమన్న, డా.హేమలత, డా.ప్రదీప్, తదితరులున్నారు.

# వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత

### గాయపడిన రోగులను పరామర్శకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌ను అడ్డుకున్న పోలీసులు





**వరంగల్, సెప్టెంబర్ 22 ( మీడియా టుడే ):**

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి వద్ద మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులు ఊడిపడి గాయపడిన రోగుల పరిస్థితిని తెలుసుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కొద్దిసేపు తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంజీఎం ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ వార్డులో ఈనెల 20న పైకప్పు, సీలింగ్ భాగాలు పెచ్చులు మీద పడడంతో పలువురు రోగులు, సిబ్బంది గాయపడిన ఘటన తీవ్ర చర్చకు దారితీసింది.ఈ నేపథ్యంలో బాధితులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

**"పోలీసులు కడుపులో తన్నారు"**

పోలీసులతో వాగ్వాదం అనంతరం వినయ్ భాస్కర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తన కడుపులో తన్నారని, చేయికి గాయమైందని ఆరోపిస్తూ ఆయన కంటతడి పెట్టుకున్నారు. తనను ఎందుకు అడ్డుకున్నారని పోలీసులను ప్రశ్నించినట్లు ఘటనకు సంబంధించిన దృశ్యాల్లో కనిపిస్తోంది. అయితే పోలీసులు ఉద్దేశపూర్వకంగా దాడి చేశారా, లేక ఆయనను అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగిందా అన్నది అధికారికంగా స్పష్టం కావాల్సి ఉంది. ఈ ఆరోపణలపై పోలీసుల వివరణ వెలువడాల్సి ఉంది.

**ఎంజీఎం ఘటనపై ఇప్పటికే విమర్శలు**

ఎంజీఎం ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటనపై ఆసుపత్రి భద్రత, పాత భవనం పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం జరిగిన ఆరోగ్యశ్రీ వార్డును ఖాళీ చేసి రోగులను ఇతర ప్రాంతాలకు తరలించినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. కొత్త ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో పాత భవనంలోని మౌలిక వసతులపై అధికారులు దృష్టి సారించినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

**ఘటనతో రాజకీయ దుమారం**

ఆసుపత్రి ఘటనపై బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అడ్డుకోవడం, అనంతరం ఆయన చేసిన ఆరోపణలు రాజకీయంగా కూడా చర్చకు దారితీశాయి. ఆసుపత్రిలో రోగుల భద్రత, ప్రభుత్వ ఆసుపత్రుల మౌలిక వసతులు, ప్రజాప్రతినిధుల పర్యటనల సమయంలో పోలీసుల వ్యవహారశైలిపై ఇప్పుడు ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# పోషకాహారంతో బంగారు భవితకు బాటలు

### అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 22 :**

పిల్లలకు సరైన పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వడంతో వారి బంగారు భవితకు బాటలు వేయవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 9వ పోషణ మాసం సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా మన అంగన్వాడీ మన బాధ్యత కింద ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు, బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని, కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ తదితర అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు నమోదు చేయడంతో వారికి అంగన్వాడి కేంద్రంలో బాలామృతంతో పాటు ఇతర పోషక ప్రాంతాలు అంది స్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపిం చడంతో పిల్లలకు పోషకా హారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు. సూపర్ వైజర్లు, సీడీపీఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. చక్కర పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు.

**లి తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి**

గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.

**ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్యం అందించాలి**




5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, సర్పంచ్ మోర లక్ష్మీరాజం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ అవసరాలే లక్ష్యంగా.. గాంధీనగర్ అభివృద్ధి ప్రణాళిక

### ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

### అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ప్రణాళికకు శ్రీకారం

**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా**

హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పథకం, వీబీజీ రాంజీ, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాల ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించి రాబోయే రెండు, మూడు సంవత్సరాలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షపాతం లోపం, భవిష్యత్‌లో నీటి కొరత వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ వంటి పనులను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అలాగే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మునగ చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం, వ్యక్తిగత లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా గొర్రెల షెడ్లు, పశువుల కొట్టాలు తదితర పనులను చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో రూపొందించిన ప్రణాళికను పరిశీలించేందుకు ప్రోగ్రామ్ మానిటరింగ్ అధికారి శైలజారెడ్డి గాంధీనగర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ముందుగానే రూపొందించిన అభివృద్ధి ప్రణాళికతో పాటు గ్రామపంచాయతీ ఎదుట ఏర్పాటు చేసిన విలేజ్ మ్యాప్‌ను పరిశీలించారు. గ్రామ అవసరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో వంటి వాతావరణ ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని నీటి సమస్య రాకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణ, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పనులు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల



అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామానికి అవసరమైన సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగత లబ్ధిదారులకు అందే ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎదుట ఏర్పాటు చేసిన విలేజ్ మ్యాప్ గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, గ్రామ సర్పంచ్ పోలు సంపత్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు మంచి స్పందన

**ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తి మేరకు అక్టోబర్ 2 వరకు గడువు పొడిగింపు - సమీక్షా సమావేశంలో నిర్ణయం**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 22:**



బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తి మేరకు పోటీలో పాల్గొనే గడువును అక్టోబర్ 2వరకు పొడిగించారు. సోమవారం ఎఫ్‌డీసీ కార్యాలయంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ముకుంద రెడ్డి, ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు, జ్యూరీ కమిటీ చైర్మన్ హరీష్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.యువతలోని సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, ఔత్సాహిక ఫిలిం మేకర్స్‌కు తమ ప్రతిభను చాటుకునేందుకు మరింత అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గడువును పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, ఎఫ్‌డీసీ ఈడి. కిషోర్ బాబు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, విమలక్క, కాసర్ల శ్యామ్, పొన్నం రవిచంద్ర, అనిల్ జీలా తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా అన్నప్రసాద వితరణ..

**గణనాథుడిని దర్శించుకున్న భక్తులకు మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**

**జగిత్యాల రూరల్ మీడియా టుడే -సెప్టెంబర్ 22**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్--ధర్మారం నాలుగు సింహాల ప్రధాన కూడలి వద్ద మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పొన్నిశెట్టి మహేష్, పరమల సుమలత మల్లేష్, ఉప సర్పంచులు దీకొండ ప్రేమ్‌నాథ్, మారిశెట్టి లక్ష్మణ్, వార్డు సభ్యులు సట్టా నరసయ్య, మోటూరి సతీష్, విగ్రహ నిర్వాహకులు సట్టా రాజశేఖర్, గర్వందుల తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి

**నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**నేలకొండపల్లి సెప్టెంబర్ 22 మీడియా టుడే ప్రతినిధి**




నేలకొండపల్లి మండలంలో బుధవారం.గురువారం.జరిగే వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగాజరగాలని నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డికోరారు. మంగళవారం నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. నేలకొండపల్లి మండలంలో అన్ని గ్రామాలలో కలిపి దాదాపు 132 విగ్రహాలు ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. ఈ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఉంటుందని. పోలీస్ వారికి కమిటీసభ్యులు.గ్రామపంచాయతీసర్పంచ్.గ్రామపంచాయతీ కార్యదర్శి. జి పి ఓ లు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. యువకులు మద్యం మత్తులోఅవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీనివాసరెడ్డి సహచరించారు.

# డిల్లిలో జరుగుతున్న వరుస సంఘటనలు మనకు ఒక తీవ్రమైన హెచ్చరిక

**పిల్లల రక్షణ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత - అనూరాధ రావు,బాలల హక్కుల సంఘం**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 22:**



దేశ రాజధాని ఢిల్లీ లో నెల వ్యవధిలో 4 ఘటనలు చోటు చేసుకున్నాయి.ఢిల్లీ – దేశ రాజధాని నగరం అని ఎంతో గొప్పగా చెప్పు కుంటాం, కాని అమ్మయిలు బయటికి వెళితే క్షేమంగా ఇంటికి చేరడం చాలా కష్టం.ఇంకా ఎన్ని నిర్భయ ఘటనలను చూడాలి మనం? సెప్టెంబర్ 10వ తేదీన డిల్లి స్వరూప్ నగర్ లో 16 సంవత్సరాల అమ్మాయి టెంపోలో స్నేహితున్ని కలవడానికి వెళితే, అతను తన స్నేహితులను పిలిచి మద్యం సేవించి, ఆ అమ్మాయిని గ్యాంగ్ రేప్ చేసారు.వాళ్లలో ముగ్గురు మైనర్లే. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తాను అని చెప్పగానే కత్తితో పొడిచి చంపి,నిర్మానుష్య ప్రదేశంలో మూటకట్టి పడేశారు. 13వ తేదీన పోలీసులకు ఈ శవం దొరికింది.సిసి టీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు.సౌత్ ఢిల్లి సిడిఆర్ చౌక్ దగ్గర ఫుట్ పాతపై నిద్రిస్తున్న 10 సంవత్సరాల పాపను క్యాబ్ డ్రైవర్ అపహరించి, రేప్ చేసి, రాళ్లతో కొట్టి చంపి పారిపోయాడు. షాబాద్ డైరీ అపార్టమెంట్ దగ్గర 5 సంవత్సరాల పాపను 34 సంవత్సరాల వ్యక్తి బిస్కెట్లు ఇస్తానని ఇంట్లోకి పిలిచి రేప్ చేసిన ఘటన జరిగింది.అగస్టు చివరి వారంలో నోయిడా నుండి ఢీల్లీ కాశ్మీరీ గేట్ ప్రాంతానికి వెళుతున్న స్లీపర్ బస్సులో 16 సంవత్సరాల మైనర్ "బాలికపై గ్యాంగ్ రేప్ జరిగింది. అబ్బాయిలను కూడా వదలడం లేదు, 12 సంవత్సరాల బాలుడిపై ధారుణంగా నలుగురు వ్యక్తులు రేప్ చేసి,కొట్టి ప్రాణాపాయ స్థితిలో వదిలేశారు.అన్ని కేసుల్లో కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.నేరం రుజువైతే,రాజూరా చట్ట ప్రకారం శిక్ష పడుతుంది. ఇక్కడ ముగ్గురు మైనర్లకు జువెనైల్ చట్ట ప్రకారం 3 సంవత్సరాల శిక్ష పడుతుంది అని అంటున్నారు.వారిని **Correction home** లో పెడతారు.మనం పిల్లల భద్రత గురించి చూస్తే రక్షణ కల్పించడంలో మన వ్యవస్థ విఫలం అయింది అని చెప్ప వచ్చు.నేరం జరిగాక చర్యలు తీసుకోవడం కాదు, ముందస్తు భద్రత చర్యలు ఎంటి? ఈ ఘోరాలు కదులుత్తున్న బస్సులో, టెంపోల్ జరిగాయి. వాహనాలకు ఏదైన ఆలారం లాంటివి అమర్చడం వల్ల, దగ్గర పోలీస్స్టేషన్కు, పోలీసుల పెట్రోలింగ్ వాహనాలకు సమచారం అందే విధంగా పరికరాలను అమర్చాలి. తల్లిదండ్రులు తప్పని సరి అలర్టుగా ఉండాలి. పిల్లలను ఒంటరిగా పంపిచాల్సి వస్తే తెలియని ప్రైవేట్ బస్సులు, వాహనాలు అవాయిడ్ చేయలి. ప్రభుత్వ రవాణా బస్సులు,మెట్రో ట్రైన్ లేదా రిజిస్టర్డ్ క్యాబ్ మాత్రమే ఉపయోగించాలి.మీరు ప్రయాణించే లోకేషన్ కుటుంబ సభ్యులకు షేర్ చేయాలి. అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి, తెలియని వ్యక్తులు లిఫ్ట్ ఇస్తాం రమ్మని పిలిస్తే వద్దు అని చెప్పాలి. తినడానికి ఎదైనా ఇస్తే వద్దు అని చెప్పాలి. స్మార్ట్ ఫోన్లో బయటికి వెళ్లిన తర్వాత ,,,,,, వఎవతీస్త్రవఅఎ ఆన్ చేసుకోవాలి, ఏదైన సమస్య వస్తే బటన్ ఒత్తితే ఆ సమాచారం తల్లిదండ్రుల ఫోన్ కు / పోలీసుస్టేషన్ కు అందుతుంది. కావల్సిన సహాయం అందుతుంది.అత్యవసర నంబర్స్ కు కాల్ చేయాలి 112/100/1091 /1098 బాధితులకు న్యాయం జరగాలి, వారికి కావలస్సిన కౌన్సిలింగ్, వైద్యం అందాలి, ఆ కుటుంబాలకు అండగా ప్రభుత్వం ఉండాలి. పిల్లల రక్షణ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత, కుటుంబం, పాఠశాలలు, పోలీసులు, ప్రభుత్వం అందరి బాధ్యత.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు**

**చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి, కమిషనర్ హన్మంత రెడ్డి**

**సూర్యాపేట, సెప్టెంబర్ 22 (మీడియాటుడే):**



వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత, కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి తెలిపారు. నేడు (బుధవారం) జరగనున్న నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.నిమజ్జనం కోసం చెరువు కట్టపై మూడు భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం లైటింగ్, భారీ కేడింగ్‌తో పాటు అనౌన్స్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేలా ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను గ్రావెల్, డస్ట్‌తో పూడ్చి రహదారులను సరిచేస్తున్నట్లు చెప్పారు.భక్తుల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో తాగునీటి ఏర్పాట్లు చేస్తున్నామని, నిమజ్జన వాహనాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను ఇప్పటికే తొలగించినట్లు తెలిపారు. భక్తులు పూజా సామగ్రిని చెరువులో వేయకుండా చెరువు కట్టపై మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన సిబ్బందికి అందజేయాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం నిర్వహణ కోసం మున్సిపాలిటీ నుంచి మొత్తం 332 మంది సిబ్బందిని నియమించినట్లు చైర్‌పర్సన్, కమిషనర్ తెలిపారు. ప్రజలు మున్సిపాలిటీకి సహకరిస్తూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు.ఏర్పాట్లను మున్సిపల్ ఈఈ ఎం. కిరణ్, డీఈ ప్రణయ్‌రెడ్డి, ఏఈ తిరుమలయ్య, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు ఎం.డి. గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, సయ్యద్ సమ్మి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## ఈదుల నాగులపల్లిలో రూ.25 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**3 లక్షల రూపాయల విరాళం..**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 23 :**



పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఉదయం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈదుల నాగులపల్లిలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుంచి రూ.3 లక్షలు అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులను మరింతగా అభివృద్ధి చేస్తామని, అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన బాల్యం

**అంజనపల్లి, పలుగు తండాలో ఘనంగా 9వ పోషణ మాసం వేడుకలు**



**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)**
**త్రిపురారం సెప్టెంబర్22**

పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోపిశెట్టి మల్లీశ్వరి అన్నారు. త్రిపురారం మండలం అంజన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంజనపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రంలో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ చిరుధాన్యాల్లో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, వాటిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని లబ్ధిదారులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గ్రామ ఉప సర్పంచ్ బుర్రి ఎల్లయ్య మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగడానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కందుల శ్రీనివాస్, బూర శ్రీనివాస్, మడుపు బిక్షపమ్మ, కందుల పున్నమ్మతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**పలుగు తండాలోనూ పోషణపై అవగాహన**

పలుగు తండా గ్రామపంచాయతీ పరిధిలో కూడా 9వ పోషణ మాసం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పానుగొత్తు సునీత రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరూ పోషకాహార లోపంతో బాధపడకూడదని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాంగోత్ కపూర్, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, వసంత, మంజుల, లక్ష్మి, సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా మతవిద్వేషాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పెట్టె పోస్టులపై పోలీస్ నిఘా

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు చేస్తే అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు**


**సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే, సెప్టెంబర్ 22 :**



సోషల్ మీడియా వేదికగా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టడం,అసత్య ప్రచారాలు షేర్ చేయడం, ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ,అవసరమైతే హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ మొదలైన వాటిలో మతవిద్వేషాలు, ఇతరుల మనోభావాలకు సంబంధించి అసత్య ప్రచారాలు చేయడం, పోస్ట్ లు చేయడం,ఫార్వార్డ్ చేయడం చేయవద్దని, ఒకవేళ ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి ఫార్వార్డ్ చేసిన పోస్ట్ చేసిన అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది,శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని డిఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు

## రుద్రారం గణేష్ దేవాలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పూజలు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 22 :**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, అత్యంత మహిమాన్వితమైన, ప్రసిద్ధ రుద్రారం లోని గణేష్ గడ్డ శ్రీ వినాయక స్వామి వారి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించాను. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో వేద ఆశీర్వాదాలు అందించారు. విఘ్నేశ్వరుని కృప ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాను. సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులతో కూడిన సంపూర్ణ జీవితాన్ని గడపాలని ఆ లంబోదరుడిని వేడుకున్నాను. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ రాజేశ్వర్ రావు దేశ్‌పాండే, బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీ రాజశేఖర్ రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నాలుగు నెలలుగా ఉపాధ్యాయులు లేరు..

## పదో తరగతి విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకం!

**ప్రొజెక్టర్‌పై రికార్డెడ్ వీడియోలతోనే పాఠాలు.. అర్థం కావడం లేదంటున్న విద్యార్థులు**

**72 మంది పదో తరగతి బాలికల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన**

**"అయ్యా కలెక్టర్ సారూ.. మా చదువులు ఆగిపోతున్నాయి.జర చూడండి"**



**పాల్వంచ సెప్టెంబర్ 22 వినోద్ మీడియా టుడే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఇంద్రానగర్‌లోని బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల చదువులు ఆందోళనకరంగా మారాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు, బయాలజీ, సోషల్ సబ్జెక్టులకు గత నాలుగు నెలలుగా రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వారు చెబుతున్నారు.ఉపాధ్యాయులు లేని సబ్జెక్టులకు ప్రొజెక్టర్ ద్వారా రికార్డెడ్ వీడియోలను ప్రదర్శిస్తున్నారని, అయితే తరగతి గదిలో ఉపాధ్యాయుడు ప్రత్యక్షంగా బోధించినట్లుగా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకపోవడంతో పాఠాలు పూర్తిగా అర్థం కావడం లేదని విద్యార్థులు తమ తల్లిదండ్రుల వద్ద వాపోతున్నారని పేరెంట్స్ పేర్కొంటున్నారు.

**నాలుగు నెలలు గడిచినా పరిష్కారం ఎక్కడ?**

పాఠశాల యాజమాన్యానికి పలుమార్లు సమస్యను వివరించినప్పటికీ తమ పిల్లల చదువుల విషయంలో స్పష్టమైన పరిష్కారం కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదిక పంపించామని, అక్కడి నుంచే ఉపాధ్యాయుల నియామకం జరగాల్సి ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప రాణి తల్లిదండ్రులకు తెలిపినట్లు వారు చెబుతున్నారు. అయితే "నివేదిక పంపించామని చెప్పడం మాత్రమే సరిపోతుందా? నాలుగు నెలలుగా ఉపాధ్యాయులు లేకుండా చదువుతున్న పిల్లల నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారు?" అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**పదో తరగతి పిల్లల పరిస్థితి ఏంటి? తల్లిదండ్రుల ఆవేదన**

పాల్వంచ గురుకుల పాఠశాలలో సుమారు 72 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం కీలక దశకు చేరుకున్న సమయంలో మూడు ప్రధాన సబ్జెక్టులకు రెగ్యులర్ టీచర్లు లేకపోవడం తమ పిల్లల పరీక్షా ఫలితాలపై ప్రభావం చూపుతుందేమోనని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పదో తరగతి అనేది పిల్లల భవిష్యత్తుకు కీలకమైన సంవత్సరం. నాలుగు నెలల పాటు సబ్జెక్టు బోధన సక్రమంగా లేకపోతే పరీక్షల్లో పిల్లలు ఎలా రాణిస్తారు? మా పిల్లలు పాస్ అవుతారా లేదా అనే భయం మాకు ప్రతి రోజూ వెంటాడుతోంది" అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


**ఇప్పుడు మరో స్కూల్‌కు పంపాలన్నా సాధ్యమా?**

ప్రస్తుతం ఇతర పాఠశాలల్లో అడ్మిషన్లు దొరకడం కష్టమని, ఒకవేళ అడ్మిషన్ లభించినా భారీ ఫీజులు చెల్లించాల్సి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇతర పాఠశాలల్లో కూడా ఇప్పటికే సిలబస్‌లో గణనీయమైన భాగం పూర్తయి ఉండటంతో ఇప్పుడు పిల్లలను మార్చడం వల్ల మరో కొత్త సమస్య తలెత్తుతుందని వారు ఆందోళన చెందుతున్నారు.ఒకవైపు ఇక్కడ టీచర్లు లేరు.మరోవైపు పిల్లలను వేరే స్కూల్లో చేర్పిద్దామంటే ఆలస్యమైపోయింది. అడ్మిషన్ దొరికినా వేల రూపాయల ఫీజులు భరించాలి. చివరికి నష్టపోయేది మా పిల్లలే" అని తల్లిదండ్రులు అంటున్నారు.

**కలెక్టర్ సారు ఇది 72 మంది పిల్లల భవిష్యత్తు**

గురుకుల పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వసతులు కల్పిస్తుండగా, కీలకమైన సబ్జెక్టులకు నెలల తరబడి ఉపాధ్యాయులు లేకపోతే ఆ లక్ష్యం ఎలా నెరవేరుతుందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. రికార్డెడ్ వీడియో చూపించడం ఒక ప్రత్యామ్నాయం కావచ్చు కానీ ఉపాధ్యాయుడి స్థానాన్ని పూర్తిగా భర్తీ చేయగలదా? పిల్లలకు అర్థం కాని ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారు? పదో తరగతి పరీక్షలకు ఎవరు బాధ్యత తీసుకుంటారు?"అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

గురుకులంలో 'రికార్డెడ్' కష్టాలు




**అయ్యా కలెక్టర్ సారూ**

**మా చదువులు ఆగమవుతున్నాయి.. జర చూడండి"**

తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్, సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తెలుగు, బయాలజీ, సోషల్ సబ్జెక్టులకు అర్హత కలిగిన రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే ఇప్పటివరకు ఉపాధ్యాయులు లేకుండా నష్టపోయిన పాఠ్యాంశాలను విద్యార్థులకు పూర్తి చేయడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం, సబ్జెక్టు వారీగా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించడం, పదో తరగతి పరీక్షలకు ప్రత్యేక బోధనా ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. సమస్యను ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి పంపించడం కాదు తరగతి గదిలో టీచర్‌ను ఏర్పాటు చేయడమే పరిష్కారం. మా పిల్లల భవిష్యత్తుతో ప్రయోగాలు చేయవద్దు. అధికారులు వెంటనే స్పందించాలి" అని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ స్పందించి ఈ 72 మంది పదో తరగతి విద్యార్థుల చదువులకు భరోసా కల్పిస్తుందా? లేక మరో కొన్ని నెలలు కూడా "రిపోర్టు పంపించాం నియామకం జరుగుతుంది" అనే సమాధానంతోనే గడిచిపోతాయా? అన్నది తల్లిదండ్రుల ప్రధాన ప్రశ్నగా మారింది.

# ఆలయ నిర్మాణానికి టీటీడీ సహాయానికి చైర్మన్ సానుకూలత



నారాయణఖేడ్‌లో భవ్యమైన వెంకటేశ్వర ఆలయ నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించాలని ఆలయ వ్యవస్థాపకులు, లలితా వైభవం ట్రస్టు అధ్యక్షులు మలమంచి మోహన్ జోషి, సోమవారం సుప్రీం కోర్టు న్యాయవాది ఉదయసాగర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ జైపాల్‌రెడ్డిల ద్వారా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కలిశారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో వెంకటేశ్వర ఆలయం లేనందున వైభవంగా ఆలయ నిర్మాణం చేయడం కోసం పనులు ప్రారంభించామని, అందువల్ల టీటీడీ ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించాలని, ఇందుకోసం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి గార్లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.దీంతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గారు సానుకూలంగా స్పందించి మోహన్ జోషీకి అందించిన వినతిపత్రాన్ని పరిశీలించి పరిగణించాలని టీటీడీ జై ఈ ఓ గారికి పంపారు.నారాయణఖేడ్ పరిసర ప్రాంత భక్తులు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించి సహకరించాలని కోరారు. జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ జోగినాథం మరియు , నారాయణఖేడ్ ఆలయ కమిటీ బాధ్యులు తదితరులు ఉన్నారు.

# కేవలం సైకిల్ కాదు.. ఇదే నా జీవనాధారం నర్సింగ్‌రావు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22 (మీడియా టుడే ప్రతినిధి)**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని దినబంధు కాలనీలో నివాసం ఉంటున్న నర్సింగ్‌రావు ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ, ప్రతిరోజూ సైకిల్‌పై విధులకు వెళ్తూ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. అయితే వారం రోజుల క్రితం ఆయనకు ఎంతో అవసరమైన సైకిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఈ విషయాన్ని తన మిత్రుడి సూచన మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి నర్సింగ్‌రావు తీసుకెళ్లారు. ఆయన పరిస్థితిని అర్థం చేసుకున్న రాజేశ్వరరావు వెంటనే స్పందించి, నర్సింగ్‌రావు జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా కొత్త సైకిల్‌ను సమకూర్చి అందించారు. కొత్త సైకిల్ అందుకున్న నర్సింగ్‌రావు ఆనందం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపేందుకు తన కొత్త సైకిల్‌తో రాజేశ్వరరావు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా "సార్.. ఇది కేవలం సైకిల్ కాదు.. ఇదే నా జీవనాధారం" అంటూ భావోద్వేగానికి గురయ్యారు.తనకు కొత్త సైకిల్ అందించినందుకు గుర్తుగా, మొదటగా రాజేశ్వరరావే సైకిల్ నడిపి ప్రారంభించాలని నర్సింగ్‌రావు కోరారు. ఆయన కోరిక మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా సైకిల్ తొక్కి ప్రారంభించారు."ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం" అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22 (మీడియా టుడే ప్రతినిధి)**



కూకట్‌పల్లిలోని 9 యార్డ్స్ పట్టుచీరలు జీవ నది షోరూం ఆధ్వర్యంలో గోలి బాలాజీ లక్ష్మణ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాలనీ వాసులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో సుమారు 2,500 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానిస్తే సహించం..

**- ఫేస్‌బుక్‌లో కించపరిచేలా పోస్టులు పెట్టిన వ్యక్తిపై**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన అంబేద్కర్ సంఘం నాయకులు**

**నిర్మల్ సెప్టెంబర్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై సామాజిక మాధ్యమాల్లో కించపరిచేలా పోస్టులు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ లశెట్టి నర్సయ్య అనే వ్యక్తి తన ఫేస్ బుక్ ఖాతాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను అవమానించే విధంగా పోస్టులు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అంబేద్కర్‌ను కించపరిచేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల్లో మహనీయులను కించపరిచేలా పోస్టులు చేసే వారిపై పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిఘా పెంచాలని, ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోళ్ల వెంకటస్వామి, ఎలమల రాజేశ్వర్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంతం గణేష్, ఈ. పురుషోత్తం, మసీదు రమేష్, జిల లింగయ్య, ధ్యాన్‌గాపూర్ ఉపసర్పంచ్ హరీష్, ముత్తన్న టింబర్‌నీ ఉపసర్పంచ్, మదస్తు భూమేష్, కోట రాములు, ఏ. భూమయ్య, నితీష్, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**చిలుకూరు, సెప్టెంబర్ 22 మీడియా టుడే**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారత దేశంలో ఉన్నటువంటి ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతి సామాన్యుడు సన్న బియ్యం తినాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాల ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ నలమాల పద్మావతి రెడ్డి తీసుకున్నటువంటి ప్రతిష్టాత్మకమైనటువంటి నిర్ణయమే సన్న బియ్యం పథకం ఈ పథకంలో భాగంగా గత ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా రానటువంటి రేషన్ కార్డులను ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్క సామాన్యుడికి రేషన్ కార్డు ఇప్పించి రేషన్ కార్డులలో పేరు లేని వాళ్ళని పొందుపరిచి నూతనంగా జన్మించినటువంటి పిల్లల జాబితాను కూడా కొత్త రేషన్ కార్డుల లో పొందుపరిచి స్మార్ట్ కార్డు రూపంలో రేషన్ కార్డు ని ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ లేనివాడు సైతం సన్న బియ్యం తినడానికి కారణం అయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో రామపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, రేషన్ షాప్ల డీలర్లు తిప్పిరి శెట్టి దశరథ, వేమూరి కృష్ణయ్య రామాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, షేక్ హస్నా,తీపిరిశెట్టి కృష్ణ,మీసాల.లింగయ్య, కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల వెంకటేష్, రామాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ రహీం, కాంగ్రెస్ నాయకులు తాడేపల్లి లింగయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ షరీఫ్,నాగరాజు, జానకయ్య, లలిత,భాగ్యమ్మ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఎంఈఓ మురళీమోహన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు శీలం రామ్మోహన్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వం పాఠశాల సమావేశంలో అవార్డు గ్రహీతలైన రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జంగా గురునాథరెడ్డి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు చల్ల రంగారెడ్డి, రాజేశ్వరీ లను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషిని, సేవలను గుర్తించి అవార్డు ఇవ్వటం అర్హించదగ్గ విషయమని కొనియాడారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దతంలో మరింత అంకితభావంతో ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనుమోలు కోటేశ్వరరావు, నంద్రు వెంకటేశ్వరరావు, మారపాక బాబురావు, వెల్లంకి నాగరాజు, కంచర్ల శ్రీనివాసరావు, సహచర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# డైమండ్ ఫ్రెండ్స్ వినాయక పూజలో బొమ్మిడి వినోద్ రెడ్డి

**- షెడ్డు నిర్మాణానికి సహకరించిన వినోద్ రెడ్డికి ఘన సత్కారం**

**- భక్తిశ్రద్ధలతో శ్రీ వినాయక నవరాత్రుల వేడుకలు**



**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 22:**

ఉప్పల్ ఓల్డ్ ఇందిరానగర్‌లో శ్రీ వినాయక నవరాత్రుల సందర్భంగా డైమండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వినాయక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి బొమ్మిడి వినోద్ రెడ్డి హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక మండపం షెడ్డు నిర్మాణానికి సహకరించిన బొమ్మిడి వినోద్ రెడ్డిని కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైమండ్ ఫ్రెండ్స్ కమిటీకి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. భవిష్యత్‌లోనూ కమిటీ నిర్వహించే కార్యక్రమాలకు అండగా ఉంటానని తెలిపారు. వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఇతర నాయకులు మస్కా ధనరాజ్, చిలుగూరి శ్రీకాంత్, మస్కా జగన్, గుడ్డిసా రాజు, సంపత్, మహేందర్ రెడ్డి, గోపాల్, రాహుల్ రెడ్డి, బట్టు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా సెప్టెంబర్22(మీడియా టుడే)**




పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో జిల్లా లో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపద పై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ, డిఐఈఓలకు సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 25 వ తేదీన వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం గొల్లల గుడి వద్ద హెరిటేజ్ వాక్ ను పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని పేర్కొన్నారు. హెరిటేజ్ వాక్ లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. 26వ తేదీన ఉదయం 8 గంటలకు తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఇంచార్జీ జిల్లా పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మ నాయక్ డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్నదానం.. మహాదానం.. బోడుప్పల్‌లో సేవా మహోత్సవం

**- రామోలా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ**

**- వసునూరి సన్నీ, బొమ్మ కళ్యాణ్ కుమార్ తదితరుల హాజరు**

**మీడియా టుడే, బోడుప్పల్, సెప్టెంబర్ 22:**



చత్రపతి శివాజీ మహారాజ్ టీమ్ ఆధ్వర్యంలో టీఎన్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు రామోలా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, స్థానికులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ కార్యదర్శి వసునూరి సన్నీ, బోడుప్పల్ 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొమ్మ కళ్యాణ్ కుమార్ హాజరయ్యారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుంది

**పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ : ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**నడిగూడెం, సెప్టెంబర్ 22 మీడియా టుడే:**



తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చేందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్ నందు తహ సిల్దార్ మంగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్డు లేని నిరుపేదలందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు.రేషన్ కార్డులు పంపిణీ నిరంతరం కొనసాగే విధంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.అన్ని సౌకర్యాలు ఉండే విధంగా స్మార్ట్ కార్డుగా రేషన్ కార్డు ను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.ప్రతి కార్డుదారుడికి స్మార్ట్ కార్డు అందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,ఆర్డీవో సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, సర్పంచులు గోసుల రాజేష్,కంభంపాటి సరిత చైతన్య,వేల్పుల సోమయ్య, దాట్ల నాగేశ్వరరావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ,చక్రాల ఉమా పిచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొక్క బిక్షపతి,ఉప సర్పంచ్ లు ఎలుగూరి నాగరాజు,నలమాద వీరబాబు,రెవెన్యూ, పంచాయతీ అధికారులు,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు..

# ఏటూరు నాగారంలో గణపతి నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

**మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు చర్యలు - ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద ప్రత్యేక సన్నాహాలు**



**ఏటూరు నాగారం, ములుగు జిల్లా:**

గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గణనాథుల నిమజ్జన కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేపట్టారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శ్రీలత లక్ష్మణ్ బాబు గారి ఆదేశాల మేరకు, నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేసుకుని, నిమజ్జన ఘట్టానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఏటూరు నాగారం సమీపంలోని ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద నిమజ్జనం కోసం ప్రత్యేకంగా స్థలాన్ని సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.నిమజ్జనానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. బ్రిడ్జి వద్ద లైటింగ్, బారికేడ్లు, సహాయక సిబ్బంది, పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ... భక్తులు భయభ్రాంతులకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో గణపతి నిమజ్జనం చేసుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. భక్తులందరూ సహకరించి నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1.70 లక్షల ఆర్థిక సాయం

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22 (మీడియా టుడే ప్రతినిధి):**



మంగళవారం కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఫీ) ఎల్‌ఓసీ ద్వారా ఫతేనగర్ డివిజన్‌కు చెందిన. దివ్యశ్రీ భర్త శ్రీనివాస్ కు రూ. 1,70,000 విలువైన చెక్కును అందజేశారు. అనారోగ్య చికిత్సకు సంబంధించిన ఖర్చుల కోసం మంజూరైన ఈ ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గా నగర్‌లో సందడిగా.. సర్వేశ్ జన్మదిన వేడుకలు

**- వినాయకుడి సన్నిధిలో ఘనంగా కేక్ కట్**

**నవరాత్రుల్లో సర్వేశ్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం**

**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 22:**



నాచారం డివిజన్ దుర్గా నగర్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. కలగా సర్వేశ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ప్రతిరోజూ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కలగా సర్వేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అన్నదానం నిర్వహించారు. అభిమానులు, యువకులు వినాయకుడి సన్నిధిలో కేక్ కట్ చేయించి సర్వేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తులు, స్థానికులకు అన్నప్రసాదం వితరణ చేశారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సర్వేశ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి. నారాయణరెడ్డి, నాజర్, భరణి, సునిల్, చిన్న, మోహన్, నరసింహ, మంచినీళ్ల చిరంజీవి, ఈశ్వర్, సుంకరి శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 22 :**




కరీంనగర్‌లో భారీ స్థాయిలో జరిగిన పెట్టుబడి మోసం కేసును కరీంనగర్ పోలీసులు ఛేదించారు. పెట్టుబడి పథకాల ద్వారా ప్రజలను ఆకర్షించి కోట్లాది రూపాయలు సేకరించి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు హేమంత్ కుమార్ రాయ్తో పాటు రాజేష్ కుమార్, బ్రిజేష్ కుమార్ మిశ్రాలను పోలీసులు అరెస్ట్ చేశారు. 2020లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో స్థాపించిన ఈ సంస్థ ద్వారా వివిధ పెట్టుబడి పథకాలను ప్రవేశపెట్టి తక్కువ కాలంలో పెట్టుబడులకు రెండింతలు, మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికినట్లు విచారణలో వెల్లడైంది. నెట్‌వర్క్ చైన్ విధానంలో కొత్త పెట్టుబడిదారుల నుంచి సేకరించిన మొత్తాలతో పాత పెట్టుబడిదారులకు చెల్లింపులు చేస్తూ మరింత మందిని పెట్టుబడులకు ఆకర్షించినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ జిల్లా సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో ఏజెంట్లను నియమించి పెద్ద మొత్తంలో పెట్టుబడులు సేకరించారు. కొంతకాలం చెల్లింపులు చేసిన అనంతరం మే 2024 నుంచి చెల్లింపులు నిలిపివేసి పెట్టుబడిదారులను మోసం చేసినట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారంపై బాధితుడు గుగులోత్ శివరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, సీపీ ఆదేశాల మేరకు కేసును సిసి పిఎస్ కరీంనగర్‌కు బదిలీ చేశారు. కరీంనగర్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఉత్తరప్రదేశ్‌కు వెళ్లి, 18-09-2026 రాత్రి లక్నోలోని నిందితుల నివాసంలో హేమంత్ కుమార్ రాయ్, రాజేష్ కుమార్, బ్రిజేష్ కుమార్ మిశ్రాలను అదుపులోకి తీసుకుంది. నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను లక్నోలోని గౌరవనీయ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి, ట్రాన్సిట్ వారెంట్‌పై కరీంనగర్‌కు తరలించారు. కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన సిసి ఎస్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ప్రకాశ్ గౌడ్, ఎస్సై డి. మహిపాల్ రెడ్డి మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు.

## ముత్యాలమ్మ నగర్‌లో ఘనంగా అన్నదానం

**- భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**


**మణుగూరు, సెప్టెంబర్ 22(మీడియా టుడే):**



మణుగూరు పట్టణంలోని ముత్యాలమ్మ నగర్‌లో శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు- సత్యదేవి దంపతులు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం దాతలు డాక్టర్ కొమరం లక్ష్మణరావు, సత్యదేవి దంపతులతో పాటు సీఐ నాగబాబు భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయకుడిని దర్శించుకున్న అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తి, సేవాభావంతో అన్నదానం నిర్వహించిన నిర్వాహకులను భక్తులు అభినందించారు. కార్యక్రమంలోఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం విషయంలో రాజీ పడొద్దు

### కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, సెప్టెంబర్ 22 :**

విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం విషయంలో రాజీ పడొద్దని మెనూ ప్రకారం భోజనం, నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ రేకుర్తి లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్-1సీవోయూ, ఎస్‌ఓయూ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు కలియ తిరుగుతూ సౌకర్యాలు పరిశీలించారు. ల్యాబ్, లైబ్రరీ, సిక్ రూమ్, హాస్టల్, భోజనశాల పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది వివరాలు, సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నీట్, ఐఐటీ కి సన్నద్ధమయ్యే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు ఏవైనా సమస్యలున్నాయా ? మెటీరియల్ ఇస్తున్నారా, హాస్టల్ ఎలా ఉంది ..తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ మైంటైన్ చేస్తూ వివరాలు సరిగా నమోదు చేయాలని ప్రిన్సిపాల్ మౌనిక సోనీని ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరిసరాలను శుభ్రం చేయించాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం హాస్టల్ భవనానికి వెళ్లి పరిశీలించారు. సమస్యలు తెలుసుకున్నారు. అక్కడ నీరు నిలుస్తుండడంతో డ్రెయిన్ లైన్ సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గురుకులానికి సొంత భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్ఓ, ఇంచార్జి జిల్లా మైనారిటీ ఆఫీసర్ స్వామి, జిల్లా ఉర్దూ ఉర్దూ అధికారి మహమ్మద్ అఖిల్ అహ్మద్, ప్రిన్సిపల్ మౌనిక సోనీ తదితరులు ఉన్నారు.

### ఆదివాసీ సంఘాలకి తప్పుడు సమాచారం ఇస్తూ రెవిన్యూ డివిజన్ అడ్డుకుంటూ

## బడుగు బలహీన వర్గాల 59వేలమంది రైతులను మోసం చేస్తున్నా మంత్రి



సెప్టెంబర్ 22మంగళవారం రోజున బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత ఏటూరునాగారం మండలకేంద్రం లో పత్రిక ప్రకటన చేసినారు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు అవుతే మైదాన ప్రాంత నాయకురాలు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కి మనుగడ ఉండదాని గమనించిన నాటి ఎమ్మెల్యే నేటి తెలంగాణ మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి ఆదివాసీ సంఘాల కు తప్పుడు సమాచారం ఇస్తూ రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకొని 59000వేల మంది రైతులను మోసం చేస్తూనే 1లక్ష 25ఎకరాల భూ సమస్య పరిష్కారం కాకుండా అడ్డుకొని బీడు భూమిగా మర్చిందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగాఏజెన్సీప్రాంతం లోని దళిత బహుజన మైనార్టీ వర్గాల విద్యార్థులను చదువులకు దూరం చెయ్యడం కోసం ఏటూరునాగారం లో ఉన్నా గురుకుల పాఠశాల మంగపేట కు తరలిచినట్టు చేసి ఈ ప్రాంత దళిత బహుజన వర్గాల సంఘాలను నమ్మించి మంత్రి స్వంత మండలం మల్లంపల్లి కీ తరలించుకొని వెళ్లిందని అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం గిరిజన బాలికల గురుకుల పాఠశాల లో సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే ఏమాత్రం పట్టించు కోకుండా ఆదివాసీ బాలికలు విద్యావంతులు కాకుండా అడ్డుకోవడం కోసం మహిళ మంత్రి కనీసం సౌకర్యాలు కల్పించకుండా రాక్షస నందం పొందుతున్నాదని అన్నారు అదేవిదంగా బడుగు బలహీన వర్గాల మధ్య ఆదివాసీ ప్రజలను ఓట్ల కోసం చీలిక చేస్తూ రాక్షస నందంపొందుతున్నా పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఆలోచన విధానాన్ని ఏటూరునాగారం మంగపేట తాడ్వాయి కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండలంలోని కాంగ్రెస్ నాయకులు తో పాటు కాంగ్రెస్ కు తోక పార్టీ లుగా చెలామణి అవుతున్నా సిపిఎం సిపిఐ ఎం ఐ ఎం పార్టీ లు ఖండించాలని అన్నారు అదేవిదంగా ములుగు జిల్లా బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మి నరసింహ రావు నాటి ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కి గూఢచారి గా పని చేస్తూ నివ్వు కొట్టినట్టు చెయ్యండి నేను ఏడ్చినట్టు చేస్తూనే గూడా చారిగా పని చేస్తూ ఏటూరునాగారం ప్రాంతం ను కాంగ్రెస్ బి ఆర్ ఎస్పార్టీ లు ఎడారిగా చేస్తున్నాయని అన్నారు ఇప్పటికైనా ఏటూరునాగారం మంగపేట తడ్వాయి కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం లో ఉన్నా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం ఎందుకు మంత్రి ని నిలదీయ్యడం లేదో ప్రజలు ప్రజా స్వామిక వాదులు ఆలోచించాలని అన్నారు అదేవిదంగా ఏజెన్సీ ప్రాంతం లో 1లక్ష 95వేల ఎకరాల భూమి ఉంటే సాగునిరు త్రాగునిరు లేక పోవడం వలన 1.లక్ష 25వేల ఎకరాల భూమి బీడు పోతున్నా పట్టించు కోకుండా దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి నీళ్లు మైదాన ప్రాంతాల రైతులకు తీసుకెళ్తూ ఏజెన్సీ ప్రాంత రైతులను వలస కూలీలుగా మారుస్తున్నా మంత్రి ని బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు నిలదీయ్యడం లేదో ఏజెన్సీ ప్రాంతం లోని రైతులు మేధావులు ఒక్కసారి అలోచించి అర్థం చేసుకోండి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ లను భూస్థాపితం చేస్తేనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందాని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా కోటి 6 లక్షలకుపైగా స్మార్ట్ రేషన్ కార్డుల జారీ

**కోదాడ నియోజకవర్గంలో 98,959 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**
రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తోందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా మంగళవారం కోదాడ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. చిలుకూరు, కోదాడ, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతె మండల కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మంచి నాణ్యత కలిగిన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భారీ స్థాయిలో స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసిందన్నారు. కోదాడ నియోజకవర్గంలో మొత్తం 98,959 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

**మండలాల వారీగా పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల వివరాలు ఇలా ఉన్నాయి:**
- అనంతగిరి మండలం: 11,292 కార్డులు - చిలుకూరు మండలం: 13,727 కార్డులు - కోదాడ మండలం: 33,296 కార్డులు - మోతె మండలం: 15,621 కార్డులు - మునగాల మండలం: 14,805 కార్డులు - నడిగూడెం మండలం: 10,221 కార్డులు కోదాడ నియోజకవర్గంలోని మొత్తం 2,80,792 యూనిట్లకు మూడు నెలల కాలానికి 5,386.866 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ సూర్యనారాయణ , ఎమ్మార్వో కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ , వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శరబశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## దుందుభి వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులు**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 22):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని దుందుభి నది నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమీప గ్రామాల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామ సమీపంలో అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను పోలీసులు పట్టుకున్నారు అయితే టిప్పర్ల డ్రైవర్లు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం మేరకు పోలీసులు దాసర్లపల్లి గ్రామ సమీపంలో తనిఖీలు చేపట్టగా దుందుభి నది నుంచి ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లు పట్టుబడ్డాయి పోలీసులు వాహనాలను అదుపులోకి తీసుకొని వివరాలు సేకరిస్తున్నారు. టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉండటంతో వారి ఆచూకీ కోసం పోలీసులు వెతుకుతున్నారు. కొంతకాలంగా రాత్రి వేళల్లో ఇసుక అక్రమంగా తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని ఆరోపణలు సర్వత్ర వినవస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అడ్డు అదుపు లేకుండా తోడేస్తున్నారని స్థానిక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నది పరివాహ ప్రాంతానికి నష్టం వాటిల్లడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలుస్తోంది. వారు పేర్కొన్నారు తాజాగా మూడు టిప్పర్లు పట్టు పడడంతో అక్రమ ఇసుక రవాణా వెనుక ఎవరున్నారు? వాహనాలకు ఇసుక తరలింపును అనుమతులు ఉన్నాయా? నది నుంచి ఎక్కడికి ఇసుకను తరలిస్తున్నారు? అనే అంశాలపై పోలీసులు సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పట్టుబడ్డ టిప్పర్లను పరిశీలిస్తున్న పోలీసులు. వాటి పత్రాలు ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతులు వాహనాల యజమానుల వివరాలను సేకరిస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా కొందరు స్థానిక నాయకులు అండతో దుందుభిన్నది నుంచి అక్రమ ఇసుకర తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నరు యజమానులు, సోమవారం అర్ధరాత్రి నాగర్కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం, గోపాలపేట ఎండబెట్ల ప్రాంతాలకు సంబంధించిన వారుగా ప్రాథమిక సమాచారం అందింది.? అలాగే పరారీలో ఉన్న డ్రైవర్లను పట్టుకుని పూర్తి వివరాలు వెలుగులోకి తీసుకురావడానికి ఉప్పునుంతల పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అంతరిక్ష పరిశోధనలో యువత ముందుకు రావాలి

**ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి**




**చిలుకూరు,సెప్టెంబర్ 22 మీడియా టుడే**
అంతరిక్ష పరిశోధనలో నేటి యువత ముందుకు రావాలని, భారతదేశంలో యువశక్తి మెండుగా ఉందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి, బాలకిష్టారెడ్డి అన్నారు. మంగళవారం చిలుకూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాలలో శక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పేస్ ఆన్ వీల్స్ ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కల్పించేందుకు స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంతరిక్ష ప్రయోగాలలో ప్రపంచంలోనే మన భారతదేశంకు మంచిగుర్తింపు ఉన్నదని, అన్నారు. భారతదేశంకు అత్యధిక యువతి యువకులే ఉన్నారని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఉన్నత విద్యామండలి ప్రవేశపెడుతున్న నూతన కోర్సులు దేశవిదేశాలతో పోలిస్తే అందుకు దీటుగా ఉన్నాయని అన్నారు. రానున్న విద్యాసంవత్సరం నుండి స్పేస్ టెక్నాలజీ లాంటి ప్రవేశ కోర్సులు అందుబాటులో వస్తామని తెలిపారు. టెక్నిలజీను విద్యార్థులు మంచికి ఉపయోగించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. భారతదేశం భవిష్యత్ మొత్తం స్పేస్ టెక్నిలజీ అని ప్రస్తుతం న్యూ అండ్ ఎమర్జింగ్ టెక్నిలజీ అందుబాటులో ఉన్నదని దానిని ఉపయోగించుకోవాలని కోరారు. స్పేస్ చట్టం తీసుకొని రావాల్సిన అవసరం ఉన్నదని ఇందకు తాము చాలా కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. ఎన్‌ఆర్‌ఎస్‌సి డిపార్ట్మెంట్ ముఖ్య సలహాదారు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభ్యున్నతకు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడంపై శక్తి యూత్ సభ్యులను అబినందించారు. అనంతరం ఇస్రో అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు వారు సమాధానాలు చెప్పారు. అనంతరం స్పేస్ ఆన్ వీల్స్ బస్సులో , రాకెట్లు, ఇస్రో ప్రదర్శనలు, గ్రహాలు, చంద్రయాన్ వంటి నమూనాలను ప్రదర్శనను విద్యార్థులు భారీగా తిలకించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, చిలుకూరు సొసైటీ చైర్మన్ అలసకాని జనార్ధన్, శక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు తలారి శ్రీనివాస్రావు, ఎంఈవో ఎన్ శివకుమారి, స్కూల్ కమిటీ చైర్మన్ రంజాన్ బి శక్తి యూత్ సభ్యులు టి. రాము, తలారి పుల్లారా వు, రాజు, పట్టా నాగరాజు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పంట మద్దతుధర కొరకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**తేదీ 13.08.2026 వరకు భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు అవకాశం.**

**ప్రభుత్వ పథకాలు, సేవలకు ఈ 11 అంకెల యూనిక్ ఫార్మర్ ఐడీ ప్రామాణికం**

**పల్లెర్లలో ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తున్న ఏఈఓ ఎం అశోక్ కుమార్**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం మంగళవారం రోజు పల్లెర్ల రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇకపై రైతు పండించిన పంటకు మార్కెట్ లో మద్దతు ధర కొరకు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. తేదీ 13.08.2026 వరకు భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు, ఈ నెల 30వ తేదీలోగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు పూర్తయిన రైతులకు 11 అంకెల యూనిక్ ఫార్మర్ ఐడీ నెంబర్ కేటాయించబడుతుందని తెలిపారు,ఈ ఫార్మర్ ఐడీ ద్వారా రైతు, భూమి వివరాలను డిజిటల్‌గా అనుసంధానం చేయడం వల్ల మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువుల పంపిణీ, పీఎం-కిసాన్, రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ, పంట బీమా, పంట నష్ట పరిహారం తదితర ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సేవల్లో రైతు వివరాల ధ్రువీకరణకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైతుల వివరాలు ఒకే డిజిటల్ వ్యవస్థలో నమోదు కావడం ద్వారా వ్యవసాయ శాఖ సేవలను మరింత సులభంగా, సమర్థవంతంగా అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఇంకా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోని రైతులు ఆలస్యం చేయకుండా సమీపంలోని మీ-సేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్ లేదా రైతువేదికను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నమోదు సమయంలో రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తదితర వివరాలను వెంట తీసుకెళ్లాలని కోరారు. గతంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు ఫార్మర్ ఐడిని ఆధార్ నంబర్ ద్వారా **https://tlfr.agristack.gov.in/farmer-registry-tl/#/checkEnrolmentStatus??** వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.

## ఇటీవల మృతి చెందిన బీటి కమ్మరి సుభాష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు ఆత్మకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మన గ్రామానికి పని కోసం వచ్చి, ఇక్కడే మెయిన్ రోడ్డుపై బీటి కమ్మరి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న షోలంకి సుభాష్ (46)ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉండి, కనీసం అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వాట్సాప్ గ్రూప్‌లో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దయార్ద్ర హృదయులు ఎవరైనా తమకు తోచిన సహాయం చేయాలని విజ్ఞప్తి చేయగా స్పందించిన దాతలు రూ.20,000/- ఆర్థిక సహాయం అందించారు.ఆ మొత్తాన్ని మంగళవారం రోజు సుభాష్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా స్పందించి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల యాదగిరి, ఎస్సీ సెల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టు రాజు, 13వ వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి, బూత్ ఏజెంట్లు ఎండీ మజీద్, తవిటి రాజు, గట్టు శేఖర్, కదిరే దశరథ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరిన గుండాల మండల కేంద్రంలోని అతిథి గృహం

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని గుండాల మండల కేంద్రంలో గల అతిథి గృహము మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉప్పునూతుల పురుషోత్తం రెడ్డి హయాంలో నిర్మించారు.దీనికి ప్రహరీ గోడ లేదు.గత 12 సంవత్సరాలుగా దీని ఆలనా పాలనా చూసే వాచ్ మెన్ లేదు.దీంట్లో ఫర్నీచర్ దుమ్ము, ధూళితో నిండిపోయింది.ఫ్లోరింగ్ ధ్వంసం అయింది.నీటి వసతి లేదు.నిరుపయోగంగా మారింది.దీన్ని పట్టించుకునే నాథుడే లేడు.ప్రభుత్వానికి అనేకసార్లు నాయకులు వినతులు చేసారు. పాత్రికేయులు వార్తలు రాసి అలసిపోయారు.ఇది ఇప్పుడు శిథిలావస్థకు చేరింది.పాలకులు వెంటనే స్పందించాలి.ఈ సమస్యకు పరిష్కారం చూపాలి అంటున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సహకారం అందిస్తున్న చేనేత సంఘం సభ్యులు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవన ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణ పనులు శర వేగంతో నడుస్తున్నాయి . పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు . ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ చేనేత సంఘ సభ్యుల సహకారంతో పద్మశాలి జాతిపిత , మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు . తన జీవితాన్నే సమాజం కోసం అంకితం చేసిన గొప్ప నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని వారిని నిత్యం స్మరించుకోవడం మా అదృష్టమని అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , చేనేత సహకార సంఘం కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సహకార సంఘం డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## దరఖాస్తులు కోరబడుతున్నవి..

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని కె. జి.బి.వి.పాఠశాల ఆత్మకూరు(ఎం)నందు ఖాళీగా ఉన్న(నాన్ టీచింగ్)వంట సహాయకురాలు పోస్ట్ (అసిస్టెంట్ కూక్ ఫీమెల్)-01 కు తాత్కాలిక పద్ధతిన నియమించుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.అర్హతలు:7వ తరగతి ఉత్తీర్ణత,వయసు:18 సం.నుండి 45 వరకు, వేతనం:9,750/-దరఖాస్తు చివరి తేదీ:28.09.2026. సాయంత్రం 5:00 గం. ల వరకు కావున అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను కేజీబీవీ పాఠశాల ఆత్మకూరు(ఎం)నందు యస్.ఓ.కు అందజేయగలరని మండల విద్యాధికారి పి.వెంకట రామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## రెడ్డి సంఘం సమావేశం

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు 22 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్లో రెడ్డి సంక్షేమ సంఘం మండల సమావేశం బొబ్బల ఇంద్రారెడ్డి అధ్యక్షతన మంగళవారం రోజు సమావేశం జరిగినది.ఈ సమావేశములో అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్ ఖాళీలు 7437 రిక్రూట్మెంట్ చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి డిసెంబర్ 26 రోజున కానిస్టేబుల్ పరీక్షలు నవంబర్ 29న ఎస్సై పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రభుత్వం కటాఫ్ మార్కులను కూడా ప్రకటించింది ఎస్సీ ఎస్టీలకు 40 మార్కులు బీసీలకు 50 మార్కులు ఓసీలకు 60 మార్కులను ప్రకటించిన ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు కూడా 60 మార్కులు కేటాయించడం అన్యాయమని ఈడబ్ల్యుఎస్ వర్గాలకు కూడా బీసీలతో సమానంగా 50 మార్కులు కటాఫ్ గా పెట్టాలని రెడ్డి సంఘం మండల శాఖ డిమాండ్ చేస్తుంది.పోలీస్ నియామకాల ప్రిలిమినరి పరీక్షల్లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు సంబంధించిన కటాఫ్ మార్కులను తగ్గించి నియామక ప్రక్రియలో న్యాయం జరిగేటట్లు చూడాలని రెడ్డి సంఘం డిమాండ్ చేస్తుంది అని అన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**



ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం మరియు గ్రామ పంచాయతీలో గత కొంత కాలం నుండి అస్తవ్యవస్థమైన డ్రైనేజీలు. మురుగునీరు బయటికి వెళ్లకుండా నిండి ఇంటి ముందు సీసీ రోడ్లపై ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం ఇవ్వగానే స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ అంబోజు శేఖర్,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,పైల్ల ప్రశాంత్,బబ్బురి శివలింగం,బత్తిని నాగయ్య, కాలనీవాసులు,తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో ఘనంగా 11 వ ఆయుర్వేదిక దినోత్సవం

### అవగాహనలో పాల్గొన్న విద్యార్థినీలు, వృద్ధులు, మహిళలు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో ఘనంగా 11వ ఆయుర్వేదిక దినోత్సవం నిర్వహించారు.ఈ ఆయుర్వేదిక వేడుక ల్లో విద్యార్థినీలు వృద్ధులు, మహిళలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిని ఉద్దేశించి వైద్య అధికారి శైలజ రెడ్డి మాట్లాడారు . దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న మహిళల లకు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శైలజ ఫార్మసిస్ట్ నాగ లక్ష్మి, లత, తదితరులు పాల్గొన్నారు.

# అయిలన్నను విమర్శించే స్థాయి మీకు లేదు

### ప్రజల తీర్పును గౌరవించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి: మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపై విమర్శలు చేసే నైతిక స్థాయి కల్లూరి రామచంద్రారెడ్డికి లేదని మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష ఆదరణ పొంది సుమారు 50 వేల ఓట్లతో విజయం సాధించిన బీర్ల అయిలయ్యను విమర్శించడం అంటే ఆకాశంపై ఉమ్మి వేసినట్టేనని వ్యాఖ్యానించారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు బ్రహ్మరథం పడుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆదరణ పొందుతున్న నాయకుడిపై తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా రాజకీయంగా ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు.గతంలో జడ్పీటీసీగా పోటీ చేసి ఓటమి చెందిన విషయాన్ని గుర్తు పెట్టుకుని, ప్రస్తుతం తన రాజకీయ స్థానం ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని పిక్క శ్రీనివాస్ సూచించారు. ముందుగా సొంత పార్టీలో తన స్థానం, ప్రజల్లో తనకు ఉన్న ఆదరణను ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల అయిలయ్య ఎమ్మెల్యేగా ప్రజల మద్దతుతో విజయం సాధించడం కొందరికి జీర్ణించుకోవడం లేదని పిక్క శ్రీనివాస్ ఆరోపించారు.అందుకే ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా జీవితంలో ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు విమర్శలకే పరిమితమవుతున్నారో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.2029 ఎన్నికల్లో కూడా బీర్ల అయిలయ్యకు ప్రజల మద్దతు కొనసాగుతుందనే భయంతోనే కొందరు ఇప్పటి నుంచే విమర్శలకు దిగుతున్నారని పిక్క శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గానికి అభివృద్ధి పనులు తీసుకురావడం, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు.ఎమ్మెల్యే అయిలయ్యను విమర్శించడంపై సమయాన్ని వృథా చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలు, తప్పుడు ప్రచారాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తర్వాత ఎన్ని విమర్శలు చేసినా ప్రయోజనం ఉండదని అన్నారు.ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల అయిలయ్యకు అండగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిక్క శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రజల తీర్పును అవమానించేలా వ్యవహరించకుండా ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన కోరారు.

### గౌరెల్లి - భద్రాచలం రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు

# బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

**అంతమ్మగూడెం,దోతిగూడెం గ్రామాల్లోని కెమికల్ పరిశ్రమలను తక్షణమే తొలగించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**




పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో కొనసాగుతున్న కెమికల్ పరిశ్రమల వల్ల స్థానిక ప్రజలు, రైతాంగం తీవ్రమైన కాలుష్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అనేక జబ్బులకు గురవుతున్నారని, పండే పంటలు తినే ఆహారం విషముగా మారుతుందని వెంటనే విషము విదజల్లే పరిశ్రమలను ఆయా గ్రామాలలో తొలగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం సిపిఎం పోచంపల్లి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ కెమికల్ పరిశ్రమల నుండి వెలువడుతున్న విషపూరిత రసాయనాలు, పొగ, వ్యర్థాల వల్ల తీవ్రమైన వాయు, నీటి కాలుష్యం ఏర్పడి ప్రజల జీవన పరిస్థితులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం కారణంగా వ్యవసాయ భూములు, సాగునీరు, భూసారం నశించి పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని, దీంతో రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారు తమ జీవనోపాధిని కోల్పోతున్నారని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా, ఈ రసాయన కాలుష్యం వల్ల గ్రామాల్లోని ప్రజలు క్యాన్సర్, చర్మవ్యాధులు, కిడ్నీ సమస్యలు వంటి తీవ్రమైన ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలలో స్థానికులకు చోటు కల్పించకపోవడం, నష్టపోయిన రైతులను సరిగ్గా గుర్తించకపోవడం కూడా చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల్లోని కెమికల్ పరిశ్రమలను వెంటనే అక్కడి నుండి తొలగించి కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి, భూములకు, పంటలకు జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పూర్తి స్థాయిలో న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి వారు డిమాండ్ చేశారు. గౌరెల్లి - భద్రాచలం రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న పోచంపల్లి, వలిగొండ మండలాల రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పేరుతో రైతుల నుంచి సేకరిస్తున్న భూములకు ప్రభుత్వం కాలం చెల్లిన 2022 నాటి ప్రభుత్వ విలువల ప్రకారం నష్టపరిహారం ఇవ్వడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధరలు ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే దాదాపు 5 రెట్లు అదనంగా ఉన్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇచ్చే అరకొర నష్టపరిహారంతో రైతులు కనీసం పది గుంటల భూమిని కూడా తిరిగి కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే జిల్లాలో, పక్కపక్క మండలాల్లోనే భూసేకరణ పరిహారంలో తీవ్రమైన వ్యత్యాసాలు చూపడం సరైనది కాదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిబుల్ఆర్)కోసం చౌటుప్పల్ మరియు ఇతర మండలాల్లో సేకరిస్తున్న భూములకు ఎకరాకు రూ. 38 లక్షల నుండి రూ. 1.2 కోట్ల వరకు నష్టపరిహారం చెల్లిస్తున్నప్పుడు, ఈ జాతీయ రహదారి బాధితులకు మాత్రం కేవలం రూ. 11 లక్షల నుండి రూ. 29 లక్షల లోపే పరిహారం కేటాయించడం తీవ్ర వివక్షేనని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో మార్కెట్ విలువ ఎకరాకు రూ. 1.50 లక్షల నుండి రూ. 2 కోట్ల వరకు ఉందని స్పష్టం చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం ఆర్బిట్రేషన్ ఆధారంగా 80% అదనపు నష్టపరిహారం చెల్లించేలా తక్షణమే చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పత్తి బిక్షపతి, హామీ జంగారెడ్డి, కలుకూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడ, మీర్‌పేట్, అల్మాస్‌గూడలో భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు హాజరైన సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 22 న్యూస్**



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జిల్లెలగూడ,మీర్‌పేట్, అల్మాస్‌గూడ,(పెద్ద గణేష్), రాఘవేంద్ర కాలనీ, టిఆర్ఆర్ టౌన్ షిప్, మీర్‌పేట్ ఓల్డ్ విలేజ్, ప్రశాంతి హిల్స్, నంది హిల్స్ ఈస్ట్, విజ్ఞాన్ పూరి కాలనీలలో నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమాల్లో గౌరవ మాజీ మంత్రివర్యులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను సందర్శించిన సబితా ఇంద్రారెడ్డి గారు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు, స్థానికులు సబితా ఇంద్రారెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. నిర్వాహకులు, స్థానికులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని సబితా ఇంద్రారెడ్డి గారు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి గణనాథుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, స్థానికులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

# సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది..

### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది కాగితం ముక్క మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది 5 కేజీల సన్న బియ్యం: బీజేపీ చిలుకూరు మండల అధ్యక్షుడు పొరెల్లి

**చిలుకూరు, సెప్టెంబర్ 22 మీడియా టుడే**




చిలుకూరు మండల కేంద్రంలో ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో ముద్రించకపోవడంపై బీజేపీ చిలుకూరు మండల అధ్యక్షుడు పొరెల్లి మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనానికి, తీవ్ర ఆత్మన్యూనతా భావానికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. పేదలకు ఇస్తున్న 6 కేజీల బియ్యంలో 5 కేజీలు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని, కానీ క్రెడిట్ అంతా తామే కొట్టేయాలని రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం ఇస్తున్న బియ్యాన్ని పంచుతూ, ప్రధాని ఫోటో పెట్టకపోవడం "సొమ్ము ఒకరిది సోకు ఒకరిది" అనే విధంగా ఉందన్నారు. ప్రభుత్వానిది కేవలం ప్రచార ఆర్భాటమే తప్ప క్షేత్రస్థాయిలో పేదల కష్టాలు పట్టడం లేదని మహేష్ నిప్పులు చెరిగారు. కొత్త కార్డుల కోసం ఆన్‌లైన్ సర్వర్లు పూర్తిగా స్తంభించిపోయాయని, ప్రజలు మీ-సేవా కేంద్రాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభు త్వానికి బీజేపీ అల్టిమేటం:వెంటనే ఆఫ్-లైన్ దరఖాస్తులు తీసుకోండి: చేతకాని ఆన్‌లైన్ సర్వర్లను నమ్ముకోకుండా, వెంటనే ఆఫ్-లైన్ పద్ధతిలో దరఖాస్తులను స్వీకరించాలి.15 రోజుల్లో కార్డు ఇవ్వాల్సిందే: దరఖాస్తు చేసుకున్న నాటి నుండి కచ్చితమైన కాలపరిమితి (డెడ్‌లైన్) పెట్టుకుని, కేవలం 15 రోజుల్లోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డు, కొత్త యూనిట్లు మంజూరు చేయాలి.నిరంతర ప్రక్రియగా మార్చండి: రేషన్ కార్డుల పంపిణీని కేవలం రాజకీయ పబ్లిసిటీ స్టంట్‌లా కాకుండా, నిరంతరాయంగా సాగే ప్రభుత్వ ప్రక్రియగా మార్చాలని డిమాండ్ చేశారు.పేదల కడుపు కొడుతూ, సర్వర్ల సాకుతో కాలయాపన చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో చిలుకూరు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు ప్రజా ఉద్యమాలు చేపడతామని పొరెల్లి మహేష్ హెచ్చరించారు.

## దుప్పెల్లిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు22(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం)మండలం దుప్పెల్లి గ్రామంలో



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామశాఖ సమావేశం నిర్వహించి గ్రామకమిటి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చందర్ గౌడ్ మాట్లాడుతూ దుప్పెల్లి గ్రామంలో పార్టీ బలోపేతానికి నూతన గ్రామశాఖ కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రైతులకు అండగా ఉండి ఈ 420 హామీల ప్రభుత్వం పైన కొట్లాడాలని కోరారు. నూతనంగా గ్రామశాఖ అధ్యక్షాకార్యదర్శులుగా పల్సం నర్సయ్య,నీల చిన్న ముత్తయ్య,ఉపాధ్యక్షులుగా ఎస్డీ సయ్యద్, మద్దెల ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులు ముక్కెర లింగస్వామి,యాస వెంకట్ రెడ్డి,సండ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శి బాలాగోని వెంకన్న, యువజన అధ్యక్షాకార్యదర్శులుగా కన్నెబోయిన వెంకటేష్, పంగ మహేష్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరే బిక్షపతి, కట్టెల నర్సయ్య మండల నాయకులు కావటి నర్సింహా, కన్నెబోయిన రాజేశ్వర్,కట్టెల గోపయ్య నీల చంద్రయ్య కాసుల నర్సయ్య, కన్నెబోయిన శంకరయ్య, ఎర్ర స్వామి, ఎలుగు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎండబ్ల్యూవో అధికారిని సత్కరించిన ఎంసిపిఎఫ్ కమిటీ



**మంథని సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**

పెద్దపల్లి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ (డిఎండబ్ల్యూవో) అధికారిగా నూతనంగా నియమితులైన రవిని ఎంసిపిఎఫ్ కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వక కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంసిపిఎఫ్ అధ్యక్షులు ఐ.డేవిడ్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టిసి కు ప్రభుత్వ నుంచి వస్తున్న ప్రతి పథకాన్ని క్రైస్తవ సమాజం అంత సద్వినియోగం చేసుకునే విధంగా మీ వంతు గా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీపీఎఫ్ ఉపాధ్యక్షులు జయరాజ్, సెక్రెటరీ అశోక్ కర్నూరి , కో-సెక్రటరీ జోషి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుదర్శన్ ,నవీన్, బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంపై బాలికలకు అవగాహన




**చివ్వెంల, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**
11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, వీకే పహాడ్ ఆధ్వర్యంలో చివ్వెంలలోని గిరిజన బాలికల పాఠశాలలో ఆయుర్వేదంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఇందిరా వారణాసి విద్యార్థినులకు ఆయుర్వేద ప్రాముఖ్యత, నిత్యజీవితంలో దాని ఉపయోగం, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహార నియమాలు, ప్రకృతికి అనుగుణంగా జీవించే విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులతో ఆయుర్వేద వాక్ నిర్వహించారు. యోగా శిక్షకుడు డి. ఉప్పలయ్య ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించి, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధానాలను వివరించారు. అనంతరం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా తగిన వైద్య, ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా వారణాసి, ఫార్మసిస్ట్ ఏ. భూషణం, ఎస్ఎన్ఓ ఉపేంద్ర, యోగా ఇన్‌స్ట్రక్టర్ డి. ఉప్పలయ్యతో పాటు చివ్వెంల హోమియో డిస్పెన్సరీ డాక్టర్ విజయసారధి, ఫార్మసిస్ట్ పి. శోభ, నూతన్‌కల్ ఫార్మసిస్ట్ పి. శోభారాణి, రేణుక సబ్‌సెంటర్ సిబ్బంది, ఆశా వర్కర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఆయుర్వేదం' అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆయుర్వేదం, యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడింది.

## నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథునికి ప్రత్యేక పూజలు

**గణనాథుని సేవలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 22 న్యూస్ :**



జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లాలగూడలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. అసోసియేషన్ ఆర్గనైజర్లు పోరెడ్డి వంశీధర్ రెడ్డి, సిద్దాల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నవయుగ యూత్ సభ్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గణనాథుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న నవయుగ యూత్ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్కల కామేష్ రెడ్డి, సప్పిడి జంగారెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల భరత్, బీరప్ప, సిద్దాల లావణ్య, దీప్ లాల్ చౌహన్, భూపేష్, అవినాష్, లత, బాలరాజ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టె సురేష్‌కు 'అక్షర కిరీటి' బిరుదు

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 22)**



సాహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి చెందిన కవి మట్టె సురేష్‌కు 'అక్షర కిరీటి' బిరుదు లభించింది. అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 176వ కవి సమ్మేళనం, కవితా గానం కార్యక్రమంలో సురేష్‌ను ఘనంగా సన్మానించి ఈ బిరుదును ప్రదానం చేశారు. సమాజంలో జరుగుతున్న అనేక సమస్యలను తన కవిత్వం ద్వారా ప్రశ్నిస్తూ, తన కలం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి మట్టె సురేష్ కృషి చేస్తున్నారు. సామాజిక అంశాలపై ఆవేశభరితమైన కవితలను రచిస్తూ సాహిత్య రంగంలో తనదైన గుర్తింపు పొందుతున్నారు. ఈ సందర్భంగా మట్టె సురేష్ మాట్లాడుతూ.. తాను రచించిన 'మహాత్మా' కవిత ద్వారా సమాజంలోని సమస్యలను ప్రశ్నించే ప్రయత్నం చేశానన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాష, సాహిత్య కీర్తిని మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన సాహిత్య సేవలను గుర్తించి 'అక్షర కిరీటి' బిరుదుతో సత్కరించిన శ్రీశ్రీ కళావేదిక సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, రచయితలను ఘనంగా సన్మానించారు.

## హుడాకాంప్లెక్స్‌లో ఘనంగా గణనాథుని పూజలు

**అన్నప్రసాద వితరణలో పాల్గొన్న నల్లెంకి ధన్ రాజ్ గౌడ్**



**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 22 న్యూస్ :**
హుడాకాంప్లెక్స్‌లో పాంచజన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనా థునికి ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ఆరుట్ల సురేష్ ఆహ్వానం మేరకు డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న పాంచజన్య యువజన సంఘం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కోటాల గ్రామంలో గణనాథుడికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

**(మీడియా టుడే). సెప్టెంబర్ 22**



కౌడిపల్లి: మండలంలోని కోటాల గ్రామంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి వేడుకల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం ప్రసాదించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బోడ్ల నవీన్ గుప్తా, ప్రవీణ్ కుమార్, గౌరెడ్డి పద్మ, ఉపసర్పంచులు రామాంజనేయులు, ప్రభు, రవి, సాగర్, ప్రశాంత్, శేఖర్, నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు..

**సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం**
**25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం..**
**జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి..**
**ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ప్రథమ ప్రాధాన్యత..**
**ఎడ్యుకేషనల్ హబ్ గా పటాన్ చెరు**
**భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులది**
**మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్ చెరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు**
**100 మంది ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 22 :**
నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో మంగళవారం.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఒక విద్యార్థి ఉత్తమ పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే ను ప్రశంసించారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంలో ఎమ్మెల్యే పాత్ర అభినందనీయమని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ.. ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ.. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎటువంటి సమస్యలు ఉన్న స్వయంగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముందుంటారని కితాబుని ఇచ్చారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైతం ప్రోత్సాహకాలు అందించడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తుమదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. అనంతరం పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. గురువులకు పాదాభివందనం పేరుతో తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమానికి మంత్రముగ్ధులైన ఎమ్మెల్యే స్వయంగా 26వేల రూపాయల నగదు బహుమతి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పటిష్ట బందోబస్తు మధ్య భైంసా గణేష్ నిమజ్జనం

**- ఎమ్మెల్యే రామారావు పటేల్ చైర్మన్ దత్తాత్రి తో కలిసి తొలి గణపతి నిమజ్జనం చేసిన ఎస్పీ జానకి షర్మిల**
**- 700 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు. - 100కు పైగా సీసీ కెమెరాలు, 2 డ్రోన్లతో నిఘా**







**భైంసా సెప్టెంబర్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలు, ఉత్సాహభరిత వాతావరణంలో ప్రశాంతంగా కొనసాగింది. గడ్డెన్న వాగు ప్రాజెక్టు నిమజ్జన ప్రదేశంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్ల మధ్య తొలి గణపతిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపిఎస్ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ చైర్మన్ దత్తాత్రి తో కలిసి క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనల100కు పైగా సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. భైంసా పట్టణం మొత్తం పోలీసుల నిఘాలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. మొత్తం 700 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయగా.. అదనపు ఎస్పీ, 14 మంది డీఎస్పీలు, 18 మంది సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. గణేష్ శోభాయాత్ర సాగే మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నిమజ్జన ప్రదేశం, పరిసర ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 100కు పైగా సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రజలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పోలీసు శాఖకు సహకరించేందుకు ధన్యవాదాలు తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించేందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్ భైంసా ఏఎస్పీ సాయి కుమార్ ఐపీఎస్ భైంసా అదనపు కలెక్టర్ అజ్మీరా సాకేత్, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రేయ, బబ్లు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**37వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్**

**పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్,సెప్టెంబర్ 22**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పట్టణంలోని గిరి ప్రసాద్ నగర్‌లోని శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 37వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ గణపతి దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గిరి ప్రసాద్ నగర్‌లోని పేదల కాలనీలో ప్రతి సంవత్సరం బోరిగం శ్రీనివాస్ (దుబాయ్) దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేదలకు రుచికరమైన భోజనం అందించడం అభినందనీయమన్నారు. వారి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, వారికి, వారి కుటుంబ సభ్యులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులను ఆమె అభినందించారు. జూఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎండి ఉల్ఫత్, కాలనీ పెద్దలు, శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కష్టకాలంలో కదలివచ్చిన టెన్త్ క్లాస్ మిత్రులు

**మరణించిన మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**



**చిన్నంబావి, మీడియా టుడే సెప్టెంబర్ 22:**
చిన్నంబావి మండలం చిన్నదగడ గ్రామంలో ఇటీవల మరణించిన స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహం అంటే సరదాలే కాదు.. ఆపదలో తోడుగా నిలవడం అని నిరూపించారు దగడపల్లి గ్రామంలో 2009-10 పదవ తరగతి బ్యాచ్‌మేట్స్. గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు కొమ్మ సురేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో, తీవ్ర శోకసంద్రంలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు మిత్రులంతా ముందుకు వచ్చారు. అందరూ కలిసి సేకరించిన రూ. 55,500 ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ కొమ్మ గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో సురేష్ భార్యకుఅందజేశారు. కష్టకాలంలో కొండంత అండగా నిలిచిమానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థుల సత్సంకల్పాన్ని సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులు విష్ణువర్ధన్, నిరంజన్, రాఘవెందర్,సురేష్, రవి, గోపాల్, రమేష్, చంద్రశేఖర్, మద్దిలేటి, లక్ష్మయ్య, సురేష్ పాల్గొన్నారు.

## జాతీయ ఆయుర్వేద దినోత్సవం విద్యార్థులతో అవగాహన ర్యాలీ

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 22):**



ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23వ తేదీ బుధవారం నిర్వహించే జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలెంలోని తోటపల్లి సుబ్రహ్మణ్యం మెమోరియల్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. హోమియో వైద్యాధికారి డాక్టర్ సాయిరాం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆయుర్వేదం ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిరాం గౌడ్ మాట్లాడుతూ ఆయుర్వేదం కేవలం ఒక వైద్య విధానం మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉపయోగపడే ప్రాచీన జీవన విధానం అని తెలిపారు. శరీరం, మనస్సు మధ్య సమతుల్యతను కాపాడుకోవడం ఆయుర్వేదం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**ఆయుర్వేదం ప్రాముఖ్యత:**
వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, వ్యాధులు రాకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని డాక్టర్ సాయిరాంగౌడ్ సూచించారు. సమతుల్యమైన ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమబద్ధమైన వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఆయుర్వేదంలో పేర్కొన్న వాత, పిత్త, కఫ దోషాల సమతుల్యత ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన అంశంగా భావించబడుతుందని వివరించారు. అలాగే యోగ, ధ్యానం వంటి పద్ధతులు మానసిక ప్రశాంతతకు తోడ్పడతాయని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని డాక్టర్ సాయిరాం గౌడ్ సూచించారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మన ప్రాచీన వైద్య సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలుసుకొని,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఎస్ ఎన్ ఓ మాధవస్వామి పాల్గొన్నారు.

## క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలి ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి

**నడిగూడెం, సెప్టెంబర్ 22 మీడియా టుడే:**



నియోజకవర్గస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడల్లో ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన బాలికలను మంగళవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అభినందించారు. అండర్ 14, అండర్ 17 విభాగంలో కబడ్డీ పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలను పాఠశాలలో అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయికి ఎదిగే విధంగా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అప్పుడే గుర్తింపు లభిస్తుంది అన్నారు. భవిష్యత్తులో క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. నిరంతర సాధనతో క్రీడల్లో రాణించవచ్చు అన్నారు. పాఠశాలలో ప్రతిరోజు క్రీడలను ప్రాక్టీస్ చేస్తూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 54,78 లక్షలు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండల పరిధిలోని తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు భక్తులు సమర్పించిన కానుకలను కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు దేవాదాయ శాఖ ఖమ్మం జిల్లా పరిశీలకు రాలు ఆర్ సమంత ఆధ్వర్యంలో మంగళవారం హుండీలలోనే కానుకను లెక్కించారు. 98 రోజుల కానుకలు గాను రూ. 54,78,853 ఆదాయం వచ్చినట్లు పరిశీలకు రాలు సమంత తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవ్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ, సోమయ్య, ఇ కృష్ణ ప్రసాద్, ఆలయ అర్చకులు, సిబ్బంది, సత్య సాయి బాబా సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ జయశ్రీకి గౌడ సంఘం సన్మానం

**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, చెన్నారావుపేట, సెప్టెంబర్ 22**



చెన్నారావుపేట గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎక్సైజ్ సీఐ జయశ్రీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు జోరు వీరయ్య గౌడ్, కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు మాచర్ల ఎల్ల గౌడ్, గుడిశాల సురేందర్ గౌడ్, మాస నరసయ్య గౌడ్, సంకటి చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ జయశ్రీని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి స్కేటింగ్‌లో గద్వాల చిన్నారుల ప్రతిభ

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 22)**



రాష్ట్ర స్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన గద్వాల క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అభినందనలు జిల్లాలోని క్రీడాకారుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఐడీఓసీ ఛాంబర్ నందు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సోల్ స్పోర్ట్జ స్కేటింగ్ ఛాంపియన్షిప్ --2026 రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో గద్వాల జిల్లాకు చెందిన చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచిన విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు తమ తల్లిదండ్రులు, కోచ్ రాజుతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ను మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాలను తెలియజేశారు. అండర్--6, అండర్--8, అండర్--10 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో షేక్ అతిక సామీన్ కాంస్య పతకం హన్విక సాంధిత్య,అయ్యోరు అభిమన్యు వెండి పతకాలు సాధించి జిల్లాకు పేరు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్,చిన్న వయస్సులోనే స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్కేటింగ్ క్రీడకు అవసరమైన రింక్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ రాజు,తల్లిదండ్రులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. చిన్న వయస్సులోనే క్రీడలపై ఆసక్తి పెంపొందించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాజు,తల్లితండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 22):**

నేడు 23వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డైలీ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట ఆర్టీసీ డిఎం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను సూచనలను ఫోన్ ద్వారా తెలియజేయాలని అచ్చంపేట ఆర్టీసీ డిఎం శ్రీనివాస్ తెలిపారు. ఫోన్ నెంబర్ 995922 6291 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.

## వినాయక నిమజ్జనానికి డీజేలు వద్దు..

### పోలీసులకు మహిళా సామాజిక కార్యకర్తల వినతి

**జగిత్యాల మీడియా టుడే - సెప్టెంబర్ 22**



జగిత్యాల పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పట్టణ పోలీసులు ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో మహిళా సామాజిక కార్యకర్తలు పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో డీజేలకు అనుమతి ఇవ్వొద్దని, వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టౌన్ సీఐ కరుణాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీజే సౌండ్‌ల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ముఖ్యంగా హిందూ బంధువులందరూ పోలీస్ శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా మూడవత్ శ్రీనివాస్ నాయక్ నియామకం

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 22):**



నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం బుడ్డ తండా గ్రామానికి చెందిన మూడవత్ శ్రీనివాస్ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మూడవత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## గద్వాల జిల్లా ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వీడాలి..

**జూరాల ఆయకట్టు రైతుల ఆందోళనపై ప్రభుత్వం స్పందించాలి.**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 22)**




జోగులాంబ గద్వాల జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి, ముఖ్యంగా జూరాల ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతుల సమస్యలపై తక్షణమే స్పందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. గత వారం, పది రోజులుగా జూరాల ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లోని రైతులు నీటి లభ్యత, ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన సమస్యలతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. =ఋా నెటెంపాడు,జూరాల ప్రాజెక్టులపై ఆధారపడుతున్న నడిగడ్డ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. నడిగడ్డ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం తుంగభద్ర, కృష్ణ నదులు ప్రవహించే నడిగడ్డ ప్రాంతంలో సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టు సాగునీటిపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు ఆశించిన ప్రాధాన్యత దక్కలేదని విమర్శించారు.

# ఎస్సై హామీతో దీక్ష విరమించిన అక్కెం నాగరాజు

### - 30 గంటల ఆమరణ నిరాహార దీక్షకు తెర - నెల రోజుల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని హామీ

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 22 :**

ఇల్లంతకుంట అనంతారం గ్రామాల మధ్యలో ఉన్న బిక్కవాగు పై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అక్కెం నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం మధ్యాహ్నం ఎస్సై ఉపేంద్రచారి హామీతో విరమించారు. 30 గంటలపాటు కొనసాగిన దీక్ష అనంతరం ఎస్సై ఉపేంద్రచారి నాగరాజుకు జ్యూస్ ఇచ్చి దీక్షను విరమింపజేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న పనులను నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇవ్వడంతో నాగరాజు దీక్ష విరమించేందుకు అంగీకరించారు.

**హామీ అమలు కాకపోతే మళ్లీ పోరుబాటే**

నెల రోజుల్లోగా బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోతే మరోసారి పోలీస్‌స్టేషన్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అక్కెం నాగరాజు స్పష్టం చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపే వరకు తన పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అనంతారం బిక్కవాగుపై చేపట్టిన



బ్రిడ్జి నిర్మాణ పనులు పదేళ్లు గడుస్తున్నా పూర్తికాకపోవడంపై గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిడ్జి అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు సహా ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఇకనైనా పనులను వేగవంతం చేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

**మండుటెండలో గొడుగులతో నిరసన**

నాగరాజు దీక్షకు మద్దతుగా అనంతారం గ్రామ యువకులు మండుటెండలో గొడుగులు పట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ముప్పై గంటల పాటు కొనసాగిన దీక్షకు పలువురు నాయకులు సంఘీభావం ప్రకటించారు. బీజేపీ , తెలుగుదేశం పార్టీ, నాయకులు, నాయకురాల్లు, పలు పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా దీక్షా శిబిరాన్ని సందర్శించి నాగరాజుకు మద్దతు తెలిపారు.

“పదేళ్లు గడిచినా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయరా?” అంటూ నాగరాజు అధికారులను ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా నిర్మాణ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని నిలదీశారు. “రోడ్లు వద్దు.. ఓట్లు ముద్దు” అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు నెల రోజుల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కముటం రాములు , వొల్లల వెంకటేష్, బొల్లం వెంకటేష్, ఆకుల శ్రీనివాస్, బట్టి క్రాంతి, కదం జయంత్,అక్కెం ఉపేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు బూమల్ల అనిల్, బడుగు రమేష్ మచ్చ ప్రభాకర్, మల్యాల రాజశేఖర్,బొల్లం శ్రీకాంత్, బట్టి చంద్రమౌళి చల్ల ఆంజనేయులు, గోనేపెల్లి వెంకటేష్, విజయ్, రవి, రాకేష్, వేలుమల హరీష్ శ్రీకర్, సురేందర్, చంద్రం, హరి కృష్ణ రామ్, సాయి, స్వామి, వెంకటేష్ వంశీ, అవినాష్, మధు, హరీష్, పర్శి, అజయ్, పాల్గొన్నారు

## హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నిమజ్జన పాయింట్‌ను పరిశీలించిన సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్



**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట**

జిల్లావ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో, అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం ముడువేయిలకు పైగా వినాయక విగ్రహాలు ప్రతిష్టించగా, నిమజ్జన బందోబస్తు పరిశీలనలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన పాయింట్‌ను సీపీ మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని మౌలిక వసతులు, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను సూచించారు. శోభాయాత్ర సమయంలో పట్టణంలో రద్దీ ఏర్పడకుండా, వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందంను ఆదేశించారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు వాలంటీర్లు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని, ఎలాంటి డీజే శబ్దాలు లేకుండా, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల oదరూ పరస్పరం సహకరించుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలని, గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో ఎలాంటి వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అనుచిత పోస్టులను ప్రచారం చేయవద్దని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు.

**భక్తులకు, ఉత్సవ కమిటీలకు సీపీ సూచనలు:**

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలి. ఈత రాని వారు ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిలోకి దిగకూడదు. నిమజ్జన శోభాయాత్రలో ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించరాదు. విద్యుత్ వైర్లు, లైటింగ్ ఏర్పాట్ల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలి. నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమశిక్షణ పాటించాలి. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం కానీ, వాహనాలు నడపడం కానీ చేయవద్దని కోరారు. గణేష్ ఉత్సవాలు భక్తి, శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలవాలని సీపీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే సిద్దిపేట పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి సదానందం ,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, హుస్నాబాద్ సీఐ శ్రీధర్, హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## రెడ్డి, వెలమల నుండి రాజ్యాధికారాన్ని లాక్కోవడమే బహుజనుల కర్తవ్యం

### ఈనెల 27న హనుమకొండలో సామాజిక న్యాయ సభ ... కరపత్రం ఆవిష్కరణ

**పాలకుర్తి ,సెప్టెంబర్ 22, మీడియా టుడే:**

వేల సంవత్సరాలుగా రెడ్డి వెలమల కబంధ హస్తాలలో నలిగిపోతున్న రాజ్యాధికారాన్ని లాక్కోవడమే బీసీ, ఎస్సీ, ఎస్టీల లక్ష్యం అని బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక బహుజన నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మేమెంతమందిమో మాకు అంత వాటా సామాజిక న్యాయ సభా కరపత్రాన్ని డాక్టర్ చామ మల్లయ్య, డాక్టర్ రాపోలు సత్యనారాయణలతో కలిసి ఈనెల 27న హనుమకొండలో డి కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్న బీసీ ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ బీసీల సామాజిక న్యాయ సాధన కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ వేల ఏళ్లుగా కూటికి, గుడ్డకు,చదువుకు, సంపదకు దూరంగా ఉన్న బహుజన కులాలను ఏకతాటి మీదికి తీసుకువచ్చి రెడ్డి, వెలమల కబంధహస్తాల్లో బంధీ అయిన రాజ్యాధికారాన్ని సాధించుకోవడం వల్ల మాత్రమే మన భవిష్యత్ తరాలు మనగలుగుతాయని ఆయన అన్నారు. పాలకుర్తి పాత చెన్నూరు నియోజకవర్గం, ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం రెడ్డి, వెలమల పెత్తనం కింద నలిగిపోయిన బహుజన వర్గం బానిస బతుకులకు విముక్తి



కల్పించేందుకు ఏకైక మార్గం బీసీ, ఎస్సీ, ఎస్టీ సాధన సారథ్యంలో రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే రాజ్యాధికార స్థాపన కోసం నిరంతరం పాదయాత్ర కొనసాగిస్తున్న విశారదన్ మహారాజు సారథ్యంలో ఈ నెల 27న హనుమకొండలోని డి కన్వెన్షన్ హాలులో మేమెంతో మాకంత వాటా బహుజనుల బహిరంగ పంచాయతీ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి పార్టీలకతీతంగా బహుజన సమాజమంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్. జి. సాంబయ్య, గూడూరు లెనిన్, ల్యాబ్ వెంకన్న. నంద్యాల ఉమాకర్. కొనకటి కళింగరాజు. జీడి సమ్మయ్య. కొత్తకొండ వాసు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ఆయకట్టు రైతాంగాన్ని అడుగడుగునా క్షోభకు గురి చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**ఉత్తుత్తి మాటలతోనే పబ్బం గడుపుకొని తన స్వార్థ రాజకీయాల కోసం మాత్రమే సాగరాయకట్టు రైతాంగాన్ని క్షోభకు గురిచేస్తూ సంక్షోభంలోకి నెట్టేస్తున్న ఉత్తమ్**

**బూటకపు మాటలతో అవినీతి అబద్ధాల కార్యక్రమాలతోనే కాలం వెళ్లబుచ్చుతున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి.. సైనికుడ్ని అని చెప్పుకునే నువ్వు ఈ కర్షకుడిని కాపాడలేని నీ పదవికి రాజీనామా చేయాలి**

**నీళ్లు లేని కాలువల పేరు మీద కోట్ల రూపాయల కుంభకోణం చేస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి**

**చెవులు ఉండి వినలేక కళ్ళుండి చూడలేక కబోది లెక్క వ్యవహరిస్తూ ఈరోజు రైతాంగాన్ని అప్పుల సంక్షోభంలోకి నెట్టేస్తున్న ఘనత కాంగ్రెస్ నాయకులది**

**రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వనందుకుగాను మునగాల 33 కేవీ సబ్ స్టేషన్ ముట్టడి, 65వ జాతీయ రహదారి దిగ్బంధం**

**వినూత్నంగా దున్నపోతుకు వినతిపత్రం అందజేత మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల, సెప్టెంబర్ 22 (మీడియా టుడే)-:**

కోదాడ నియోజకవర్గ పరిధిలోని రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మునగాల మండల కేంద్రంలో భారీ ఎత్తున రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆగ్రహించిన రైతులు 33 కేవీ సబ్ స్టేషన్‌ను ముట్టడించడంతో పాటు, 65వ నెంబర్ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని నినదిస్తూ, చెవిటి, మూగ ప్రభుత్వానికి ప్రతీకగా ఒక దున్నపోతుకు వినతిపత్రం అందించి తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాగార్జున సాగర్ ఆయకట్టు రైతాంగాన్ని రేవంత్ రెడ్డి సర్కారు, నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడుగడుగునా క్షోభకు గురిచేస్తున్నారని, ఇందుకు వారు ముక్కు నేలకు రాయాలని ఆయన డిమాండ్ చేశారు. బొగ్గు, నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులకు కరెంటు ఇవ్వలేని అసమర్థ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. సాగర్ డ్యామ్‌లో సరిపడా నీళ్లు ఉండి, కాలువల ద్వారా రైతుల చెరువులు నింపుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. అవినీతికి అలవాటు పడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తుత్తి మాటలతో కాలాన్ని వెళ్లదీస్తూ, తన స్వార్థ రాజకీయాల కోసమే సాగర్ ఆయకట్టు రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. గత జూన్ 25వ తేదీన సాగర్ నుంచి నీళ్లు వదిలినప్పుడు చెరువులు నింపాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, సాగర్ ఆయకట్టు రైతాంగానికి ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ




తర్వాత ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు రైతుల పక్షాన నిలబడి రాస్తారోకోలు చేసి, రాజీనామాలకు డిమాండ్ చేసిన తరుణంలో రెండో విడతలో నీరు వదిలారని తెలిపారు. అయితే, ఆ నీటిని కూడా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు ఇవ్వకుండా, కేవలం తన రాజకీయ అవసరాల కోసం పక్క జిల్లాలోని పాలేరుకు తరలించారని తీవ్రంగా మండిపడ్డారు. నీళ్లు లేని కాలువలపై, లిఫ్ట్‌ల పేరుతో కోట్లాది రూపాయల కుంభకోణాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్పడుతున్నారని, రైతుల పొలాలు ఎండిపోతుంటే ఆయనకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం నిర్వహించిన జాబ్ మేళా పేరుతో, హెలికాప్టర్లను షేర్ ఆటోల్లాగా వాడుకుంటూ సగం క్యాబినెట్‌ను తీసుకొచ్చి విహార యాత్రలు, ప్రదర్శనలు చేశారే తప్ప, కరెంటు, నీళ్లు లేక అల్లాడుతున్న రైతుల గోడు వినలేదని దుయ్యబట్టారు. పశువులు తాగడానికి, గ్రామాల్లో ప్రజలు తాగడానికి కూడా నీళ్లు లేక విలవిలలాడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లెదుటే ఉన్న వ్యవసాయాన్ని కాపాడుకోలేక, రైతులు అప్పుల పాలవుతూ, కిరాయికి జనరేటర్లు తెచ్చుకుని వేలాది రూపాయల డీజిల్ పోసుకుని పంటలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. చెవులుండి వినలేని, కళ్లుండి చూడలేని ‘ఖబోది’ లెక్క వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టేశారని విమర్శించారు. సాగర్ డ్యామ్‌లో నీళ్లు ఉన్నా రైతులకు ఇవ్వనని, అది తన ‘తాత జాగీరు’ అన్నట్లుగా మంత్రి అహంకారంతో మాట్లాడుతున్నారని, అసమర్థతను కప్పిపుచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

తానొక సైనికుడినని పదే పదే చెప్పుకునే ఉత్తమ్ కుమార్ రెడ్డికి నిజంగా దేశంపై, కర్షకులపై చిత్తశుద్ధి ఉంటే తన చేతకానితనానికి బాధ్యత వహిస్తూ తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన అధికారాన్ని విహార యాత్రల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. నీచ చరిత్ర, అవినీతి మరకలు ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే ముక్కు నేలకు రాసి, రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే తక్షణమే 24 గంటల కరెంటు, సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.

మీడియా టుడే
బుధవారం, సెప్టెంబర్ 23, 2026

# అచ్చంపేటలో కుక్కలు బాబోయ్ కుక్కలు

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 22):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి గుంపులు గుంపులుగా తిరుగుతూ పెద్దలను చిన్నారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పట్టణంలోని 9వ వార్డు ఆదర్శనగర్ కాలనీలో గుంపులు గుంపులుగా తిరుగుతూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే కుక్కల బెడద నుంచి కాలనీవాసులను కాపాడాలని కోరుతున్నారు.

## పట్టణంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 22):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్, టీచర్స్ కాలనీ, మధురానగర్ కాలనీల నుంచి ప్రధాన రహదారి కి వెళ్లే రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని మరియు బస్టాండ్ సమీపంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని స్థానిక పట్టణవాసులు కోరుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ఇప్పటికీ పలుమార్లు ప్రమాదాలు జరిగి ప్రమాదాలు జరిగే ప్రాణ నష్టం జరిగిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టణ మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పత్తిలో తెగుళ్ల నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ, సెప్టెంబర్ 22**



పత్తి పంటలో ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తలమాడు తెగులు,గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త బి.వి. రాజకుమార్, మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు సూచించారు.గీసుకొండ మండలం లోని మనుగొండలో రైతు చాప్రి రంజిత్‌కు చెందిన పత్తి పంటను అధికారులు పరిశీలించారు. తలమాడు తెగులు నివారణకు పొలాల్లో, గట్లపై కలుపు మొక్కలను తొలగించి, ఎకరాకు 20 నీలిరంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంట తొలి దశలో వేపనూనె పిచికారీ చేయాలని తెలిపారు.అదేవిధంగా గులాబీ పురుగు నివారణకు గుడ్డి పూలను ఏరివేసి నాశనం చేయాలని, వేపనూనె పిచికారీ చేయాలని సూచించారు. పురుగు ఉధృతి అధికంగా ఉంటే వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన పురుగు మందులను వినియోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్,వ్యవసాయ విస్తరణ అధికారి పి. స్మితతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలి

**కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**నడిగూడెం, సెప్టెంబర్ 22 మీడియా టుడే:**



గణేష్ ని ఆశీస్సులతో ప్రజలందరూ సుభక్షంగా ఉండాలని మంచి పంటలు పండి రైతులకు మేలు జరగాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు తోపాటు ఉపాధి లభించాలని ప్రతి ఒక్కరు వారు చేసే పనులలో విజయం సాధించి కోరుకున్న కలలు నెరవేరాలని గణేష్ ని ప్రార్థిస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు మండల కేంద్రంలో వడ్డెర కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు వృద్ధులు అందరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఎలుగురి నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్ పందిరి వెంకటరెడ్డి గుండు విజయరావు బాణాల నాగరాజు కాసాని శివకృష్ణ వీరన్న పల్లపు నాగేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి ఆదిమల్ల సురేష్ శ్రీకాంత్ తిరుమలి పల్లపు గోపాల్ వీరన్న వీరబాబు పల్లపు నాగేశ్వరావు దానయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

**పలు గణేష్ మండపాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దర్శనం**

**జగిత్యాల మీడియా టుడే– సెప్టెంబర్ 22**



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పలు గణేష్ మండపాలను సందర్శించి గణనాథుని దర్శించుకున్నారు. ముందుగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణంలో ని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో ఆమె మాట్లాడి గణేష్ నవరాత్రి వేడుక వివరాలను తెలుసుకున్నారు.గణనాథుని ఆశీస్సులతో జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొల్లవరపు నిస్సి గిరిధర్, బొలుసాని శ్రీనివాస్ స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలో భారీ వర్షం

**మీడియా టుడే అచ్చంపేట(సెప్టెంబర్ 22):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. దాదాపు గంట పాటు కురిసిన ఈ వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. పట్టణంలో పలు కాలనీలు జలమయం అయ్యాయి. చాలా రోజుల తర్వాత భారీ వర్షం కురవడంతో పట్టణవాసులు మరియు రైతులు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం కురవడంతో సాగు కు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రైతు రిజిస్ట్రీతో రైతులకు ప్రభుత్వ సేవలు సులభతరం

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**



రైతులకు సంబంధించిన వివరాలను డిజిటల్‌గా నమోదు చేసేందుకు జగదేవ్‌పూర్ రైతు వేదికలో మంగళవారం రైతు రిజిస్ట్రీ ([illegible])పై ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి వసంతరావు పాల్గొని రైతులకు రైతు రిజిస్ట్రీ ప్రాధాన్యతను వివరించారు. రైతు రిజిస్ట్రీలో వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే వివిధ వ్యవసాయ పథకాలు, సేవలు, ఇతర ప్రయోజనాలను సులభంగా పొందవచ్చని తెలిపారు. రైతులు ఆధార్, భూమి వివరాలు/పట్టాదారు పాసుపుస్తకం, మొబైల్ నంబర్ తదితర వివరాలతో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే నమోదు చేసుకున్న రైతులు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని కోరారు. సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు ప్రత్యేక ప్రచారం కొనసాగుతుందని, మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వసంతరావు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి క్రాంతికుమార్, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ ఆది ముక్తేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 22:**

శ్రీ ఆదిముక్తీశ్వర స్వామివారినిదర్శించుకునేందుకు కాళేశ్వరం విచ్చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మధార్మిక సలహాదారు గోవిందహరి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులువేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ ఆదిముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించగా, మంత్రి స్వామివారినిదర్శించుకున్నారు. అనంతరం బాలాలయంలో స్వామివారినిదర్శించుకున్నారు.వేదపండితులువేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సెరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్,గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతగాని తిరుమల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి,దేవస్థానం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఆర్ అండ్ బి, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పత్రాలు ఉన్నా.. సొంత భూమిలోకి అడుగుపెట్టనివ్వరా?!

**కుల సంఘం పెద్దమనుషులపై మెడబోయిన రాజయ్య ఆరోపణలు..!**

**కులాంతర వివాహం పేరుతో రూ.5 లక్షలు డిమాండ్ చేశారని ఆరోపణ..!**

**రెండు ఎకరాల భూమి ఇవ్వాలని ఒత్తిడి..!**



**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, సెప్టెంబర్**

అధికారిక రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నప్పటికీ సొంత భూమిలోకి వెళ్లకుండా కొందరు కుల సంఘం పెద్దమనుషులు అడ్డుకుంటున్నారని అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామానికి చెందిన మెడబోయిన రాజయ్య ఆరోపించారు. తమ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు, భూమి కోసం ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అక్కన్నపేట మండలం జనగాం శివారులోని సర్వే నంబర్ 303లో ఉన్న భూమిని గోపు తిరుపతిరెడ్డి వద్ద నుంచి కొనుగోలు చేసి 2008–09లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని తెలిపారు. భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అయితే కొంతకాలంగా కుల సంఘానికి చెందిన కొందరు పెద్దమనుషులు భూమి విషయంలో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తన కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నందుకు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారని రాజయ్య ఆరోపించారు. అంతేకాకుండా రెండు ఎకరాల భూమి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని, భూమి ఇవ్వకపోతే ప్రాణహాని కలిగిస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. తన సొంత భూమిలోకి తాను వెళ్లకుండా అక్కడ దేవతల విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు అక్కడికి వచ్చిన సమయంలోనూ కొందరు వారిని బెదిరించే విధంగా వ్యవహరించారని రాజయ్య ఆరోపించారు. తాను 2015లో పెద్దమనిషిగా కుల సంఘానికి సేవలందించానని రాజయ్య తెలిపారు. ప్రస్తుతం తన భూమి రిజిస్ట్రేషన్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తూ, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని తనపై నిందలు వేస్తూ పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, డబ్బులు, భూమి కోసం ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. భూమికి సంబంధించిన అన్ని అధికారిక పత్రాలు తమ వద్ద ఉన్నాయని, అధికారులు వాటిని పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని కోరారు. తమ భూమిని తమకు దక్కేలా చర్యలు తీసుకోవడంతో పాటు కుటుంబానికి రక్షణ కల్పించాలని మెడబోయిన రాజయ్య, ఆయన కుటుంబ సభ్యులు అధికారులను వేడుకున్నారు. తమకు ప్రాణహాని ఉందని భావిస్తున్నామని, అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# "నషా ముక్త్ భారత్ అభియాన్" అవగాహన కార్యక్రమం



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 22 :**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి జయప్రద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ నుండి సుందరగిరి సాయికిరణ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు మత్తు పదార్థాలు మరియు డ్రగ్స్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, కుటుంబంపై మరియు భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.అలాగే సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, వారికి వ్యక్తిగత వివరాలు, ఫోటోలు లేదా ఇతర సమాచారాన్ని ఇవ్వకూడదని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద సందేశాలు, లింకులు మరియు వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా అపరిచిత వ్యక్తులను సులభంగా నమ్మకుండా, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ముఖ్యంగా డ్రగ్స్, మత్తు పదార్థాలు మరియు వాటికి సంబంధించిన చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోని, విద్యపై దృష్టి పెట్టి, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**- సెప్టెంబర్ 24, 25 తేదీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు**

**- ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలి.. స్పాట్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.425**

**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 22:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో దోస్త్ ద్వారా స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ డా. కె.విజయ్ కుమార్ తెలిపారు. కోర్సులవారీగా పరిమిత ఖాళీల వివరాలను కళాశాల వెబ్‌సైట్, నోటీస్ బోర్డులో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 24, 25 తేదీల్లో అడ్మిషన్లు జరుగుతాయని దోస్త్ సమన్వయకర్త జె. విశ్వనాథ్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత కలిగిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలు, మొబైల్, ఆధార్‌తో పాటు తల్లిదండ్రులు లేదా సంరక్షకులతో కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఇప్పటివరకు దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోని, ఎక్కడా సీటు పొందని విద్యార్థులు అర్హులని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులని స్పష్టం చేశారు.

## మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

**కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఆదర్శ రైతును అభినందించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 22 :**

రైతులు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాలలో రైతు కొక్కెర మల్లయ్య ఎల్ నినో ప్రభావంతో వరి సాగును వదిలి దాదాపు నాలుగు ఎకరాల్లో వంకాయ, మిరప, కాకరకాయ సాగు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ కూరగాయల తోటను జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం వంకాయ దిగుబడి వస్తుండగా.. జిల్లా కలెక్టర్ పరిశీలించి ఆ రైతును అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతు సంప్రదాయంగా సాగు చేస్తున్న వరిని వదిలి వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వంకాయ దిగుబడి వస్తుందని వివరించారు. వంకాయ మొక్కలు నాటిన 45 రోజులు నుంచి దిగుబడి మొదలై దాదాపు ఆరు నెల వరకు ప్రతి వారం పంట చేతికి వస్తుందని వెల్లడించారు. అన్ని ఖర్చులు పోను ఏడాదికి రెండు లక్షలకు పైగా ఆదాయం వస్తుందని రైతు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు ఉద్యానవన శాఖ అధికారుల సూచన మేరకు కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ ఇతర పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు సాగుతో రైతులకు నిరంతర ఆదాయం వస్తుందని తెలిపారు.పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ మహేష్ పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నప్రసాద కార్యక్రమం

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 22:**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొడకండ్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని కచిర్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులు మరియు గ్రామ ప్రజలకు మహా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ మహా అన్నప్రసాద కార్యక్రమానికి దాతలుగా సుంకరనేని కోటేశ్వర లలిత , దమెర పెద్దసోమయ్య సుజాత , దూలం సతీష్, మమత, ఎర్రం కృష్ణమూర్తి శివలక్ష్మి వ్యవహరించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో ఆనందంగా ఉందని, భక్తి, సేవా భావంతో ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమానికి సహకరించిన దాతలకు, నిర్వాహకులకు, యూత్ సభ్యులకు మరియు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొడకండ్ల రెసిడెన్షియల్ మహిళా ఫ్యాకల్టీకి వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

**పరీక్షలు, సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినా విధుల్లోకి తీసుకోరా?**

**పాత పురుష ఫ్యాకల్టీనే కొనసాగించడంపై అభ్యంతరం**

**ట్రైబ్ సెక్రటరీకి తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వినతి**

**మీడియా టుడే న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 22**



జనగామ జిల్లా కొడకండ్ల తెలంగాణ గురుకుల(ట్రైబ్) విద్యాలయంలో 9 మంది అవుట్ సోర్సింగ్ మహిళా ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి, ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జెలకర రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని ట్రైబ్ ([illegible]) కార్యదర్శికి ఆయన లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... కొడకండ్ల గురుకుల విద్యాలయంలో తొమ్మిది మంది మహిళా ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ కోసం జనగామ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ద్వారా గత ఆగస్టు 17న పత్రికా ప్రకటన జారీ చేశారని తెలిపారు. సంబంధిత అధికారులు అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి, ధ్రువపత్రాల పరిశీలన (సర్టిఫికెట్ వెరిఫికేషన్) కూడా పూర్తి చేశారని గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వమే స్వయంగా పరీక్షలు నిర్వహించినప్పటికీ, ఎంపికైన మహిళా అభ్యర్థులను విధుల్లోకి తీసుకోకుండా గతంలో పనిచేసిన పురుష ఫ్యాకల్టీనే యథావిధిగా కొనసాగించడం విద్యార్థులకు ఉండని ఆయన ఆక్షేపించారు. అర్హులైన మహిళా అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా తాత్సారం చేయడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.ఉన్నతాధికారులు వెంటనే ఈ అంశంపై స్పందించి, ఎంపికైన మహిళా ఫ్యాకల్టీకి తక్షణమే పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసం సెప్టెంబర్ 23న రాష్ట్రవ్యాప్తంగా ధర్నా

**న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 22:రామన్నపేట,ప్రతినిధి**



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జాతీయ కౌన్సిల్ నిర్ణయం మేరకు న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన ప్రధాన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 23, 2026 (బుధవారం) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్టు కాంప్లెక్స్‌ల ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. రామన్నపేటలో జరిగిన ఐలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026 ఆగస్టు 15,16 వ తేదీల్లో కేరళ రాష్ట్రం ఎర్నాకుళంలో జరిగిన ఐలు జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు.న్యాయవాదుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ప్రధానంగా మూడు డిమాండ్లను ఆయన ప్రస్తావించారు.కేంద్ర న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం--2001ను సవరించి,న్యాయవాదుల మరణం లేదా పదవీ విరమణ సందర్భంలో రూ.25 లక్షలు అందించాలి.న్యాయవాదులకు వైద్య సహాయంగా రూ.5 లక్షలు అందించాలి.జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదు సంవత్సరాలపాటు నెలకు రూ.10,000 స్టైపెండ్ మంజూరు చేయాలి.ఈ డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలో న్యాయవాదులు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మామిడి వెంకట్ రెడ్డి కోరారు.ఈ సమావేశానికి ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదాసు యాదయ్య,గడ్డం నరసయ్య,అంకం నరేష్, కిరణ్ కుమార్,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం జరిగేలా పోరాటం

# చలో యాదగిరిగుట్టకు తరలిరండి

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 22: రామన్నపేట,ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా ఈ నెల 27న తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో యాదగిరిగుట్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు.ఈ పత్రికను ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ కోసం ప్రాణాలర్పించి, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశం ఉద్యమకారుల సంక్షేమం, 250 చదరపు గజాల స్థలము 25వేల రూపాయల పింఛన్ వారికి ఇచ్చిన హామీల అమలు కోసమే ఈ యాదగిరిగుట్ట కార్యక్రమం తలపెట్టామన్నారు. ఉద్యమకారులంతా పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఎస్కే చాంద్,బందెల రాములు,రెబ్బాసు రాములు,మండల అధ్యక్షులు నోముల శంకర్,ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, మండల నాయకులు చిందం లింగయ్య, గొలుసుల ప్రసాద్,మర్రి పరమేష్,ఏలూరి రవి, ఎండి అజార్,యాదాసు లక్ష్మణ్,ఆవుల నరేందర్, నంగునూరి విజయ్, బోయ సైదులు,కైరంకొండ సంతోష్,డాక్టర్ నకిరేకంటి అశోక్,డాక్టర్ కొండ మల్లేష్ గౌడ్, మందడి రవీందర్ రెడ్డి, మద్దిగల నర్సింహ,నక్క శంకరయ్య,ఎండి ఇమామ్,గడ్డం యాదగిరి, నర్రా అందాలు, శివరాత్రి లక్ష్మమ్మ,భీంపాక ఉమా, వంగాల యాదయ్య,జెట్టి శివప్రసాద్,ఆవుల లక్ష్మీనారాయణ,గర్దాస్ కరుణాకర్,రాస వెంకటేశం,లెంకల సత్యం, ఆళ్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో ఘనంగా గణనాధుని పూజ, అన్నదాన కార్యక్రమం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 22 న్యూస్ :**



ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 పరిధిలోని 2దీఎఖ 119 బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ ఇన్‌చార్జ్ అండ్ కోఆర్డినేటర్ ధరావత్ స్వామి నాయక్, వి. బాలునాయక్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 యూత్ అధ్యక్షులు వరికుప్పల శివ, తెలంగాణ రాష్ట్ర స్టేట్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు సార్ల రవి, దేరింగుల వంశీ తదితరులు పాల్గొన్నారు.అలాగే కమిటీ సభ్యులు వి. నాగ నాయక్, ఆర్. రవి నాయక్, కె. శ్రీను నాయక్, కె. రాజేష్ నాయక్, కె. బాలు నాయక్, బి. మల్లీ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. గణనాధుని పూజా కార్యక్రమానికి, అన్నదాన కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ప్రసాదం, అన్నదానం అందించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది.

## కాంగ్రెస్ నాయకులు పోలు పాపి రెడ్డి అనారోగ్యంతో మృతి

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 23: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం నిదాన పల్లీ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్త నర్సిరెడ్డి మేనమామ పోలు పాపి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్ మోహన్ వారి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారితోపాటు మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి, జినుకల ప్రభాకర్,గంగుల రాజి రెడ్డి,రామిని రమేష్,ఎండి అక్రమ్,గొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

**నాగల్‌గిద్దలో రూ.45 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్ ,నాగల్‌గిద్ద, సెప్టెంబరు 22:**



నాగల్‌గిద్ద మండల పరిధిలోని పలు గ్రామాల్లో రూ.45 లక్షల ఎమ్‌జీఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఇరాక్‌పల్లి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధితో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని ఆయన తెలిపారు.అనంతరం మావినెల్లి గ్రామంలో రూ.10 లక్షల ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న మహిళా సమైక్య భవనం, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక స్వావలంబనకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సక్రూ నాయక్ తండాలో రూ.30 లక్షలతో నిర్మించిన పీడబ్ల్యూడీ రోడ్డు కల్వర్టు బ్రిడ్జిని ఎమ్మెల్యే ప్రారంభించారు. వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం లేకుండా తండా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సర్పంచులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం అభివృద్ధి పనులతో పాటు

# గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 22:**

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేసి, వచ్చే ఏప్రిల్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. కాళేశ్వరంలోని దేవస్థానంఈవోకార్యాలయంలో మంగళవారం ఆయన రెవెన్యూ, పోలీస్, అటవీ,దేవాదాయ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పీఆర్, విద్యుత్తు, ఆర్ డబ్ల్యు ఎఎస్, ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా రాజీపడరాదని స్పష్టం చేశారు. దేవుడి నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్ల అంచనా వ్యయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుష్కరాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి సేకరణతో పాటు ఇతర అనుమతుల ప్రక్రియను అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని కోరారు. పనుల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ అధికారులు కాళేశ్వరంలోనే ఉంటూ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల పురోగతిని కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైన సమన్వయం చేయాలని సూచించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి కాళేశ్వరం క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత పెంచాలని మంత్రిశ్రీధర్‌బాబుపిలుపునిచ్చారు. అంతకు ముందు ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అంతరం ఈఓ కార్యాలయంలో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న పనులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరి, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,ఉపాధిహామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ దండు రమేష్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, దేవాలయ శిల్పి స్థపతి బాలసుబ్రహ్మణ్యం, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతగాని తిరుమల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఆర్ అండ్ బి, ప్రణాళిక, ఆర్కి టెక్చర్ సూర్య నారాయణ మూర్తి, సర్పంచ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభను జయప్రదం చేయండి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 22:**




ఈనెల 27వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలో జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 3వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పుట్టి సంజీవ్ కుమార్, యం.ఏ. ఖైసర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలు, అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు తదితర అంశాలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు, జర్నలిస్ట్ మిత్రులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## చదువుకున్న యువకుడు ప్రకృతి వైపు..

# ఎద్దు గానుగ నూనెతో ఆరోగ్య సేవ

**సమాజంలో అవగాహన కోసం సాయి కృషికి అభినందనలు..ఎస్కే చాంద్**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే సెప్టెంబర్ 23:రామన్నపేట,ప్రతినిధి**



డిగ్రీలు చదివి ఉద్యోగాల వెంట పడకుండా సమాజంలో ఆరోగ్యంపై అవగాహన కలిగించడం కోసం సహజసిద్ధంగా ఎద్దు గానుగ నూనెను తయారు చేస్తున్న యువకుడు ఆవుల సాయికుమార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ అభినందించారు. రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ ఎద్దు గానుగ నూనె స్టాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్కే చాంద్ మాట్లాడుతూ.. నేటి యువత కెమికల్ తో కూడిన రిఫైన్డ్ ఆయిల్ వాడి అనారోగ్యం పాలవుతున్న తరుణంలో, చదువు కున్న యువకుడు ఆవుల సాయి సొంతంగా ఎద్దు గానుగ ఏర్పా టు చేసి 100% స్వచ్ఛమైన గానుగ,నువ్వుల, వేరుశనగ,కొబ్బరి నూనెలను అందించడం అభినందనీయమన్నారు. రామన్నపేట ప్రజలు ఇలాంటి యువ వ్యాపారవేత్తలను ఆదరించి,ఆరోగ్యకరమైన నూనెలను వాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు జెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ చెంచల శ్రీనివాస్ మృతి


**భౌతికకాయాన్ని సందర్శించే నివాళులర్పించిన వేద పార్టీల నాయకులు**

**సూర్యాపేట, సెప్టెంబర్ 22 (మీడియా టుడే) :**



సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ చెంచల శ్రీనివాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం మరణించారు. చెంచల శ్రీనివాస్ జమ్మిగడ్డ నుంచి పలుమార్లు కౌన్సిలర్ గా సూర్యాపేట మున్సిపల్ పాలకవర్గంలో పని చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నాడు.కాంగ్రెస్ పార్టీలో సైతం విశేష సేవలు అందించి పార్టీ ఏ కార్యక్రమాన్ని ఇచ్చిన విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన సతీమణి చెంచల మణిలత 20వ వార్డు కౌన్సిలర్ ఉన్నారు. ఆయన అకాల మరణంతో సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన భౌతికకాయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పట్టన కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మాజీ టూరిజం చైర్మన్ పటేల్ రమేషడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాదితో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్లు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకొని దైర్యం చెప్పారు.

## ఘనంగా సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి కళ్యాణం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**

స్థానిక విఘ్నేశ్వర ఆలయంలో 51వ వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తెల్లవారుజాము నుండి ఆలయంలో విశేష పూజలు ప్రారంభమయ్యాయి. స్వామి వారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, భారీ గజమాలలతో అలంకరించారు. అనంతరం లోక కల్యాణార్థం భక్తుల సమక్షంలో లక్ష్మీ గణపతి హోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ హోమాలను వైభవంగా జరిపించారు. వేద పండితులు కొడవటికంటి ప్రవీణ్ శర్మ, దాములూరు రవి శర్మల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి కల్యాణ తంతును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ తిరునగర్ శ్రవణ్,పద్మజ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణ మహోత్సవానికి పట్టణ నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.


# శివార్ వెంకటాపూర్ రైతుల గోస

**10 ఏళ్లుగా రికార్డు తప్పు పట్టులో చిక్కుకున్న సర్వే నంబర్లు**

**సాగు మాదే రికార్డు పక్క ఊర్లో - ఎర్రవల్లికి మారిన శివార్ వెంకటాపూర్ భూములు**

**మంత్రి వివేక్ కు మొరపెట్టుకున్న రైతన్నలు - కలెక్టర్ కు ఆదేశాలు ఇస్తానని హామీ**

**మర్కుక్ సెప్టెంబర్ 22 మీడియా టుడే**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు తమ భూ సమస్యపై రాష్ట్ర కార్మిక, ఉపాధి, కర్మాగారా,గనుల శాఖ మంత్రి డా.జి. వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు.

**2016-17 నుండి ఎర్రవల్లి రికార్డులోకి బదిలీ:**

తమ గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 38, 41, 47, 48, 85, 86, 88, 89, 100, 101, 162 లకు చెందిన భూములు 2015-16 వరకు తమ గ్రామ శివారులో,తమ గ్రామ రెవెన్యూ రికార్డులోనే ఉన్నాయని మంత్రి డా.జి. వివేక్ వెంకటస్వామికి రైతులు తెలిపారు.అయితే 2016-17 సంవత్సరం నుండి ఆ సర్వే నంబర్లను తమ గ్రామ రికార్డు నుండి తొలగించి ఎర్రవల్లి గ్రామ రికార్డులోకి బదిలీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**సాగు మాదే రికార్డు వేరే చోట..**

ఆ భూముల్లోనే ఇప్పటికీ తాము వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, కానీ రికార్డుల్లో ఎర్రవల్లి గ్రామంలోకి మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు పేర్కొన్నారు.


**మంత్రి సానుకూల స్పందన:**

తమ సర్వే నంబర్లను తిరిగి తమ గ్రామ రికార్డుకు,నక్షా పటమునకు మార్పించి, భూముల సరిహద్దులను చూపించేలా చర్యలు తీసుకోవాలని రైతులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు.వారి సమస్యను పరిశీలించి సర్వే నంబర్లను తిరిగి శివార్ వెంకటాపూర్ గ్రామ రికార్డులోకి నక్షా పటంలోకి మార్చేలా సరిహద్దులు చూపించేలా చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

**మరొకరికి గాయాలు.. కేసు నమోదు చేసి దర్యాప్తు**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**



లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరొకరికి గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ముసలిమడుగు గ్రామానికి చెందిన గడ్డం సత్యం (55) తన మోటార్‌సైకిల్‌పై వెనుక పవన్‌కుమార్ ను కూర్చోబెట్టుకుని లక్ష్మీపురం వైపు వెళ్తుండగా, మధ్యాహ్నం సుమారు 2.15 గంటలకు నయారా బంక్ వద్దకు చేరుకున్నారు.అదే సమయంలో ఎదురుగా వస్తున్న లారీని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ సత్యం ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో సత్యం బైక్‌తో సహ లారీ టైర్ కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక కూర్చున్న పవన్‌కుమార్‌కు గాయాలయ్యాయి.మృతుడి కుమారుడు గడ్డం ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డీసీసీ అధ్యక్షుడికి సన్మానాల వెల్లువ

**చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు**

**నారాయణఖేడ్, సెప్టెంబరు 22:**



సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డికి మంగళవారం సన్మానాల వెల్లువ కొనసాగింది. నారాయణఖేడ్‌లోని ఆయన నివాసం ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి నియోజక వర్గంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల బాధ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు వరుసగా సన్మాన కార్యక్రమాలు కొనసాగాయి. చంద్రశేఖర్‌రెడ్డి నియామకంపై కార్యకర్తలు ఉత్సాహంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమం సందర్భంగా ఆయన నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# 11,289 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు

**కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**అనంతగిరి సెప్టెంబర్ 22 మీడియా టుడే**



అనంతగిరి మండల పరిధిలో 11,289 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. మంగళవారం అనంతగిరి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా వివిధ వర్గాలకు ప్రయోజనం కల్పిస్తున్నట్లు వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులైన కుటుంబాలకు రేషన్ సరుకులతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాకర్, మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, చుండూరి వెంకటేశ్వర్లు, బుర్ర నరసింహారెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా విద్యానగర్ లో వైభవంగా గణపతి హోమం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 22 :



వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ విద్యానగర్ లో గజానంద్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు, చిన్నారులు గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. నిత్య భజనలు , అర్చనలు, హారతి సేవలు, అన్నప్రసాద వితరణ, పల్లకి సేవ, అల్పాహార వితరణ, దీపాలంకరణ సేవ మొదలగు సేవలు బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 9 వ రోజు నిత్య పూజ అనంతరం విఘ్నాధిపతి గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. పూజారి విష్ణుమా చారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం గణనాథుడి సేవలో భాగంగా నిర్వహించిన వినాయక హోమం కార్యక్రమంలో పసుపులేటి రాజేశ్వరరావు పద్మ ,గౌరిశెట్టి రమేష్ లత , చామ ఆంజనేయులు శైలజ , ఉదయా కర్ రమాదేవి , ఎస్ మహేందర్ రమ , బండారి అనిత మరియు అధిక సంఖ్యలో మహిళా భక్తులు చిన్నారులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫీజు విషయంలో గొడవ..

### ఇంటి నుంచి వెళ్లి భర్త అదృశ్యం

- భార్యతో వాగ్వాదం అనంతరం బైక్‌పై బయటకు వెళ్లిన చంద్రశేఖర్
- భార్య ఫిర్యాదుతో కేసు నమోదు.. ఆచూకీ కోసం ఉప్పల్ పోలీసుల దర్యాప్తు

మీడియా ప్రతినిధి, ఉప్పల్, సెప్టెంబర్ 22:



ఉప్పల్ చిలకానగర్‌లో స్కూల్ ఫీజు విషయంలో భార్యతో వాగ్వాదం అనంతరం ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చిలకానగర్‌కు చెందిన బుదోజు చంద్రశేఖర్ (40) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సెప్టెంబర్ 21న ఉదయం 10 గంటల సమయంలో భార్యతో వాగ్వాదం అనంతరం ఏపీ 13 క్యూ 6552 నంబర్ గల బైక్‌పై ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో చంద్రశేఖర్ భార్య బుదోజు రీటా ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చంద్రశేఖర్ ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా గణపయ్యకు ముగింపు పూజలు..

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 22



ఉప్పుగూడలోని సరిత టెక్స్‌టైల్స్ షోరూమ్ వద్ద కొలువుదీరిన 'చిన్ని బొజ్జ గణపయ్య' ముగింపు పూజలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. గుండ్లపల్లి చంద్రమోహన్, జి. సరిత, శ్రేయల ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న స్వామివారికి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణాహుతి, ముగింపు పూజలు నిర్వహించారు. నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని షోరూమ్ ఎదుట భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ వితరణలో ఉప్పుగూడ, హనుమాన్ నగర్, దానయ్య నగర్, ఛత్రినాక, అంబికా నగర్, హనుమాన్ నగర్ ఫేజ్-2 తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం రాత్రి 9 గంటలకు వివిధ రకాల పూలతో నయనానందకరంగా అలంకరించిన ప్రత్యేక వాహనంలో స్వామివారి నిమజ్జన శోభాయాత్ర ప్రారంభమైంది. బాజాభజంత్రీలు, చిన్నారుల కేరింతలు, "జై బోలో గణేష్ మహారాజ్ కీ జై", "గణపతి బప్పా మోరియా.. అగలే బరస్ తూ జల్దీ ఆ" నినాదాల మధ్య ఊరేగింపు కోలాహలంగా సాగింది. జల్పల్లి చెరువుకు చేరుకుని గణనాథుడిని ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుండ్లపల్లి షణ్ముఖ్, కాలే అమర్‌నాథ్, కాలే స్రవంతి, కాలే వర్షన్, కాలే వికాస్ వర్ధన్, కాలే వంశీక, కందడి అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం..

### గ్రామ సర్పంచ్ రాజు,ఉప సర్పంచ్ జయరాజు



జగదేవపూర్: సెప్టెంబర్ 22 ,(మీడియా టుడే)
అంగన్వాడి కేంద్రాలలోనే పౌష్టికాహారం అందుతుందని గ్రామ సర్పంచ్ రాజు,ఉప సర్పంచ్ సాతెల్లి జయరాజు అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం లోని లింగారెడ్డి పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు,ఉప సర్పంచ్ సాతెల్లిజయరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం అందుతుందన్నారు. పౌష్టికాహారం తోనే తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఆరేళ్ల లోపు పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్ వాడి ద్వారా వచ్చే పౌష్టికారం గర్భిణీ స్త్రీలు తప్పకుండా తీసుకోవాలని పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, వి వో శ్రీమతి అంగన్వాడీ టీచర్ బిమిరే సుజాత, హెల్పర్ నరసమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దామరకుంటలో 150 ఎకరాలు ఆన్‌లైన్‌లో మాయం

### దిక్కుతోచని స్థితిలో రైతులు

మర్కుక్ సెప్టెంబర్ 22



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో రైతులకు వింత సమస్య ఎదురైంది. భూములు ఉన్నాయి సాగు చేసుకుంటున్నారు. కానీ ఆన్ లైన్ రికార్డుల్లో మాత్రం లేవు.గ్రామంలోని 30వ సర్వే నంబర్ కు సంబంధించిన సుమారు 150 ఎకరాల భూమి వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచే తమ భూముల వివరాలు ఆన్ లైన్ లో కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. తమ వద్ద పాత రికార్డులు, పట్టా ఆధారాలు ఉన్నప్పటికీ ఆన్ లైన్ లో వివరాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆన్ లైన్ లో భూమి వివరాలు లేకపోవడంతో కొనుగోలు, అమ్మకాలు, రికార్డుల సవరణ, రుణాల మంజూరు వంటి లావాదేవీలకు ఆటంకం కలుగుతోందని రైతులు చెబుతున్నారు.కావున సంబంధిత అధికారులు స్పందించి సుమారు 150 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న భూములను తిరిగి ఆన్ లైన్ లో నమోదు చేయాలని రైతులు కోరుతున్నారు. తమ సమస్యను త్వరగా పరిష్కరించి తమ భూ హక్కులను కాపాడాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో సంచలన మలుపు

**అధికారుల నిర్లక్ష్యంతో 113 ఎకరాలు విలీనం**

**పాత నక్షా మార్చి అన్యాయం చేశారు - శివారు వెంకటాపూర్ రైతుల ఆందోళన**



మర్కుక్, సెప్టెంబర్22, మీడియా టుడే
మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో గల 388 ఎకరాల భూమిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ పరిధిలో రెవెన్యూ అధికారులు ఐదవ రోజు సర్వేను ముమ్మరం చేశారు.ఏడీ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సేవ్య నాయక్ సమక్షంలో, మర్కుక్ ఎమ్మార్వో సరిత క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. ఈ సర్వేలో సంచలన విషయం బయటపడింది. ఫీల్డ్ లో సర్వే జరుగుతుండగానే శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు అక్కడికి చేరుకుని తమ ఆవేదనను అధికారుల ముందు వెల్లబుచ్చారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణం - 113 ఎకరాలు 325లో విలీనం**

శివారు వెంకటాపూర్ గ్రామ రైతులు ఆరోపిస్తూ అప్పట్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్లే మా గ్రామానికి చెందిన 113 ఎకరాల భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో విలీనం చేశారు. దీంతో మా గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయామని అని ఆవేదన వ్యక్తం చేశారు.పాత నక్షా ప్రకారం తమ భూమి సర్వే నంబర్లు 38, 41, 47, 48, 85, 86, 88, 89, 100, 101, 162 ఈ సర్వే నంబర్లు ఉండేవని, ఈ సర్వే నంబర్ల భూమిని ఎర్రవల్లి 325లో కలపడం వల్లే 388 ఎకరాలు అయిందని, నిజానికి ఎర్రవల్లికి ఉండాల్సింది 250 ఎకరాలు మాత్రమేనని రైతులు స్పష్టం చేశారు.

**పాత రికార్డులు మాయం - న్యాయం చేయాలని డిమాండ్**

అంతకు ముందున్న తమ గ్రామ సర్వే నంబర్లు కూడా ఇప్పుడు రికార్డుల్లో లేవని, పాత నక్షాలు, రికార్డులను మార్చి తమకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. తమ వద్ద ఉన్న పాత రికార్డులను, పాత నక్షాను మీడియా ముందు చూపించి ఆధారాలుగా చూపారు.తాజాగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో తాము కోల్పోయిన సర్వే నంబర్లను తిరిగి తమ గ్రామమైన శివారు వెంకటాపూర్ శివారులో విలీనం చేయాలని, తమకు న్యాయం చేయాలని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వాన్ని, రెవెన్యూ అధికారులను వేడుకున్నారు.

**పుష్కరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదించిన అవసరమైన**

# రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 22:

పుష్కరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదించిన నూతన తీర్థాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనకు అవసరమైన రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిరోంచ--కాటారం ప్రాంతంలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.సిరోంచ బ్రిడ్జి నుంచి ప్రధాన ఘాట్ వరకు సుమారు 2 కిలోమీటర్లు,సరస్వతీ ఘాట్ నుంచి పక్షి తీర్థం వరకు 0.8 కిలోమీటర్ల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఐదు తీర్థాల ప్రతిపాదిత స్థలాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, రహదారి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.అనంతరం ఆది ముక్తేశ్వర దేవాలయం నుంచి సరస్వతీ ఘాట్ వరకు భూసేకరణ పూర్తయిన శాశ్వత రహదారి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు సిరోంచ బ్రిడ్జి సమీపంలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం కేటాయించిన ప్రాంతాన్ని కూడా అదనపు కలెక్టర్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. రీసర్వే పనులపై పరిశీలన అనంతరం కన్నెపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనులను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, మండల సర్వేయర్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్కుక్ లో ఘనంగా మండల స్థాయి యువ టూరిజం క్లబ్ పోటీలు



మర్కుక్ ,సెప్టెంబర్ 22, మీడియా టుడే

విద్యార్థుల్లో చరిత్ర, సంస్కృతి, పర్యాటకం--పర్యావరణంపై అవగాహనకు తెలంగాణ ప్రభుత్వం--పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మర్కుక్ మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయం మండల విద్యాధికారి శ్రీ వెంకట్ రాములు ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి యువ టూరిజం క్లబ్ (వైటీసీ) పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ మర్కుక్ వేదికగా మధ్యాహ్నం 1:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థుల్లో పర్యాటక రంగం, తెలంగాణ చరిత్ర--సంస్కృతి, స్థానిక వారసత్వం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా వివిధ పోటీలను నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాసరచనలో 'టూరిజం – స్థానిక సాంస్కృతిక వారసత్వం', చిత్రలేఖనంలో 'పర్యావరణ పరిరక్షణ – పర్యాటక ప్రదేశాలు', క్విజ్‌లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటక రంగం, ఫొటోగ్రఫీలో స్థానిక వారసత్వ ప్రదేశాలు వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శ్రీ విక్రమ్ హాజరై విద్యార్థులను అభినందించారు. మండల విద్యాధికారి శ్రీ పి. వెంకట రాములు పోటీలను పర్యవేక్షిస్తూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి జిల్లాస్థాయి పోటీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో జడ్.పి.హెచ్.ఎస్ పాములపర్తి, జడ్పీహెచ్ఎస్ దామరకుంట, జడ్.పి.హెచ్.ఎస్ మర్కుక్ పాఠశాల విద్యార్థులనుఎంపిక చేసి పంపనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు, శ్రీ వెంకటేశం ,"జిల్లా నోడల్ ఉపాధ్యాయులు రాజి రెడ్డి , వైజైన్ రెడ్డి , గణేష్,మల్లేశం వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి ,తుమ్మ కుమార్ , మున్నయ్య వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని పాల్గొన్నారు.

# మా భూమిని కబ్జాదారుల నుంచి కాపాడండి

**సర్వే నంబర్ 220/4లో 19 ఎకరాల 20 గుంటల భూమిపై వివాదం**

**1986 నుంచి కొనుగోలు పత్రాలు ఉన్నాయని బాధితుల వెల్లడి**

**మాకు న్యాయం చేయండి ..బాధిత దంపతుల వేడుకోలు**



ములుగు ( మల్లంపల్లి) సెప్టెంబర్ 21 (మీడియా టుడే)
ములుగు మండలం ఏసునగర్ శివారులోని తమ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు, మైనింగ్‌కు సంబంధించిన వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ బత్తోజు పద్మ నరసింహాచారి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు సంబంధించిన భూమిలోకి తామే వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. భూమికి సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు తమను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, పోలీసు అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**సర్వే నంబర్ 220/4లో భూమి**

బాధితురాలు బత్తోజు పద్మ తెలిపిన వివరాల ప్రకారం.. ఏసునగర్ శివారులోని సర్వే నంబర్ 220/4లో 30 ఎకరాల భూమిని తాము కొనుగోలు చేసినట్లు తెలిపారు.అందులో 10 ఎకరాల భూమిని విక్రయించగా ప్రస్తుతం తమ వద్ద 19 ఎకరాల 20 గుంటల భూమి మిగిలి ఉందన్నారు.ఈ భూమికి సంబంధించి తమ వద్ద కొనుగోలు పత్రాలు,ఇతర సంబంధిత రికార్డులు ఉన్నాయని తెలిపారు.అయితే కొందరు ప్రైవేట్ వ్యక్తులు,మైనింగ్‌కు సంబంధించిన వ్యక్తులు తమ భూమిపై హక్కు ఉన్నట్లుగా వ్యవహరిస్తూ తమను భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

**తమకు వ్యతిరేకంగా పత్రాలు సృష్టించారని ఆరోపణ**

తమ భూమి విషయంలో కొందరు తమకు వ్యతిరేకంగా పత్రాలు సృష్టించి,భూమి తమదేనంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పద్మ ఆరోపించారు.తాము కష్టపడి సంపాదించిన డబ్బుతో,కుటుంబ సభ్యుల సహకారంతో భూమిని కొనుగోలు చేశామని తెలిపారు.ప్రస్తుతం తమకు సంబంధించిన భూమిలోకి తామే వెళ్లలేని పరిస్థితి ఏర్పడటం బాధాకరంగా ఉందన్నారు.భూమిపై తమ హక్కులను కాపాడాలని అధికారులను కోరారు.

**పోలీసులకు ఫిర్యాదు చేసినా.. ఫెన్సింగ్ ఏర్పాటు**

భూమి వివాదంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బత్తోజు పద్మ తెలిపారు.వివాదం పరిష్కారమయ్యే వరకు ఇరువర్గాలు భూమిలోకి వెళ్లకూడదని పోలీసులు సూచించినట్లు పేర్కొన్నారు.తాము పోలీసుల సూచనను పాటిస్తూ భూమిలోకి వెళ్లకుండా ఉన్న సమయంలో కొందరు వ్యక్తులు తమ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని ఆరోపించారు.దీంతో తమ భూమిపై హక్కు ఉన్నప్పటికీ దానిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆందోళన**

భూమి వివాదం కారణంగా తమ కుటుంబ సభ్యుల్లో భయాందోళనలు నెలకొన్నాయని పద్మ నరసింహాచారి దంపతులు తెలిపారు.తమకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తమ భూమి విషయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని,తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**1986 నుంచి కొనుగోలు పత్రాలు ఉన్నాయంటున్న బాధితులు**

బత్తోజు నరసింహాచారి మాట్లాడుతూ తమ భూమికి సంబంధించి 1986 నుంచి కొనుగోలు పత్రాలు ఉన్నాయని తెలిపారు.అలాగే 2004లో కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన పత్రాలు కూడా తమ వద్ద ఉన్నాయని చెప్పారు. భూమికి సంబంధించిన అధికారిక రికార్డులు తమ వద్ద ఉన్నప్పటికీ కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి భూమిపై హక్కు కలిగినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

**రెవెన్యూ, పోలీసు అధికారులతో సంయుక్త విచారణ చేయాలి**

తమ భూమికి సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలించి, రెవెన్యూ రికార్డులు,రిజిస్ట్రేషన్ పత్రాలు,సర్వే వివరాలను సమగ్రంగా పరిశీలించాలని బాధితులు కోరారు.రెవెన్యూ అధికారులు,పోలీసు అధికారులు సమన్వయంతో విచారణ జరిపి భూమికి సంబంధించిన వాస్తవాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.ఎవరి వద్ద చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయో అధికారికంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

**ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వేడుకోలు**

తమ భూమి విషయంలో ఏర్పడిన వివాదాన్ని అధికారులు వెంటనే పరిష్కరించాలని బాధిత దంపతులు కోరారు.భూమిపై అక్రమంగా జోక్యం చేసుకునే ప్రయత్నాలను అడ్డుకుని,తమ హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.తమ కుటుంబానికి భద్రత కల్పించడంతో పాటు భూమిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని,జిల్లా అధికారులను,పోలీసు అధికారులను బత్తోజు పద్మ నరసింహాచారి దంపతులు విజ్ఞప్తి చేశారు.

# గురువులే భావితరాలకు మార్గదర్శకులు

**ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



చేవెళ్ల సెప్టెంబర్ 22 (మీడియా టుడే)

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అవినీతికి తావులేకుండా విద్యార్థులకు నిస్వార్థంగా సేవలందించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఎంతో కష్టపడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అనేక అవకాశాలు కల్పిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి విద్య అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్య, క్రీడలు తదితర రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. అనంతరం జిల్లా, మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, సర్పంచ్ గౌడిచెర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి ,ఎంపీడీవో బన్సీలాల్, ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంఈఓ పురం దాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో రమణారెడ్డి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 (మీడియా టుడే):**
గణేష్ ఉత్సవాల సందర్భంగా మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి, వేములపల్లి వంతెన వద్ద గణేశ విగ్రహ నిమజ్జన కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన భద్రత చర్యలపై పోలీసులకు, అధికారులకు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా, పరిశుభ్రమైన వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో నిర్వహించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ పిఎన్డి ప్రసాద్, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, వేములపల్లి ఎమ్మార్వో హేమలత, ఆర్ఐ మహేందర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, ఆర్‌డబి డిపార్ట్మెంట్, మున్సిపల్ డిపార్ట్మెంట్, మత్స్యశాఖ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిష్టాపన

**గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా**

**తొమ్మిదవ రోజు ఘనంగా కుంకుమ పూజ**

**ఏటూరునాగారం బస్టాండ్ ఆవరణలో భక్తిశ్రద్ధలతో పూజలు**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు**



**ములుగు జిల్లా ఏటూరునాగారం సెప్టెంబర్22(మీడియా టుడే)**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సేవా యువజన సంఘం వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిష్టాపన చేసి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యగారు ఎల్లాప్రగడ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సేవా యువజన సంఘం అధ్యక్షులు లింగాచారి, ఉపాధ్యక్షులు బండారి లక్కీ, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో బస్టాండ్ ఆవరణలో భక్తిమయ వాతావరణం నెలకొంది

## అక్రమ ఇసుక దందాకు చెక్..

**15 టన్నుల ఇసుక స్వాధీనం**

**- బిల్లులు లేకుండా ఇసుక నిల్వ.. వ్యాపారి అదుపులో**

**- తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించే యత్నం**



**మీడియా టుడే ప్రతినిధి, ఉప్పల్, సెప్టెంబర్ 22:**
రామంతపూర్‌లో బిల్లులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన సుమారు 15 టన్నుల ఇసుకను ఉప్పల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు శ్రీ చైతన్య హైస్కూల్ ఎదురుగా బహిరంగ ప్రదేశంలో ఇసుక నిల్వ చేసినట్లు సమాచారం అందింది. దీంతో పోలీసులు పంచులను పిలిపించి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఇసుక నిల్వ చేసిన వ్యక్తిని పోలీసులు బిల్లులు చూపించాలని కోరగా, ఎలాంటి బిల్లులు చూపించలేకపోయాడు. పంచుల సమక్షంలో విచారించగా అతను మహమ్మద్ బురాన్ ఏ జిల్లు (44), తండ్రి అలీ అహ్మద్, ఇసుక వ్యాపారి అని వెల్లడైంది. తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి ఉప్పల్ ప్రాంతంలోని నిరుపేదలకు అధిక ధరకు విక్రయించేందుకు నిల్వ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. అనంతరం వాంగ్మూలం-కమ్-స్వాధీన పంచనామా నమోదు చేసి సుమారు 15 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని తదుపరి చర్యలు చేపట్టారు.

## గ్రామ పంచాయతీ లకు స్ఫూర్తిగా నిలుస్తున్న తడిహత్నూర్ పంచాయతీ

**ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం**

**సర్పంచు దిలీప్ రాథోడ్ పనితీరు పై ప్రశంశలు**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు 22**
ప్రజల సమస్యే మా సమస్య, పరిష్కారమే మా లక్ష్యం" అనే నినాదంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రతి ఒకరి మన్ననలు పొందుతున్నారు తడిహత్నూర్ సర్పంచ్ దిలీప్ రాథోడ్ ఆదిలాబాద్ జిల్లా లోని మారుమూల గ్రామ పంచాయతీ అయిన కూడా విద్యావంతుడుగా ఉన్న దిలీప్ రాథోడ్ ను ఇక్కడి గ్రామ పంచాయతీ ప్రజలు గత సర్పంచు ఎన్నికల్లో సర్పంచిగా గెలిపించారు. హైదరాబాద్ లో స్థిర పడ్డ దిలీప్ రాథోడ్ తన గ్రామ పంచాయతీ కి ఏదో చేయాలన్న తపనతో సర్పంచిగా పోటీ చేసి గెలుపొందారు. ప్రతి రోజు ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు వింటూ పరిష్కార మార్గం చూపుతూ జిల్లాలోని ఇతర ప్రాంతాల పంచాయతీ సర్పంచులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ లో ప్రతి మంగళ వారం ప్రజా వాణి కార్యక్రమం ఏర్పాటు చేసి పంచాయతీ వ్యాప్తంగా ఉన్నా ప్రజలు ప్రజా వాణి లో సమస్యలపై అర్జీలు అందించేవిధంగా ఏర్పాటు చేశారు. ప్రజా వాణి సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, పాల్గొనే విధంగా చర్యలు చేపట్టి సమస్యలకు అక్కడే మార్గాలు చూపిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని దిలీప్ రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్యం, అంగన్‌వాడీ, రేషన్ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది, రేషన్ డీలర్ జాదవ్ బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ రాథోడ్ మోతీరాం, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో ఘనంగా గణపతి మహా అన్నదాన కార్యక్రమం

**దమ్మపేట, మీడియా టుడే, సెప్టెంబర్ 22:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, మొద్దులగూడెం గ్రామంలోని ఎస్టీ కాలనీలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై, అన్నదానాన్ని ప్రారంభించారు. ముందుగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామానికి భక్తులు, గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్టీ కాలనీ యువత, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు స్వర్ణాల అయ్యప్ప మాట్లాడుతూ, ప్రతి ఏటా ఇలాగే భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు.

# వరంగల్ విమానాశ్రయానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

**పోరాటాల గడ్డ వరంగల్‌కు పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి ప్రతిబింబించాలి**

**ఒక కులానికే కాదు.. బహుజన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడికి గౌరవం ఇవ్వాలి**

**తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్**



**ములుగు( మల్లంపల్లి) సెప్టెంబర్ 21 (మీడియా టుడే)**
వరంగల్ అంటేనే పోరాటాల గడ్డ అని, ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఎన్నో చారిత్రక పోరాటాలకు ఈ నేల వేదికగా నిలిచిందని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అలాంటి చారిత్రక పోరాటాల గడ్డపై ఏర్పాటు చేస్తున్న విమానాశ్రయానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పాపన్న గౌడ్ ఒక కులానికే పరిమితమైన నాయకుడు కాదు**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను కేవలం గౌడ కులానికి చెందిన నాయకుడిగా మాత్రమే చూడకూడదని అన్నారు. అణగారిన, వెనుకబడిన, బహుజన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం పోరాడిన యోధుడిగా ఆయనను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పిస్తూ, పాలనలో ప్రజలకు భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు.

**బహుజన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక**
సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని అన్నారు. అధికారం కొద్దిమందికే పరిమితం కాకుండా సాధారణ ప్రజలకు కూడా పాలనలో భాగస్వామ్యం ఉండాలనే ఆలోచనకు ఆయన పోరాటం ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. అందుకే పాపన్న గౌడ్ చరిత్రను ఒక కులం చరిత్రగా కాకుండా బహుజనుల చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

**పోరాటాల గడ్డకు పోరాట యోధుడి పేరు**
వరంగల్‌కు చారిత్రకంగా పోరాటాల గడ్డగా ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. కాకతీయుల కాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు అనేక చారిత్రక పోరాటాలకు ఈ ప్రాంతం వేదికగా నిలిచిందన్నారు. అలాంటి వరంగల్ గడ్డపై నిర్మిస్తున్న విమానాశ్రయానికి ప్రజల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టడం సముచితమని అన్నారు.

**విమానాశ్రయానికి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి**
వరంగల్ విమానాశ్రయానికి లి"సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విమానాశ్రయం"లిగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పేరు పెట్టడం ఒక కులానికి ఇచ్చే గౌరవం కాదని, తెలంగాణలోని బహుజన వర్గాల పోరాట చరిత్రకు, ప్రజల ఆత్మగౌరవానికి ఇచ్చే గౌరవమని స్పష్టం చేశారు.

**భావితరాలకు పాపన్న పోరాట చరిత్ర తెలియాలి**
నేటి యువతకు సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర, ఆయన పోరాట లక్ష్యాలు, ప్రజల కోసం చేసిన కృషి గురించి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమైన ప్రజా ప్రదేశాలకు ఆయన పేరు పెట్టడం ద్వారా ఆయన చరిత్రను భావితరాలకు మరింత విస్తృతంగా పరిచయం చేయవచ్చని తెలిపారు.

**ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకోవాలి**
వరంగల్ విమానాశ్రయానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని తోటకూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఇది కేవలం విమానాశ్రయానికి పేరు పెట్టే అంశం మాత్రమే కాదని, ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం పోరాడిన చారిత్రక యోధుడికి ఇచ్చే గౌరవంగా చూడాలని అన్నారు.
్య"పాపన్న గౌడ్ ఒక కులానికి మాత్రమే చెందిన నాయకుడు కాదు.. బహుజన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం పోరాడిన యోధుడు. అలాంటి మహనీయుడి పేరు పోరాటాల గడ్డ వరంగల్ విమానాశ్రయానికి పెట్టడం తెలంగాణ చరిత్రకు ఇచ్చే గౌరవం."" అని తోటకూరి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# కొండాపూర్ వినాయక మండపంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



**చిగురుమామిడి మండల రిపోర్టర్**
**మీడియా టుడే, సెప్టెంబర్ 22 :**
చిగురుమామిడి మండలంలోనికొండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొండాపూర్ గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసిన ఈ వినాయక మండపానికి రావడం చాలా సంతోషంగా ఉంది. గణపతి బప్పా ఆశీస్సులతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలి, పాడి పంటలు బాగా పండాలి, రైతులు సంతోషంగా ఉండాలి అని గణనాథుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం. ముఖ్యంగా యువతకు ఉపాధి, మహిళలకు స్వయం ఉపాధి, రైతులకు భరోసా కల్పిస్తున్నాం. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. వినాయక చవితి ఉత్సవాలు, ప్రశాంతంగా, భక్తి పారవశ్యంతో జరుపుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలందరూ సహకరించాలి" అని మంత్రి పేర్కొన్నారు. మండప నిర్వాహకులు మంత్రికి శాలువాతో సన్మానం చేశారు., ఈ పూజా కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ చెట్టు మల్ల రవీందర్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్కరాజు, కేడదం లింగమూర్తి, గ్రామ వార్డు సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు

# మల్లంపల్లి మండల ఏర్పాటుపై కాంగ్రెస్ నేతలవి వాస్తవ విరుద్ధ వ్యాఖ్యలు

**2023లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాథమిక గెజిట్ జారీ చేసింది: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్**

**మల్లంపల్లి సెప్టెంబర్ 21 (మీడియా టుడే )**
మల్లంపల్లి మండల ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ నాయకులు చరిత్రను వక్రీకరించి మాట్లాడటం సరికాదని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ అన్నారు. మండల సాధన కోసం ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు చేసిన పోరాటాలను గౌరవించాల్సిందేనని తెలిపారు. 2023 సెప్టెంబర్ 23న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లి మండల ఏర్పాటుకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి, కొత్త రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేసే ప్రక్రియను అధికారికంగా ప్రారంభించిందన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించేందుకు కూడా అవకాశం కల్పించినట్లు తెలిపారు. 2024 నవంబర్ 28న తుది గెజిట్ వెలువడగా, మల్లంపల్లి, రామచంద్రాపురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని పది గ్రామాలతో మండలం ఏర్పాటైనట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాథమిక గెజిట్ ఇచ్చిన సమయంలో



కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకోవడంతో పాటు, అసెంబ్లీలో మంత్రి సీతక్క అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ఇప్పుడు మండలాన్ని తామే సాధించినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మండల అభివృద్ధికి నిధులు కేటాయించి కార్యాలయాలు, రోడ్లు తదితర పనులు చేపడితే స్వాగతిస్తామని, అయితే ప్రస్తుత అభివృద్ధి పనులను చూపుతూ మండల ఏర్పాటు మొత్తం తమ ఘనతగా చెప్పుకోవడం సరికాదన్నారు. మల్లంపల్లి మండలం ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, ఇది ప్రజల చిరకాల ఆకాంక్ష అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, భవిష్యత్తులో మరిన్ని చేరికలు ఉంటాయని శ్రీనివాస్ అన్నారు. మండల అభివృద్ధిపై రాజకీయ ఆరోపణలకు బదులుగా అధికారిక ఉత్తర్వులు, నిధుల మంజూరు, పూర్తయిన పనుల వివరాలతో మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, మల్లంపల్లి టౌన్ అధ్యక్షుడు చీదర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మండల యువజన అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్, వార్డు సభ్యుడు ఎండీ పాషా, బీఆర్ఎస్ నాయకులు మెరుగు రాజు, యువజన నాయకుడు కుక్కల సంపత్, కట్ల గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల పరిశీలన

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 22:**



రాయికల్ పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణ పనులను మంగళవారం భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బోడుగం మోహన్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, డాక్టర్ తురగ రాజారెడ్డి, బండారు కమలాకర్ రావు, జిల్లా విద్యాపీఠం కార్యదర్శి కూర్మ పెద్ద మల్లారెడ్డి, గాజేంగి అశోక్, బొమ్మకంటి రాంగోపాల్, కడకుంట్ల ప్రభాకర్, మామిడాల లక్ష్మీనారాయణ, బిరుదరాజు సుభాష్ రాజు, చౌడారపు సతీష్, సింగు నరేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ కార్యక్రమానికి అవసరమైన సహకారం, తదుపరి కార్యాచరణపై చర్చించారు. విద్యా సేవకు చేయూతగా పాఠశాల అభివృద్ధి, భవన నిర్మాణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## శాంతియుతంగా నిమజ్జన శోభాయాత్రలు నిర్వహించాలి

**కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్**

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 22:**



శాంతియుతంగా వినాయక నిమజ్జన శోభాయాత్రలు నిర్వహించాలని, నిర్వహకులు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. రాయికల్ పట్టణ శివారు లోని వాగు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్,ఎస్పీ అశోక్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ నిర్వాహకులు అధికారులకు సహకరించాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. విద్యుత్ దీపాలు, పారిశుధ్య పనులు, క్రేన్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఆర్డీవో మధుసూదన్, డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, రూరల్ సిఐ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, తహసీల్దార్ నాగార్జున, ఎస్సై సుధీర్ రావు, ఎంపిడివో చిరంజీవి, ఆర్ఐ పద్మయ్య, మేనేజర్ వెంకటి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 22:**



రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు మండల స్థాయి ఎస్జిఎఫ్ పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పారిపెల్లి గంగాధర్ తెలిపారు. అండర్ 14 విభాగంలో మానస, అయాన్, ధనిష్, మణికంఠ, నిశాంత్, హర్షవర్ధన్, సారిక, శ్రీరామ్, రమేష్, ప్రణతిలు.... అండర్ 17 విభాగంలో అవంతిక, అమూల్య, అర్చన, రిషికేష్, రేయాన్, రాము, జస్వంత్, హర్షవర్ధన్, రోహిత్, ప్రేమ్ కుమార్, హర్షవర్ధన్ ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, తిరుమల, వనిత, పద్మజ, గంగాధర్, శ్రీకాంత్, యాస్మిన్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పూర్తి సమాచారంతో రావాలి

**మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి**

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 22:**




అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి అన్నారు. రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి సమీక్షా సమావేశం మండల ప్రత్యేక అధికారి అద్యక్షతన జరిగింది. ఇందులో శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. రామాజీపేట సర్పంచ్ మోహన్ మండలంలో ఇంకో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మైతాపూర్ సర్పంచ్ తలారి నాగమణి గ్రామంలో వ్యాక్సినేషన్ వేసేలా ఏర్పాట్లు చేయాలని, అల్లిపూర్ సర్పంచ్ గౌతమి కుక్క, కోతి కాటు మందులు గ్రామంలో అందుబాటులో ఉండేలా చూడాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తాట్లవాయి సర్పంచ్ మల్లేశం గ్రామసభలో అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. మూటపల్లి సర్పంచ్ సంగెం కీర్తన గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, సంఘ భవనం కావాలని సభ దృష్టికి తీసుకెళ్లారు. అల్యానాయక్ తండా సర్పంచ్ జ్యోతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని...ఉప్పుమడుగు సర్పంచ్ రోజ గ్రామంలో విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఎంపిడివో చిరంజీవి, తహశీల్దార్ నాగార్జున, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ శ్రీనివాసుల రెడ్డికి సుప్రీంకోర్టు ఊరట

**- అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు**
**- హైకోర్టు తీర్పును సవాలు చేసిన అధికారి**
**- తదుపరి విచారణ వరకు రక్షణ కల్పింపు**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22**
మహిళపై లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడి బలవంతంగా గర్భస్రావం చేయించారనే ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసుల రెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో తదుపరి విచారణ జరిగే వరకు ఆయనను అరెస్టు చేయవద్దని, ఎలాంటి బలవంతపు చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ నిర్వహించింది. కేసు నేపథ్యంలో ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణ వరకు పిటిషనర్‌కు తాత్కాలిక రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో శ్రీనివాసుల రెడ్డికి తక్షణ అరెస్టు భయం నుంచి ఉపశమనం లభించినట్లైంది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్ తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాసుల రెడ్డిపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సస్పెన్షన్ విధించింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ శ్రీనివాసుల రెడ్డి సుప్రీంకోర్టులో ప్రత్యేక పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కేసు వివరాలను పరిశీలించి తదుపరి విచారణ వరకు అరెస్టు చేయవద్దని పోలీసులను ఆదేశించింది. అలాగే పిటిషనర్‌పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా యథాతథ స్థితిని కొనసాగించాలని సూచించింది.కేసు విచారణ ఇంకా కొనసాగుతున్నందున ఆరోపణలపై తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది. సుప్రీంకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులతో కేసు తదుపరి విచారణపై ఆసక్తి నెలకొంది. ఈ వ్యవహారంలో అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసినట్లు న్యాయవర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం కేసుకు సంబంధించిన తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. అప్పటి వరకు శ్రీనివాసుల రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనుంది. కేసు పురోగతిపై న్యాయ, పోలీసు వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

# ద్విలింగ గుర్తింపుకు సమాన గౌరవం

**- అవగాహన పెంపే ప్రత్యేక దినం - హక్కులు, సమానత్వంపై దృష్టి**
**- వివక్ష నిర్మూలనకు పిలుపు - సమగ్ర సమాజ నిర్మాణమే లక్ష్యం**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22**
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23న ద్విలింగ దృక్పథ అవగాహన దినాన్ని నిర్వహిస్తారు. సమాజంలో ద్విలింగ వ్యక్తుల ఉనికి, వారి గుర్తింపు, హక్కులు, వారు ఎదుర్కొనే సవాళ్లపై అవగాహన పెంచడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం. సమానత్వం, గౌరవం, వివక్ష రహిత జీవనం ప్రతి మనిషి ప్రాథమిక హక్కులని గుర్తు చేస్తూ ఈ రోజు నిర్వహించబడుతోంది. వివిధ దేశాల్లో సామాజిక సంస్థలు, మానవ హక్కుల సంఘాలు, విద్యాసంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నాయి. సమాజంలో అనేక రకాల వ్యక్తిగత గుర్తింపులు, అనుభవాలు, జీవన విధానాలు ఉంటాయి. ప్రతి వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని గౌరవంతో వ్యక్తపరచుకునే స్వేచ్ఛ కలిగి ఉండాలి. అయితే కొందరు వ్యక్తులు ఇప్పటికీ అపోహలు, వివక్ష, సామాజిక నిరాకరణ వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక సందర్భాల్లో వారి భావాలు, అనుభవాలు, సమస్యలు గుర్తింపు పొందకుండా మిగిలిపోతున్నాయి. అందుకే ఈ దినోత్సవం సమాజంలో పరస్పర గౌరవం పెంపొందించడంపై దృష్టి సారిస్తుంది.అవగాహన లేకపోవడం వల్ల ఏర్పడే అపోహలు వ్యక్తుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కుటుంబం, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో కొందరు సామాజిక అడ్డంకులను ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతుంటాయి. ఈ నేపథ్యంలో సరైన సమాచారం ప్రజలకు చేరడం ఎంతో అవసరం. విద్యాసంస్థలు, సామాజిక వేదికలు, మాధ్యమాలు సమానత్వ విలువలను ప్రోత్సహిస్తే సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చు. మానవ హక్కుల పరిరక్షణలో సమాన గౌరవం అత్యంత కీలక అంశం. వ్యక్తి ఎలాంటి నేపథ్యం కలిగి ఉన్నా, ఎలాంటి వ్యక్తిగత గుర్తింపు కలిగి ఉన్నా చట్టం ముందు అందరూ సమానులే. వివక్ష, అవమానం, నిరాకరణ వంటి పరిస్థితులు లేకుండా ప్రతి వ్యక్తి తన జీవితాన్ని స్వేచ్ఛగా గడపగలగాలి. ఈ సూత్రాన్ని బలోపేతం చేయడంలో అవగాహన కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి.

# జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు




**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 22:**
రాయికల్ మండలం అల్లిపూర్ లో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి గ్రామంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఆయుర్వేద వైద్య విధానం, దాని విశిష్టత మరియు ప్రాచీన జీవనశైలి ప్రాముఖ్యతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలువురు ప్రముఖులు సూచించారు. అనంతరం శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా శిక్షకుల పర్యవేక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సూర్యనమస్కారాలు మరియు ప్రాణాయామం సాధన చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సునీత, సర్పంచ్ గౌతమి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఫార్మాసిస్ట్ జ్యోతి, ఆశ వర్కర్ లక్ష్మి, యోగా శిక్షకులు లింగమూర్తి, శ్రీధర్, సమత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, రాజశేఖర్, రాజన్న, శంకరయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశానికి తిరిగివస్తానన్న షేక్ హసీనా

**- 2026 డిసెంబర్ నాటికి పునరాగమనం లక్ష్యం - రాజకీయ పోరాటం కొనసాగిస్తానని స్పష్టీకరణ**
**- అవామీ లీగ్ పునర్నిర్మాణంపై దృష్టి**

**ఢాకా, సెప్టెంబర్ 22**
బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ప్రకటించారు. తాను ఎప్పుడు తిరిగి వెళ్తాననే అంశం కంటే ఏ విధంగా వెళ్తానన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తన పునరాగమనం శాంతియుతంగా, చట్టబద్ధమైన మార్గంలోనే జరగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. 2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు విధించిన మరణశిక్షను షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. ఆ తీర్పు రాజకీయ ప్రేరేపితమైందని, న్యాయసమ్మతమైనది కాదని ఆరోపించారు. తనపై కొనసాగుతున్న న్యాయ ప్రక్రియను ఆమె తీవ్రంగా విమర్శిస్తూ, అది రాజకీయ లక్ష్యాలతో నడిపిస్తున్న చర్యగా అభివర్ణించారు. తన నిష్క్రమణ అనంతరం ఏర్పడిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా పేర్కొన్న హసీనా, తనపై జరుగుతున్న విచారణను ప్రహసనంగా అభివర్ణించారు. రాజకీయ పోరాటంలో భాగంగా అవసరమైతే జైలుకు వెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువల కోసం తాను వెనుకడుగు వేయబోనని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న అవామీ లీగ్ పార్టీని పునర్నిర్మించడంపై దృష్టి సారిస్తానని చెప్పారు. పార్టీ శ్రేణులతో తిరిగి సంబంధాలను బలోపేతం చేసి రాజకీయంగా పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని భావిస్తున్నట్లు వివరించారు. ప్రజలతో మమేకమై పార్టీని మళ్లీ బలోపేతం చేయడం తన ప్రాధాన్య లక్ష్యమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణ కోసం కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని హసీనా వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల ప్రభావం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం బంగ్లాదేశ్ సమస్య మాత్రమే కాకుండా ప్రాంతీయ భద్రతకు కూడా సవాలుగా మారే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. అయితే తన పునరాగమన ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని షేక్ హసీనా స్పష్టం చేశారు. ఈ అంశంపై బంగ్లాదేశ్ లేదా భారత ప్రభుత్వాలతో ఇప్పటివరకు ఎలాంటి అధికారిక, అనధికారిక చర్చలు జరపలేదని తెలిపారు. పరిస్థితులను పరిశీలిస్తూ తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తానని వెల్లడించారు.

# ప్రజా పాలన అంటే ఇదేనా?: బీఆర్ఎస్

**దాస్యం వినయ్ భాస్కర్‌కు మద్దతు**
**పోలీసుల తీరుపై విమర్శలు**
**ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి డిమాండ్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 22**
ఎంజీఎం ఆసుపత్రి సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటించింది. ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకునేందుకు ఆసుపత్రికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను పోలీసులు అడ్డుకోవడం బాధాకరమని పేర్కొంది. ఈ ఘటనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులు ఊడి రోగులు గాయపడిన ఘటనపై ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని పరిశీలించేందుకు వినయ్ భాస్కర్ వెళ్లారని బీఆర్ఎస్ తెలిపింది. సమస్యపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సరైన విధానం కాదని అభిప్రాయపడింది. ప్రజా సమస్యలను తెలుసుకోవడం, వాటిపై స్పందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొంది. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్‌కు గాయాలైనట్లు సమాచారం రావడం ఆందోళన కలిగిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతును అణచివేయడం ద్వారా సమస్యలకు పరిష్కారం లభించదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భిన్నాభిప్రాయాలకు, ప్రశ్నలకు స్థానం ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను పరిశీలించేందుకు వెళ్లే రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు సంయమనంతో వ్యవహరించాలని బీఆర్ఎస్ కోరింది. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య హక్కులను గౌరవించే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర నివేదిక సమర్పించాలని డిమాండ్ చేసింది. ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల భద్రతకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని పార్టీ సూచించింది. భవనాల పరిస్థితి, వైద్య సదుపాయాలు, అత్యవసర భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపింది. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని బీఆర్ఎస్ నాయకత్వం డిమాండ్ చేసింది. ఎంజీఎం ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ, ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పార్టీ ప్రకటించింది.

## రామమందిర విరాళాల..

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకు 173 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు సిట్ తెలిపింది.దర్యాప్తులో భాగంగా రామమందిర ట్రస్ట్ వద్ద ఉన్న విలువైన వస్తువులను కూడా అధికారులు తనిఖీ చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్‌లో భద్రపరిచిన 803 విలువైన వస్తువులను భౌతికంగా పరిశీలించగా, వాటికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. రసీదులు జారీ చేయని మరో 86 విలువైన వస్తువులను కూడా పరిశీలించినప్పటికీ ఎలాంటి వ్యత్యాసాలు కనిపించలేదని నివేదిక స్పష్టం చేసింది. ట్రస్ట్ వద్ద ఉన్న సుమారు 944.411 కిలోల వెండి నిల్వలు, వెండి ఇటుకలు, వెండి హారం, చరణ్ పాదుకలు తదితర విరాళాలకు సంబంధించిన రికార్డులను కూడా సిట్ పరిశీలించింది. వీటి నిర్వహణలో ఎలాంటి అక్రమాలు లేదా లెక్కల తేడాలు లేవని అధికారులు నిర్ధారించారు. ఉత్తరప్రదేశ్ పోలీస్ ఐజీ కిరణ్ ఎస్ నేతృత్వంలో దర్యాప్తు కొనసాగుతుండగా, సెప్టెంబర్ 25లోపు తొలి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయనున్నట్లు సుప్రీంకోర్టుకు సమాచారం అందింది.

## కావేరి జల వివాదంపై..

(మొదటిపేజీ తరువాయి)

ఆగస్టు 25న జరిగిన సమావేశంలో 15 రోజుల పాటు ఈ ప్రవాహాన్ని కొనసాగించాలని అథారిటీ నిర్ణయించింది. మరోవైపు, తమకు రావాల్సిన నీటి వాటాలో లోటు ఏర్పడిందని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తోంది. నీటి బకాయిల అంశాన్ని కావేరి జల నిర్వహణ అథారిటీ దృష్టికి తీసుకెళ్లినా, దానిపై ప్రత్యేక ఆదేశాలు వెలువడలేదని తమిళనాడు తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా తమకు రావాల్సిన నీటిని వెంటనే విడుదల చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సెప్టెంబర్ 18న కూడా తమిళనాడు ప్రభుత్వం మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించి నీటి విడుదలపై ఆదేశాలు ఇవ్వాలని కోరింది. మేట్టూరు జలాశయంలో ఉన్న నిల్వలు కేవలం పరిమిత కాలానికే సరిపోతాయని, సాగు మరియు తాగునీటి అవసరాలు దృష్ట్యా తక్షణ చర్యలు అవసరమని తెలిపింది. ఈ నేపథ్యంలో కావేరి జలాల పంపిణీ అంశం మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కావేరి వివాదానికి చారిత్రక నేపథ్యం ఉంది. బ్రిటీష్ పాలన కాలంలో 1892, 1924 సంవత్సరాల్లో జరిగిన ఒప్పందాల నుంచి ఈ వివాదం ప్రారంభమైంది. 1990లో కేంద్ర ప్రభుత్వం కావేరి జల వివాద ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయగా, 2007లో తుది తీర్పు వెలువడింది. అనంతరం ఇరు రాష్ట్రాల అభ్యంతరాలతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో అంతర్రాష్ట్ర నదులు ఏ ఒక్క రాష్ట్రానికి చెందినవి కావని, అవి జాతీయ వనరులని స్పష్టం చేసింది. అయినప్పటికీ కరవు పరిస్థితుల్లో నీటి పంపిణీ అంశంపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103